ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 29.06.2025 | సంపుటి :11 సంచిక : 341 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370








మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు
## తప్పిన ప్రమాదం

**జగిత్యాల(జనంసాక్షి):** తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు త్రుటిలో ప్రమాదం తప్పింది. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం మారుతీ నగర్ వద్ద జాతీయ రహదారిపై ఆయన ప్రయాణిస్తున్న కారును మరో కారు ఢీకొట్టింది. దీంతో మంత్రి కారు టైరు ఊడిపోయింది. ప్రమాదం నుంచి అడ్లూరి లక్ష్మణ్ సురక్షితంగా బయటపడగా.. కారు స్వల్పంగా దెబ్బతింది.

మిగతా 2లో..

## తొలి అడుగు వేశాం

- అంతరిక్షం నుంచి శుభాంశు శుక్లాతో ప్రధాని మోదీ సంభాషణ
- కక్ష్య నుంచి చూస్తే భారత్ చాలా స్పెషల్‌గా కనిపిస్తోందని, కేవలం ఒక్క రోజులోనే 16 సూర్యోదయాలు చూస్తున్నానని ప్రధాని వివరించిన వ్యోమగామి



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని వ్యోమగామి శుభాంశు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం( ఐఎస్ఎస్)లో కి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో ప్రధాని నరేంద్ర మోదీతో జరిపిన సంభాషణ ఆసక్తికరంగా సాగింది. శనివారం శుభాంశుశుక్లాతో మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముచ్చటించారు. తొలుత శుభాంశును విష్ చేసిన ప్రధాని మోదీ.. 'ఇది శుభ్ ఆరంభ్ అని, ఇది నయా శకం' అని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్న మోదీ.. గొప్ప ఘనతను సాధించావంటూ కొనియాడారు. దానికి శుభాంశు బదులిస్తూ ఇది తన ఒక్కడి విజయం కాదని, భారత్ విజయమని వినమ్రతను చాటుకున్నారు. అదే సమయంలో

మిగతా 2లో..

'రా' చీఫ్‌గా
## పరాగ్ జైన్

ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర వహించిన అధికారి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత విదేశీ గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ తదుపరి చీఫ్‌గా పంజాబ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్ నియమి తులయ్యా రు. 1989 పంజాబ్

మిగతా 2లో..



# ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ

ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి చేస్తే 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మార బోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది. - సీఎం రేవంత్ రెడ్డి

రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో ముందుకు..

ఎన్ని ఆటంకాలు ఎదురైనా కంచగచ్చిబౌలి అభివృద్ధి ఆగదు

- అక్కడ కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం
- హైదరాబాద్ మరో ఢిల్లీలా మారకూడదు
- నగరంలో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం
- 3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం
- రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు ప్రణాళికలు
- పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్

**బీజేపీ తెలంగాణకు చేసిందేమిటీ?**



**త్వరితగతిన భారత్ ఫ్యూచర్ సిటీ భూ సేకరణ**

ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులతో సమీక్షలో ఆదేశించిన సీఎం రేవంత్ 2లో

**హైదరాబాద్(జనంసాక్షి):**

ఆటంకాలను అధిగమించి కంచ గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడి భూముల్లో అభివృద్ధి ఆటంకాలు తాత్కాలికమేనని, కంచ గచ్చిబౌలిలో కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు." హైదరాబాద్ ప్రజల దాహర్తిని తీర్చేందుకు పి.జనార్ధన్‌రెడ్డి (పీజేఆర్) చేసిన కృషి మరువలేనిది. ఆయన పోరాటాల వల్లే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయి. ఎప్పుడు పిలిచినా పలికే పేదల నాయకుడిగా ఎంతో గొప్ప పేరు సంపాదించారు. హైదరాబాద్ దోమలగూడలోని పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజీగా కనిపించేది. పీజేఆర్ కృషితోనే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైంది. హైటెక్ సిటీకి నేదురుమల్లి

మిగతా 2లో..

607 పోస్టులకు భర్తీకి
## నోటిఫికేషన్

**వైద్యారోగ్య శాఖ పోస్టులకు ఆర్థికశాఖ ఆమోదం**



**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారి వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 607 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి ఇచ్చినట్టు ఇచ్చినట్టు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీఎంహెచ్ఎఆర్బీ) సెక్రటరీ గోపీకాంత్‌రెడ్డి తెలిపారు. మల్టీ జోనల్1 లో 379 పోస్టులు, మల్టీ జోనల్2 లో 228పోస్టుల భర్తీకి నియామక పక్రియ జరగనుంది. జూలై 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ పక్రియ ప్రారంభం కానున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ చాన్నాళ్ల తర్వాత భారీ ఉద్యోగ నోటిఫఇకేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలల్లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలను ఈ నియామకం

మిగతా 2లో..

44 మంది డీఎస్పీల **బదిలీ** డీజీపీ జితేందర్ ఆదేశాలు వార్త 2లో

జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో
# వేగం పెంచాలి

- నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి
- ఇంధన శాఖ అన్ని విభాగాల ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు
- సింగరేణిపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం



**హైదరాబాద్(జనంసాక్షి):** సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో సింగరేణి కాలరీస్ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టనున్న సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, ఇతర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్లపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్

మిగతా 2లో..

## ఆంధ్రా,తెలంగాణ బీజేపీ అధ్యక్షుల ఎన్నిక

నేడు నోటిఫికేషన్..రేపు నామినేషన్

జూలై 1న అధ్యక్ష ఎన్నిక

**హైదరాబాద్(జనంసాక్షి):** ఆంధ్రా,తెలంగాణ బీజేపీ అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకే రోజు బీజేపీ అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్

మిగతా 2లో..

## నిజామాబాద్‌లో పసుపుబోర్డు



నేడు కార్యాలయాన్ని ప్రారంభించన్ను కేంద్రమంత్రి అమిత్ షా

ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బీజేపీదే..: ఎంపీ అర్వింద్

వార్త 2లో

# జూరాలకు ఢోకాలేదు

**తెలంగాణను సస్యశ్యామలం చేస్తాం**

- ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- ప్రాజెక్టుల నిర్వహణను పట్టించుకోని నాటి పాలకులు
- జూరాల ప్రాజెక్టును సందర్శించిన మంత్రి ఉత్తమ్



**గద్వాల(జనంసాక్షి):**పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. శనివారం జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిని ర్యాలంపాడు రిజర్వాయర్‌లో నింపేలా పనులు చేపడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మిగతా 2లో..

## 13 మంది మావోయిస్టుల లొంగుబాటు

**బీజాపూర్(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో 13 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 8 మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ.23 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు .ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పునరావాసం కల్పిస్తామని అధికారులు తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్టుల వైపు భారీగా నష్టం వాటిల్లుతోంది. ఈ నేపథ్యంలో పలువురు మావోయిస్టులు లొంగిపోతున్నారు.



# అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లు మార్పు సరికాదు



**న్యూస్ ఛానెల్‌పై భౌతిక దాడులు సరికావు: కెటిఆర్**

**హైదరాబాద్(జనంసాక్షి):**జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న 'అన్నపూర్ణ పథకం' పేరు మార్పుపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై 'ఎక్స్'లో కేటీఆర్ విమర్శలు గుప్పించారు. దిల్లీ బాస్‌లకు మీ విధేయత చూపించాలనుకుంటే మీ పేరును రాజీవ్ లేదా జవహర్‌గా ఎందుకు మార్చుకోకూడదని ప్రశ్నించారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదమన్నారు. 2028లో భారాస తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అర్థరహిత నిర్ణయాలన్నింటినీ రద్దు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ. 5కే భోజనం అందిస్తున్నారు. ఇందిర క్యాంటిన్లుగా పేరు మార్చి..

## జాబ్ క్యాలెండర్ అమలేది?

- నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- 4న నిరుద్యోగుల చలో సచివాలయానికి బీఆర్ఎస్ మద్దతు: హరీశ్ రావు



**హైదరాబాద్(జనంసాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్ర శ్నించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయకపోవడంతో

మిగతా 2లో..

# చర్చలు కావాలంటే మర్యాదగా ప్రవర్తించాలి

**ఖమేనీ పట్ల ట్రంప్ ఇష్టారీతిన మాట్లాడటం సరికాదు : ఇరాన్**

**టెహ్రాన్(జనంసాక్షి):**ఇరాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీని ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను టెహ్రాన్ ఖండించింది. తమతో నిజంగా అణుఒప్పందం కావాలనుకుంటే ఖమేనీని మర్యాదగా సంబోధించాలని ట్రంప్‌నకు ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ సూచించారు. ఖమేనీ హత్యకు గురికాకుండా రక్షించామని, ఆయన కృతజ్ఞత లేనివాడని ఆరోపిస్తూ ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ఖమేనీ ఎక్కడ ఆశ్రయం పొందారో నాకు కచ్చితంగా తెలుసు. ప్రపంచంలో అత్యంతశక్తిమంతమైన అమెరికా, ఇజ్రాయెల్ దళాల చేతుల్లో ఆయన జీవితాన్ని ముగించనివ్వలేదు. నేను అతనిని అతి ఘోరమైన చావు నుంచి రక్షించాను. అయినా, నాకు ధన్యవాదాలు తెలపలేదు' అని ట్రంప్ రాసుకొచ్చారు. ఈసందర్భంగా ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను సడలించే విషయాన్ని తాను ఇటీవల పరిశీలించానని తెలిపారు. అయినా, తనపై కోపం, ద్వేషంతో కూడిన ప్రకటనలు వస్తూనే ఉన్నాయని, అందుకే ఆంక్షల నుంచి ఉపశమనం కలిగించే విషయాన్ని విరమించుకున్నానని వెల్లడించారు. ఖమేనీని ఉద్దేశిస్తూ ట్రంప్ చేసిన పోస్టుపై ఇరాన్



విదేశాంగ మంత్రి అరాగ్చీ స్పందిస్తూ.. ఖమేనీని అగౌరవంగా సంబోధించడాన్ని ఆయన ఖండించారు. ట్రంప్ నిజంగా తమతో ఒప్పందం జరగాలని భావిస్తుంటే తమ సుప్రీం లీడర్‌ను మర్యాదగా

మిగతా 9లో..

## ఇరాన్‌కు సాయం చేస్తానని అనలేదు

అవన్నీ నకిలీ వార్తలే:ట్రంప్ 2లో

అమెరికా అధ్యక్షపదవంటే అంత ఈజీకాదని వ్యాఖ్య



## పాక్‌లో ఆత్మాహుతి దాడి

**16 మంది సైనికులు మృతి**

**ఇస్లామాబాద్(జనంసాక్షి):** పాకిస్థాన్‌లో తాలిబన్ హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ జరిపిన ఆత్మాహుతి దాడిలో 16 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ సైనికాధికారులు ప్రకటించారు. ఈ దాడిలో పౌరులు, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు సహా 24 మందికి తీవ్ర గాయాలయినట్లు తెలిపారు. అఫ్గాన్ సరిహద్దులోని ఖైబర్

మిగతా 9లో..



మాజీ ప్రధాని ,భారతరత్న పి.వి.నరసింహారావు జయంతి సందర్భంగా జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి మట్టా రాగమయి ,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.



# జర్నలిస్టు స్వేచ్ఛ మృతిపై అనుమానాలు..

- స్వేచ్ఛ' కోసం ఉమ్మడి కార్యాచరణ తీసుకోవాలి
- పూర్ణచందర్ రావు అరెస్టు కోసం ముక్తకంఠం వినిపించాలి
- తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రమేష్ బాబు డిమాండ్



హైదరాబాద్, జూన్ 28 (జనంసాక్షి) : ముక్కులోంచి రక్తం కారడం, సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకున్న చిత్రంలో ఆమె కాళ్లు మడిచి ఉండటం పట్ల జర్నలిస్టు, ప్రముఖ యాంకర్ స్వేచ్ఛ మృతిపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫ్యాన్‌కు, బెడ్డుకు మధ్య కాళ్లు కిందకు తాకేవిధంగానే గ్యాప్ కనిపిస్తుండటంతో మరిన్ని అనుమానాలు బలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వేచ్ఛ మృతిపై సమగ్ర విచారణ జరపాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు సంఘం (టీయూజేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి రమేష్ బాబు సోషల్ మీడియాలో చేసిన పోస్టు వైరల్‌గా మారింది. 'స్వేచ్ఛ పిరికిపంద కాదు, ఉద్యమ జర్నలిస్ట్. ప్రజా ఉద్యమాల్లో నిమగ్నమైన తల్లిదండ్రులు, విప్లవ నేపథ్యం నుంచి వచ్చి పాత్రికేయురాలిగా ఎదిగిన తెలంగాణ బిడ్డ. సామాజిక కార్యకర్త, జర్నలిస్ట్ నేత, కవయిత్రి, ప్రముఖ యాంకర్ కూడా. ఆమె మరణం సహజ మరణం కాదు. అది ఆత్మహత్య కూడా కాదు, అందుకు కుటుంబ కలహాల కారణం కాదు. అది ముమ్మాటికీ హత్య' అని పేర్కొన్నారు. స్వేచ్ఛ తండ్రి శంకరన్న కూడా పూర్ణచంద్ర రావు (బాదావత్ పూర్ణచంద్ర) తన కూతురి మరణానికి కారణమని ఫిర్యాదు చేశారని తెలిపారు. అతడి ప్రోద్బలం లేదా ప్రత్యక్ష పాత్రపై విచారణ జరిపి తక్షణమే అరెస్టు చేయాలని కందుకూరి రమేష్ బాబు కోరారు. స్వేచ్ఛ అంత్యక్రియలు ముగిసేలోగా అతడిని అరెస్ట్ చేయాలనీ అందరం ముక్తకంఠంతో డిమాండ్ చేయాలని పేర్కొన్నారు. పెళ్ళయి పిల్లలు ఉన్నప్పటికీ స్వేచ్ఛను వివాహం చేసుకుంటానని నమ్మించి మూడేళ్ళుగా సాహచర్యం చేసి చివరకు మోసం చేయడంతో విషయాన్ని తన తండ్రికి కూడా చెప్పిందని, ఆ మరుసటి రోజే ఆమె ఉరేసుకుని కనిపించడం అనుమానంగా ఉందని తెలిపారు. పోస్ట్ మార్టం రిపోర్ట్ ఆత్మహత్యగా తేల్చినా ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించి బలవన్మరణానికి కారణమైనప్పటికీ సదరు వ్యక్తి నిస్సందేహంగా శిక్షార్హుడని రమేష్ బాబు అన్నారు. ఆమె పనిచేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీయూడబ్ల్యూజే) సంఘం కూడా పోలీసు విచారణకు డిమాండ్ చేయాలని కోరారు. ఇతర జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు కూడా స్వేచ్ఛ హత్యోదంతం పట్ల ఉమ్మడి కార్యాచరణకు సిద్ధం కావాలని, రాజకీయ అండ కలిగిన పూర్ణచందర్‌రావును అరెస్టు చేసేదాకా వదిలిపెట్టవద్దని సర్కారుకు విన్నవించారు.



కందుకూరి రమేష్ బాబు

## నిజామాబాద్‌లో పసుపుబోర్డు

**నిజామాబాద్(జనంసాక్షి):** పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

## అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లు మార్పు సరికాదు

రూ.5కే భోజనం, అల్పాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాగా అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. శనివారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ కార్పొరేటర్లు ధర్నాకు దిగారు. 5 రూపాయలకే పేదల కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చాలనే స్టాండింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చే కుట్రను అడ్డుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ కార్యకర్తలను గేటు బయటే పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ కార్యాలయంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారని.. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని తెలిపారు.

# ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ

జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆయన పునాది రాయి వేస్తే.. చంద్రబాబు దాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. ప్రపంచంలోని నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో హైదరాబాద్ పోటీపడుతోంది. ఎంత మంది రాక్ష సులు అడ్డుపడినా మా యజ్ఞం ఆగదు. రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో మాతో అందరూ కలిసి వస్తున్నారు. 3 లేయర్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించాలనుకున్నాం. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజియన్‌కు సంబంధించిన ప్రణాళికలు సిద్ధమవుతాయి. కాలుష్యం కారణంగా నేడు దిల్లీలో నివసించలేని పరిస్థితి ఏర్పడింది. దేశ రాజధానిలో నివసించలేని పరిస్థితి వచ్చిందంటే పాలకులు సరైన ప్రణాళిక లేకపోవడమే కారణం. వర్షం వస్తే చెన్నై అతలాకుతలమవుతోంది, బెంగళూరు నగరం ట్రాఫిక్‌లో చిక్కుకుంటోంది. దిల్లీ, చెన్నై, బెంగళూరు నుంచి మనం నేర్చుకోవాలి. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపించే చర్యలు చేపట్టాం. నగరంలో 3వేల ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం. ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నాం. నాలాలు కబ్జాలకు గురవడం వల్లే నగరంలో ముంపు తీవ్రత పెరిగింది.చెరువుల్లో అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చివేసింది. వరద నీళ్లు వెళ్లేందుకు చెరువుల్లేకుండా కొందరు కబ్జాలు చేశారు. బతుకమ్మకుంటను భారాస నాయకులు ఆక్రమించుకుంటే.. కబ్జా నుంచి విడిపించాం. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి చేస్తే 5లక్షల ఉద్యోగాలు వచ్చాయి. హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని చేపట్టాం. 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం నాలుగు నియోజకవర్గాలుగా మారబోతోంది. అందరికీ అభివృద్ధిలో భాగస్వాములయ్యే అవకాశం వస్తుంది" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి కొండాపూర్ నుంచి ఓఆర్ఆర్ వరకు నిర్మించిన పి.జనార్ధన్‌రెడ్డి(పీజేఆర్) ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే గాంధీ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఆరు వరుసలు, 24 మీటర్ల వెడల్పుతో 1.2 కి.మీ నిర్మించిన ఈ పైవంతెన అందుబాటులోకి రావడంతో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య నుంచి వాహనదారులకు ఊరట లభించింది. ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీ లభించింది. కొండాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ విమానాశ్రయం, అక్కడి నుంచి కొండాపూర్ ప్రాంతాలకు ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకుండా నేరుగా వెళ్లే వెసులుబాటు ఈ ఫ్లైఓవర్ ద్వారా కలిగింది.



## త్వరితగతిన భారత్ ఫ్యూచర్ సిటీ భూ సేకరణ

హైదరాబాద్(జనంసాక్షి): భారత్ ఫ్యూచర్ సిటీ కోసం భూ సేకరణ ప్రక్రియను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక వేత్తలు ఎవరూ వెనక్కి వెళ్లరాదని, ఆ రకమైన ప్రణాళికలతో పరిశ్రమల శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలని చెప్పారు. ముఖ్యమంత్రి పరిశ్రమల శాఖకు సంబంధించిన అంశాలపైన ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. డేటా సెంటర్ల ఏర్పాటు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారిన పరిస్థితుల్లో కొత్తగా ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చే సంస్థల డేటా సెంటర్ల ఏర్పాటుకు కావలసిన స్థలం సిద్ధం చేయాలని చెప్పారు. నిమ్జ్‌లో మిగిలి ఉన్న భూ సేకరణను తక్షణమే పూర్తి చేయాలని, అందుకు రైతులతో సంప్రదించి ఒప్పించాలని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో అందుకు అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఆర్కిటెక్ట్‌ను నియమించుకోవాలని సూచించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో క్రికెట్, ఫుట్‌బాల్, గోల్ఫ్ వంటి అన్ని క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపాదిత మెగా ప్రాజెక్టులపైన మంత్రివర్గ ఉప సంఘం ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశమై వాటి పురోగతిపైన చర్చించాలని అన్నారు. 2024 లో హైదరాబాద్ నగరానికి 70 జీసీసీ లు వచ్చాయని, 2025 లో ఇప్పటివరకు 25 రాగా మరిన్ని సెంటర్లు వచ్చేలా ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. అందుకోసం అధికార యంత్రాంగం వంద రోజుల లక్ష్యంతో ప్రణాళికను సిద్ధం చేసుకుని పనిచేయాలని చెప్పారు.

## తెలంగాణలో 44 మంది డీఎస్పీల బదిలీ

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో 44 మంది డీఎస్పీలు బదిలీ అయ్యారు. ఈమేరకు డీజీపీ జితేందర్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. వై.నాగేశ్వరరావు (ఏసీపీ సీసీఎస్ సైబరాబాద్), ఆకుల చంద్రశేఖర్ (ట్రాఫిక్ ఏసీపీ మహేశ్వరం), సంపత్‌కుమార్ (ఏసీపీ కమాండ్ కంట్రోల్ రాచకొండ)కు బదిలీ అయ్యారు.

## తొలి అడుగు వేశాం

అక్కడ ఎలా ఉంది అని మోదీ అడగ్గా... ఇక్కడ వాతావరణం అంతా భిన్నంగా ఉందని శుభాంశు తెలిపారు. ఈ కక్ష నుంచి చూస్తే భారత్ చాలా స్పెషల్‌గా కనిపిస్తుందని శుభాంశు స్పష్టం చేశారు. ఇక్కడ రోజుకు 16 సూర్యోదయాలు, 16 సూర్యాస్తమయాలుగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ కక్షలో పరిస్థితులకు అలవాటు పడుతున్నామని, నిద్ర పోవడం అనేది చాలా పెద్ద చాలెంజ్‌గా ఉందన్నారు.ఇక్కడ గ్రావెటీ లేమి కారణంగా చిన్న చిన్న సమస్యలు తలెత్తుతున్నాయని శుభాంశు తెలిపారు. తల కాస్త భారంగా ఉంటుందని, ఇలా కొన్ని సమస్యలు ఉన్నాయని, ఇవన్నీ చిన్న చిన్న ఇబ్బందులేనని తెలిపారు. మీ యొక్క ఆశీర్వాదంతో ఐఎస్ఎస్‌లో అతి సులభంగా అడుగుపెట్టానని పేర్కొన్నారు శుభాంశు. ఇక ఐఎస్ఎస్ నుంచి భారత్ చాలా పెద్దదిగా కనిపిస్తుందని, మ్యాప్ కంటే భిన్నంగా ఉందని మోదీ పేర్కొనగా, ఇక్కడ నుంచి చూస్తే భారత్ చాలా స్పెషల్‌గా కనిపిస్తుందని శుభాంశు తెలిపారు. ఇలా పలు విషయాలను పంచుకుంటూ ప్రధాని మోదీ-శుభాంశుల సంభాషణ కొనసాగింది.

## 607 పోస్టులకు భర్తీకి నోటిఫికేషన్

కింద భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే వారి వయసు 46 ఏళ్ల లోపు ఉండాలి. సంబంధిత విభాగంలో అర్హత కలిగిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జూలై 10వ తేదీ నుంచి ఆరంభమ వుతుంది. జూలై 17 సాయంత్రం 5 గంటలలోపు అర్హులైన అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ - లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తారని గుర్తుంచుకోవాలి. దరఖాస్తు ఫీజు రూ.500 లు కాగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. జూలై 18-జూలై 19 వరకూ అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్ ద్వారా వివరాలు సరిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ పోస్టుకు ఎంపికైన వారికి నెల జీతం రూ.68,900-రూ.2,05,500 మధ్య ఉంటుంది.

## తెలంగాణలో 33 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లకు పదోన్నతి

హైదరాబాద్: తెలంగాణలో 33 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లకు పదోన్నతులు కల్పిస్తూ రెవెన్యూశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అదనపు కలెక్టర్లుగా పదోన్నతి కల్పించింది. ఈమేరకు రెవెన్యూ కార్యదర్శి లోకేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్ ప్రకారం ఈ పదోన్నతులు కల్పించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరికి రూ.96,890 నుంచి రూ.1,58,380 వరకు వేతన స్కేల్ ఉంటుందని వెల్లడించారు. పదోన్నతులు కల్పించినందుకు డిప్యూటీ కలెక్టర్ల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రభుత్వ పెద్దలకు డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు తప్పిన ప్రమాదం

ప్రమాదం తర్వాత ఆయన మరో కారులో ఇంటికి వెళ్లిపోయారు.

## ఆంధ్రా,తెలంగాణ బీజేపీ అధ్యక్షుల ఎన్నిక

విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల అధికారి, ఎంపీ పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. పాకా సత్యనారాయణ మాట్లాడుతూ? 'అంతర్గత ప్రజాస్వామ్యం పాటిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అన్నారు. ఆదివారం అధ్యక్ష ఎన్నిక నోటిఫికేషన్ జారీ అవుతుంది. 30న ఉదయం 11 నుంచి 1 వరకూ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. 30న మధ్యాహ్నం 1 నుంచి 2 వరకూ నామినేషన్ల స్క్రూటినీ నిర్వహిస్తారు. సాయంత్రం 4 లోపు ఉపసంహరణకు గడువు. జూలై 1న అధ్యక్ష ప్రకటన, బాధ్యతల స్వీకరణ ఉంటుంది. జాతీయ కౌన్సిల్ పీసీ మోహన్ ఎన్నికల అబ్జర్వర్‌గా ఉంటారని చెప్పారు. అలాగే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు బీజేపీ పార్టీ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం దగ్గుబాటి పురందేశ్వరి, కిషన్ రెడ్డిలు తెలుగు రాష్ట్రాలకు అధ్యక్షులుగా ఉన్నారు. నోటిఫికేషన్‌తో భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రెండురాష్ట్రాల్లోనూ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నుంచి పలువురు పోటీలో ఉన్నారు. డికె అరుణ, ఈటెల రాజేందర్, రఘునందన్ రావు,రామచంద్రరావులు ప్రధాన పోటీదారులగా ఉన్నారు.

## 'రా' చీఫ్‌గా పరాగ్ జైన్ నియామకం

కేడర్‌కు చెందిన ఆయన.. జులై 1న ఈ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుత 'రా' చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30న ముగియనుండడంతో తదుపరి అధిపతిగా పరాగ్ జైన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కేంద్ర నియామకాల కేబినెట్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. నిఘా విభాగంలో 'సూపర్ డిటెక్టివ్'గా పేరున్న పరాగ్ జైన్ ఎన్నో కీలక ఆపరేషన్లకు నేతృత్వం వహించారు. ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లోనూ కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. పీవోకేతోపాటు పాకిస్థాన్‌లో అనేక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసేందుకు కొన్ని నిమిషాలే పట్టినప్పటికీ.. ఈ కచ్చితమైన లక్ష్యాలను సాధించేందుకు మన నిఘా విభాగం కొన్నేళ్ల పాటు గ్రౌండ్‌వర్క్ చేసింది. ఇందులో జైన్ ప్రముఖ పాత్ర పోషించినట్లు తెలిసింది. 2021లో పంజాబ్‌లో డీజీపీ ర్యాంక్ పొందిన జైన్.. డిప్యుటేషన్‌పై కేంద్ర సర్వీసుల్లోకి వచ్చారు.

# జూరాలకు ఢోకాలేదు

ప్రకటించారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 90శాతం పూర్తయినా నె÷-టటెంపాడు పనులను కూడా కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వంలో నె÷-టటెంపాడుకి రూ.2,753 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. డిసెంబర్ నాటికి వందశాతం పనులు చేసి నెటెంపాడు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మక్తల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో 1100 మంది ఇంజనీర్లను నియమించామని ప్రకటించారు. ప్రతిపక్షాలు సాగు, నీటి ప్రాజెక్టులపై తప్పుడు ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. ఇరిగేషన్ శాఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలు ముందుగా రావడంతో జూరాల ప్రాజెక్ట్ పనులు పూర్తి కాలేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాల నేతలు ప్రజలను భయాందోళనకు గురి చేశారని చెప్పారు. కాళేశ్వరం కుంగిపోతే ఏమికాదని మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు జూరాలపై అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారన్ని÷ర్ అయ్యారు. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూసిన.. వారు నమ్మరని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

## జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి

లకు ఇరిగేషన్ శాఖ ద్వారా రావాల్సిన అనుమతులకు లేఖలు రాయాలని ఆదేశాలు ఇచ్చారు. అనుమతుల కోసం నిత్యం సంబంధిత విభాగాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. అలాగే ఈ ప్రాజెక్టును పూర్తి లాభదాయకంగా చేపట్టేలా ఆదేశాలు ఇచ్చారు.అలాగే సింగరేణి సంస్థ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో ఏర్పాటుచేయ తలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డిపిఆర్ లను వచ్చే నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును మరింత ఆమోదయోగ్యంగా మార్చేందుకు వీలుగా అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు.రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నీటి సంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అలాగే రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసే 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటుపైనా కూలంకశంగా చర్చించారు. రాజస్థాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ అంశాన్ని వీలైనంత త్వరగా క్యాబినెట్లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్లాంట్ లతోపాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజీ సిస్టం వంటి ఇతర పనులపై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. ఇంధన శాఖకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు.పథకాల అమలులో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ . బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్, పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు. సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి పలు రకాల అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ శ్రీమతి అనీలా, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, ఈడీ (ఎస్టీపీపీ) చిరంజీవులు, జీఎంలు జానకీ రామ్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌క్యాలెండర్ అమలేది?

నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయం సమ్మెకు నిరుద్యోగులు పిలుపునిచ్చారని తెలిపారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా హలో నిరుద్యోగి, ఛలో సెక్రటేరియట్ సమ్మె పోస్టర్‌ని హరీష్‌రావు శనివారం తెలంగాణ భవన్‌లో విడుదల చేశారు. అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం సమ్మెకి సీపీఎం పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారని పేర్కొన్నారు హరీష్‌రావు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా మాజీ సీఎం కేసీఆర్ చొరవ తీసుకున్నారని హరీష్‌రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌లో ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయడం లేదని.. నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్ లెస్ క్యాలెండర్. ఇది దగా క్యాలెండర్ అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 వేల ఉద్యోగాలకు మించి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ మనమరాలుగా మాట ఇస్తున్నానని ప్రియాంకాగాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారని హరీష్‌రావు గుర్తుచేశారు. యూత్ డిక్లరేషన్‌లో చెప్పిన ఐదు అంశాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చలేదని హరీష్‌రావు ప్రశ్నించారు. స్కూటీ అంటే తనకు ఇష్టమని చెప్పిన ప్రియాంకాగాంధీ, మహిళ స్టూడెంట్స్‌కి ఇస్తామన్న స్కూటీ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని నిలదీశారు. నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రియాంక గాంధీ చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలవుతున్న నిరుద్యోగ భృతి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ఐదు హామీలు ఇచ్చిన ప్రియాంకాగాంధీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు యూత్ డిక్లరేషన్ అమలు చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డిపైన ప్రియాంకాగాంధీ ఎందుకు మొట్టికాయలు వేయడం లేదని హరీష్‌రావు నిలదీశారు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి, యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనూరి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి కూడా ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు.

## ఇరాన్‌కు సాయం చేస్తానని అనలేదు

**వాషింగ్టన్(జనంసాక్షి):** పౌరుల అవసరాల కోసం అణు విద్యుత్తు ఉత్పత్తికి ఇరాన్‌కు సహకరించేందుకు అమెరికా 30 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) సాయం చేస్తుందంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే.ఈ వార్తలపై తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్(%ణశీఅబ్రీ ఎ ఎుతీబఎజూ%) స్పందించారు. అవన్నీ ఫేక్ వార్తలని ఆయన స్పష్టం చేశారు.ఇరాన్‌కు సైనికేతర అణు సౌకర్యాల కోసం 30 బిలియన్ డాలర్లు ఇస్తున్నట్లు నకిలీ వార్తాసంస్థ ఓ కథనాన్ని ప్రచురించిందని ట్రంప్ మండిపడ్డారు. ఇదంతా ఫేక్ న్యూస్ అని ఆయన స్పష్టం చేశారు. అవన్నీ ఫేక్ న్యూస్ మీడియా వండివార్చిన కథనాలు అంటూ విమర్శలు చేశారు. ఇరాన్‌తో కొత్త దౌత్య ఒప్పందానికి ట్రంప్ కార్యవర్గం సిద్ధమవుతుందని సీఎన్ఎన్ ఓ కథనాన్ని ప్రచురించింది. దాని ప్రకారం.. ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా దాడుల అనంతరం ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, గల్ఫ్ దేశాల ప్రతినిధులతో శ్వేతసౌధంలో సమావేశం అయ్యారు. అదే సమయంలో కొందరు ప్రతినిధులు ఇరాన్‌కు చెందిన కీలక నాయకులతో ఫోన్‌లో మాట్లాడారు.



# సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కును**

**అందజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ. 1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెంద్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య శ్రీమతి లతకు రూ. 1.2 లక్షల ప్రమాద బీమా కింద చెల్లించెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ. 1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయ మైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేశామన్నారు. మృతుని కుటుంబానికి త్వరలో కారుణ్య నియామక పత్రాలు అందచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ అనీలా, ఎస్‌బీఐ డీజీఎం శ్రీమతి నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ శ్రీ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్‌డిఎం సుభాని తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ బలవన్మరణంపై పోలీసుల దర్యాప్తు

**పూర్ణచందర్ రావు కారణమని తండ్రి ఫిర్యాదు**



**హైదరాబాద్, జూన్28 (జనంసాక్షి) :** తన కూతురు స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్యకు పూర్ణచందర్ రావు అనే వ్యక్తి కారణమని ఆమె తండ్రి తెలిపారు. భర్తతో విడిపోయాక పూర్ణచందర్ రావుతో స్వేచ్ఛ ఉంటున్నారన్నారు. స్వేచ్ఛ, పూర్ణచంద్రరావు మధ్య కొన్నాళ్లుగా విబేధాలు ఉన్నాయని, స్వేచ్ఛను పెళ్లి చేసుకుంటానని పూర్ణచంద్రరావు మాట ఇచ్చి ఆమెతో సహజీవనం చేశాడని పేర్కొన్నారు. పెళ్లి చేసుకోవాలని స్వేచ్ఛ ఒత్తిడి చేయడంతో కాలయాపన చేస్తూ అతడు వచ్చాడని, ఈ విషయంలోనే తన కూతురు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందన్నారు. తన కూతురు ఆత్మహత్యకు కారణమైన పూర్ణచంద్రరావును కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పూర్ణచంద్రర్ రావు ఓ న్యూస్ చానల్ పని చేసేవాడని తండ్రి తెలిపారు. గతంలో పూర్ణచందర్ రావుతో విభేదాలు రావడంతో విడిపోతామని పలుమార్లు తన కూతురు చెప్పిందని వాపోయాడు. చిక్కడ పల్లిలో జవహర్ నగర్ లో ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్(40) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుంది. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జవహర్ నగర్ లో తాను నివసిస్తున్న ఇంటిలోనే శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్వేచ్ఛ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు శంకర్, శ్రీదేవిలతో కలిసి కొన్నిరోజుల క్రితం వరకు రాంనగర్ లోని ఒక ఇంట్లో ఉన్న స్వేచ్ఛ ఇటీవలే జవహర్ నగర్ లోని ఇంటికి మారింది. చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ఘటనా స్థలాన్ని సందర్శించి స్వేచ్ఛ ఆత్మహత్యకు దారితీసిన కారణాలను అన్వేషిస్తున్నారు. ఐదేళ్ల క్రితం భర్తతో విడాకులు తీసుకున్న ఆమె.. కూతురు, మరో స్నేహితుడితో కలిసి ఉంటున్నారని సమాచారం. అతనితో వచ్చిన మనస్పర్థల కారణంగా ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. తండ్రి శంకర్ ఉమ్మడి ఏపీలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేయగా.. తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘంలో పనిచేస్తున్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు.

# పాలమూరు బిడ్డలారా.. చర్చిద్దాం కదలిరండి

**సాగునీరు, కాలుష్య పరిశ్రమల నుంచి రక్షణ, నిర్వాసితులకు పరిహారంపై నినదిద్దాం..**

**జూలై 5న పాలమూరు అధ్యయన వేదిక రాష్ట్రస్థాయి సదస్సు**

**మహబూబ్ నగర్ (జనంసాక్షి) :** మహబూబ్ నగర్ కు సాగునీటి సాధన, పరిశ్రమల కాలుష్యాల నుంచి రక్షణ, నిర్వాసితులకు న్యాయమైన పరిహారం కోసం పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో జూలై 5న రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్టు పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం రాఘవచారి, మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ ఏ తిమ్మప్ప తెలిపారు. ఈ మేరకు టిఎఫ్టియు కార్యాలయంలో రాష్ట్ర స్థాయి సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటాల సమయాల్లో మహబూబ్ నగర్ జిల్లాకు ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయాలను ఎత్తి చూపించామని తెలిపారు. ఇప్పుడు కూడా జిల్లా ఏ అభివృద్ధికి నోచుకోక కృత్రిమ కరువులతో వలసలు నిరంతరం కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణ తుంగభద్ర నదుల నుంచి 40 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అనుకున్నాం. ఆర్డీఎస్, నెట్టెంపాడు, కల్వకుర్తి లిఫ్టులు కూడా అరకొర నీటినే అందిస్తున్నాయని, జూరాల సైతం పూర్తిస్థాయి నీటిని అందించడం లేదని తెలిపారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న పాలమూరు రంగారెడ్డి పథకాన్ని జూరాల నుంచి తరలించి శ్రీశైలానికి మళ్ళించి, దిండి నల్గొండ ప్రాజెక్టుగా మార్చారని గుర్తు చేశారు. అదేవిధంగా పంటలు పండే పొలాల మధ్య ఇథనాల్, ఫార్మా ఫ్యాక్టరీలను దించి కాలుష్యపు విషాలు పల్లెల్లో చిమ్ముతున్నారని వాపోయారు. ఈ సమస్యలపై పాలమూరు బిడ్డలంతా చర్చించేందుకు జూలై 5న హైదరాబాద్ నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారుడు జక్కగోపాల్, పాలమూరు అధ్యయన వేదిక కార్యవర్గ సభ్యులు, మహబూబ్ నగర్ జిల్లా కో కన్వీనర్ వెంకట్ రాములు, కేసీ వెంకటేశ్వర్లు, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్వర్లు, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిలర్ కె వామన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన స్పెషల్ గవర్నమెంట్ డిప్యూటీ కలెక్టర్లకు అదనపు కలెక్టర్లుగా పదోన్నతి ఉత్తర్వులను ఆమోదించినందుకు తెలంగాణ సివిల్ సర్వీసెస్ (మాజీ) డిప్యూటీ కలెక్టర్ల సంఘం తరపున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి, రెవెన్యూ శాఖ ప్రభుత్వ కార్యదర్శి లోకేష్ కుమార్, ఐఏఎస్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న తెలంగాణ సివిల్ సర్వీసెస్ (మాజీ) డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు కె. చంద్ర మోహన్, ప్రధాన కార్యదర్శి ఎ. భాస్కర్ రావు

**- హైదరాబాద్, జూన్ 28 (జనంసాక్షి)**

# నా వ్యాఖ్యలకు కొందరు నొచ్చుకున్నారు!

**క్రమశిక్షణా కమిటీ ముందు కొండా మురళి వివరణ**

**హైదరాబాద్, జూన్28(జనంసాక్షి) :** కాంగ్రెస్ నేతలంటే గౌరవం ఉంది. కొందరు నేతలు నా వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నారు. వాటిని పట్టించుకోవద్దని కాంగ్రెస్ నేత కొండా మురళి ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమటీ ముందు హాజరయ్యారు. కాంగ్రెస్ నేత కొండా మురళి వ్యాఖ్యలపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇటీవల పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన శనివారం గాంధీభవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందు హాజరయ్యారు. గాంధీభవన్‌కు పెద్దసంఖ్యలో కార్యకర్తలతో తరలివచ్చిన ఆయన.. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ముందు వివరణ ఇచ్చారు. ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించారు. అనంతరం కొండా మురళి మాట్లాడుతూ.. 'నా వ్యాఖ్యలపై మల్లు రవికి వివరణ ఇచ్చాను. కాంగ్రెస్ నేతలంటే నాకు గౌరవం ఉంది. కొందరు నేతలపై వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవద్దు. నేను బలవంతుడినో, బలహీనుడినో అందరికీ తెలుసు. కార్యకర్తలను పట్టించుకోవాలని మాత్రమే కోరాను. రేవంత్ రెడ్డి మళ్లీ సీఎం కావాలి. బీసీలకు మేలు జరగాలని 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా. రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే తపన మా అందరిలో ఉంది' అని పేర్కొన్నారు. మరోవైపు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మాట్లాడారు. మేం నోటీసు ఇస్తే కొండా మురళి వచ్చారు. ఆయన మాకు వివరణ ఇచ్చారు. రాతపూర్వకంగా కూడా వివరణ ఇచ్చారని తెలిపారు.



# 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి

**హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ కలెక్టర్ల సంఘం**

**సీఎం, రెవెన్యూ మంత్రి, ఇతర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన వి.లచ్చిరెడ్డి**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రెవెన్యూ చరిత్రలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్స్(అదనపు కలెక్టర్లు)గా నియామకాన్ని చేపట్టిందని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ తెలిపారు. 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ శనివారం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, ఇతర ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టునే చివరిదిగా ఉండేదని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి, రామకృష్ణ తెలిపారు. ఇదే విషయమై డిప్యూటీ కలెక్టర్ల సంఘంగా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి దానిని సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్(అదనపు కలెక్టర్) గా 33 పోస్టులను సాధించామన్నారు. రెవెన్యూ చరిత్రలోనే తొలిసారిగా 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. ఇది రెవెన్యూ చరిత్రలో నిలిచి పోయే అంశంగా పేర్కొన్నారు.

# మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు సిద్ధం

**బాధ్యతలు అప్పగించిన హైడ్రా**

**జులై 1వ తేదీనుంచి విధులు**




**హైదరాబాద్, జూన్ 28 (జనంసాక్షి) :** వర్షాకాలం వరద ముప్పు నుంచి నగరాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్(ఎంఈటీ)లు సిద్ధమయ్యాయి. టెండర్ల ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత ఎంపిక చేసిన ఎంఈటీలకు సర్కిళ్లవారీ విధులను శనివారం హైడ్రా అప్పగించింది. మొత్తం 30 సర్కిళ్లలో 150 టీమ్‌లు జులై 1వ తేదీ నుంచి పని చేయనున్నాయి. విధి నిర్వహణలో ఎక్కడా ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు ఈ బృందాలకు సూచించారు. వర్షం ఎప్పుడు పడినా అప్రమత్తంగా ఉండి.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వర్షానికి ముందే రహదారుల్లో నీరు వెళ్లేందుకు ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. నాలాలను, కల్వర్టులను పరిశీలించి.. వరద నీటి ప్రవాహం సాఫీగా సాగేలా జాగ్రత్తపడాలన్నారు. ఎక్కడ నీరు నిలుస్తుందో ముందుగానే ఒక అంచనాకు వచ్చి.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. చెట్లు పడిపోతే వెంటనే వాటిని తొలగించాలి. 150 ఎంఈటీ బృందాలకు హైడ్రా డీఆర్ ఎఫ్ బృందాలు కూడా సహకరిస్తాయని.. సమన్వయంతో పని చేయాల్సినవసరం ఉందని చెప్పారు. వరద నివారణ చర్యలకు అవసరమైన పనిముట్లను అందజేస్తుందని.. అలాగే సిబ్బందికి హైడ్రా శిక్షణ కూడా ఇస్తుందని అన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఆయా ప్రాంతాల హైడ్రా ఎస్ఎఫ్‌వోలకు తెలయిజేయడమే కాకుండా.. ఆ సమాచారాన్ని హైడ్రా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ వర్షాకాలం నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పని చేసి.. మంచి గుర్తింపు పొందాలని హైడ్రా కమిషనర్ దిశానిర్దేశం చేశారు.

# విద్యార్థి దత్తత గొప్ప కార్యక్రమం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కితాబు**

**జగిత్యాల, జూన్28 (జనంసాక్షి) :** పేద విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొల్లపల్లి గణేష్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థుల సంక్షేమానికి విద్యార్థి దత్తత కార్యక్రమాన్ని చేపట్టారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ధర్మపురి పట్టణంలో శనివారం విద్యార్థి దత్తత కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక విద్యాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు.

# బాలికను అమ్మిన భార్యాభర్తలు అరెస్ట్



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లాలో శనివారం మానవ అక్రమ రవాణా చేస్తున్న ముఠాను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక ఆదిలాబాద్ డిఎస్పీ కార్యాలయం డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. బాధిత బాలిక పదవ తరగతి చదువుతోంది, ప్రస్తుతం ఆమె తన ఇంటిలో నివసిస్తోంది. ఆమె తల్లి బంధువుల ఇంట్లో ఉంటూ పెరుగుతోంది. 02-06-2025 ఉదయం, ఆమె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఏ2, ఏ 3 ఆమె ఇంటికి వచ్చి అబద్ధాలు చెప్పి ఆమెను తీసుకెళ్లారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని కిన్విలో ఒక కార్యక్రమం ఉందని చెప్పి, ఏ2, ఏ3 ఆమెను ఆదిలాబాద్‌కు తీసుకెళ్లారు. అక్కడినుండి బస్సులో నాగ్‌పూర్‌కు తీసుకెళ్లారు. అక్కడినుండి ట్రైన్‌లో రాజస్థాన్‌లోని కోటకు తీసుకెళ్లారు. తర్వాత ఆమెను ఒక తెలియని గ్రామానికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెను భయపెట్టి ఒక వ్యక్తి ఏ1 కరణ్ భగవత్ కు అప్పగించడం జరిగింది. ఏ2, ఏ3 లు కరణ్ భగవత్ వద్ద నుండి రూ. 10,000/- తీసుకున్నారు. ఆ తర్వాత కరణ్ ఏ భగవత్ ఆమెను తన ఇంటిలో అక్రమంగా నిర్బంధించి, పలు మార్లు శారీరక సంబంధం పెట్టుకున్నాడు. ఆమె మామ తల్లి బంధువు పలువురు బంధువుల ఇళ్లలో ఆమెను వెతికారు. చివరికి 22వ తారీఖున బీంపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం కరణ్ కు నిర్మల (ఏ2) ద్వారా విషయం తెలిసింది. 23-06-2025న కరణ్ బాధిత బాలికను నిర్మలకు అప్పగించాడు. వారు ట్రైన్‌లో ఆదిలాబాద్‌కు వచ్చారు. 25-06-2025న బాధిత బాలిక తన ఇంటికి వచ్చింది. కరణ్ కు ఇదివరకే పెండ్లి అయి విడిపోవడం జరిగిందని విచారణలో తెలిసిందని ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితులను ఈరోజు ట్రైన్ మార్గంలో ఆదిలాబాద్ నుండి పారిపోతుండగా రైల్వే స్టేషన్ నందు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుల వద్ద నుండి ఒక సెల్ ఫోను, 2000 రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పి హెచ్చరించారు. కార్యక్రమంలో జైనత్ సీఐ డి సాయినాథ్, బీంపూర్ ఎస్సై బి పీర్ సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నేషనల్ హెచ్‌ఆర్‌డీ నెట్‌వర్క్ అత్యాధునిక కార్యాలయం

**మరింత మెరుగైన మానవ వనరుల అభివృద్ధి సాధిస్తామని ప్రతిజ్ఞ**



**హైదరాబాద్, జూన్ 28 (జనంసాక్షి) :** నేషనల్ హెచ్‌ఆర్‌డీ నెట్‌వర్క్ (ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్) హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ప్రాంతంలో తన అత్యాధునిక కార్యాలయాన్ని శనివారం ప్రారంభించింది. ఇది దేశవ్యాప్తంగా మానవ వనరుల అభివృద్ధి విషయంలో మరింత ముందుకు వెళ్లడం, ఎక్స్‌లెన్స్, సృజనాత్మకత, సుస్థిరాభివృద్ధి దిశగా తన కృషిని చాటడంలో ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ నిబద్ధతకు ఇది ఒక నిదర్శనం. నాయకత్వం, అభివృద్ధి, వృత్తిగత సర్టిఫికేషన్ ప్రోగ్రాంలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఇది ఒక కేంద్ర కార్యాలయంగా రూపొందుతుందని ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ హైదరాబాద్ విభాగం ప్రారంభించిన ఈ కలల ప్రాజెక్టు సూచిస్తోంది. అందరికీ ఉపయోగపడే ప్రాంతం, చర్చలకు ప్రోత్సాహం, నిరంతర అభ్యాసం, వివిధ రంగాల్లోని హెచ్‌ఆర్ నిపుణుల మధ్య పరస్పర విధానాల మార్పిడి లాంటి వాటన్నింటికీ ఇది ఒక చక్కటి వేదికగా నిలిచేలా అద్భుతంగా ఈ భవనాన్ని తీర్చిదిద్దారు.

దేశంలో బలమైన మానవ పెట్టుబడి పునాది వేయడానికి తమ సమిష్టి కృషికి నిదర్శనంగా ఈ కొత్త కేంద్రం నిలుస్తుందని ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ హైదరాబాద్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ విపుల్ సింగ్ అన్నారు. హెచ్‌ఆర్ వృత్తినిపుణులకు ఇది ఒక డైనమిక్ వ్యవస్థను అందిస్తుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం మారుతున్న పని వాతావరణం నేపథ్యంలో ఎప్పటికప్పుడు విజ్ఞానాన్ని పంచుకోవడం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యంత కీలకమని వివరించారు. ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా ఉన్న హెచ్‌ఆర్ నిపుణులు వృత్తిపరంగా ఎదిగేందుకు తాము గణనీయంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

పరిశ్రమ, విద్యాసంస్థలతో పాటు వివిధ రంగాల్లో మానవనరులను మరింత బలోపేతం చేయాలన్న ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ లక్ష్యాన్ని ఈ అత్యాధునిక కేంద్రం మరింత బలపరుస్తుంది. భారతదేశానికి భవిష్యత్తుకు ఉపయోగపడే, అత్యంత నైపుణ్యంతో కూడిన వర్క్ ఫోర్స్‌ను రూపొందించాలన్న విస్తృత జాతీయ లక్ష్యానికి ఇది మద్దతు ఇస్తుంది.

ఈ కొత్త భవనం వల్ల కలిగే విస్తృత ప్రభావం గురించి ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ జాతీయాధ్యక్షుడు ప్రేమ్ సింగ్ ఇలా వివరించారు. "నైపుణ్యాలు, నాయకత్వాలను పోషించాలన్న ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ జాతీయ నిబద్ధతను ఈ హైదరాబాద్ కార్యాలయ ప్రారంభం ప్రతిబింబిస్తుంది. హెచ్‌ఆర్ వృత్తి నిపుణులకు సాధికారత కల్పించడంలో ఈ కేంద్రం కీలకపాత్ర పోషిస్తుందని చెప్పడంలో ఏమాత్రం అనుమానం అక్కర్లేదు. తద్వారా ఇది వివిధ సంస్థలను, దేశవ్యాప్తంగా సమాజాన్ని కూడా బలోపేతం చేస్తుంది" అని చెప్పారు.

ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ భవన ప్రారంభోత్సవంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ. కె. రామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ మాజీ అధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు , ఇంకా పలువురు విశిష్ట అతిథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ గురించి:**

నేషనల్ హెచ్‌ఆర్‌డీ నెట్‌వర్క్ (ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్) అనేది వృత్తి నిపుణులకు సంబంధించిన జాతీయ సంస్థ. ఇది ప్రధానంగా దేశంలో మానవ వనరుల అభివృద్ధికి కృషి చేస్తుంది. వివిధ వృత్తినిపుణులు, ప్రధానంగా హెచ్‌ఆర్ నిపుణుల సామర్థ్యాలను బలోపేతం చేయడం, అంతర్జాతీయ స్థాయిలో వారిని తీర్చిదిద్దడం, మొత్తం సమాజాభివృద్ధికి తద్వారా తోడ్పడడం దీని ప్రధాన లక్ష్యాలు. 1986లో ప్రారంభించిన ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్ పూర్తి స్వతంత్ర, లాభాపేక్ష లేని, వాలంటీర్లతో నడపబడే, అత్యంత ప్రొఫెషనల్‌గా నిర్వహించే సంస్థ. విద్య, శిక్షణ, పరిశోధన, విజ్ఞానాన్ని పంచుకోవడం లాంటి చర్యల ద్వారా మానవ వనరుల సమగ్రాభివృద్ధికి ఇది కట్టుబడి ఉంటుంది. పలు బహుళజాతి సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఎంఎస్‌ఎంఈలు, ఎన్జీవోల నుంచి 21వేలకు పైగా వృత్తినిపుణులు సభ్యులుగా ఉన్న ఎన్‌హెచ్‌ఆర్‌డీఎన్.. వృత్తినిపుణులకు, పరిశ్రమలకు కూడా కీలకమైన వనరుల కేంద్రంగా సేవలందిస్తోంది. దేశంలో ఈ నెట్‌వర్క్‌కు 58 చాప్టర్లు ఉన్నాయి. ఇంకా సింగపూర్, దుబాయ్, నేపాల్ లాంటి దేశాలలోనూ చాప్టర్లతో అంతర్జాతీయంగా కూడా విస్తరించింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 జూన్ 2025
తెలంగాణ

# అంతర్జాతీయ పెట్టుబడిలో యుద్ధాలు



The supreme value of human life and human dignity has been forgotten అమెరికా ఆర్మీ హెడ్ జనరల్ మేక్ ఆర్థర్ అన్న మాటలు ఇవి. అత్యంత భయంకరమైన పరమాణు బాంబు జపాన్ మీద అమెరికా ప్రయోగించినప్పుడు ఆ ప్రళయకాండ చూసి తట్టుకోలేక ఇంత పెద్ద విధ్వంసం ఒక ఆటంబాంబు సృష్టించగలదా అని విలపిస్తూ ఒక సుప్రీం ఆఫీసర్ అన్న వాక్యాలు ఇవి. కాలం మారినా యుద్ధాలు అందించిన పాఠాలనుండి ఇంకా ప్రభుత్వాలు నేర్చుకోలేదని తెలుస్తోంది. ఇటీవల 22 జూన్ అమెరికా మరలా ఇరాన్ అన్వాయుధాల స్థావరాల మీద చేసిన దాడుల్ని చూస్తే యుద్ధాలు ఆనాడే కాదు. ఏనాడు కూడా ఆగవు అని తెలుస్తుంది.

ఎప్పుడో 2015 కు ముందు ఇరాన్ దగ్గర పరమాణు బాంబుకు సంబంధించిన ఏవో పదార్థాలు ఉన్నాయని, వాటితో అది పరమాణు బాంబు తయారు చేసుకోగలుగుతుందని ఒక అస్పష్టమైన రిపోర్టుని ఈరోజు బయటికి తెచ్చి ఐఏఈఏ సంస్థను ముందుకు పెట్టి ప్రపంచం ముందు ఇరాన్ని దోసిగా నిల్చోబెట్టి ఇరాన్ మీద ఇటు అమెరికా, అటు ఇజ్రాయిల్ దాడి చేసే నేపథ్యం వెనుక జాతీయ అంతర్జాతీయ కుట్రలు ఎన్నో దాగి ఉన్నాయి.

ఏ దేశమైనా పరమాణు బాంబు తయారు చేయాలనుకుంటే దాన్ని మానవాళి ఎప్పుడూ కూడా సమర్థించదు. సాధారణ ప్రజలు ఏ దేశం వారైనా వారికి యుద్ధాలతో పనిలేదు. రోజువారీ జీవితం సక్రమంగా కొనసాగితే చాలు అని కోరుకుంటారు. బాంబులైనా, బాలిస్టిక్ మిస్సైల్స్ అయినా, అణ్వాయుధాలైనా, వివిధ రకాల యుద్ధ సామాగ్రి అయినా అవసరం ఎవరికి ఉంటుంది? ఈ చిన్న ప్రశ్నకు జవాబు వెతికితే ప్రపంచ యుద్ధాలు ఏవి వచ్చినా వాటికి జవాబు దొరికిపోతుంది. ఆనాడు ఇరాక్‌లో పరమాణు బాంబులు ఉన్నాయని ఇరాక్ మీద దాడి చేసి ఇరాక్ ని సర్వనాశనం చేసింది అమెరికా. కానీ, వెదికి రుజువు చేయలేకపోయింది. అంతకు ముందు రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ పూర్తిగా ఓడిపోయి లొంగిపోయిన తర్వాత కూడా తమ దగ్గర ఉన్న పరమాణు బాంబు ఎలా పనిచేస్తుందో తెలుసుకోవాలని గొప్ప ఉత్సాహంతో జపాన్ మీద వేయాల్సిన అవసరం లేకపోయినా సరే హిరోషిమా నాగసాకి మీద అమెరికా ప్రయోగించింది. ఆ ప్రభావంతో ఈరోజుకి కూడా జపాన్ ప్రజలు రేడియేషన్ కి గురవుతూనే ఉన్నారు. ప్రపంచం ఏనాడూ చూడని, కనీవినీ ఎరగని అత్యంత మానవ విషాదం జపాన్లో మనం చూశాం. అలాంటి పరమాణు బాంబుని ప్రపంచం మీద ప్రయోగించిన అమెరికా, ప్రపంచశాంతికి భగ్నం కలిగించిన అమెరికా, సాధారణ ప్రజల శాంతియుత జీవితాన్ని కకావికలం చేసిన అమెరికా ఈరోజు పరమాణు బాంబు అణ్వాయుధాల గురించి నీతి కథలు, పంచతంత్ర కథలు వల్లిస్తూ ఉంటే బ్రహ్మానందం జోకులా ఉంది. ట్రంప్ ఒక జోకర్ లా కనిపిస్తున్నాడు.

ఆయుధాల ఫ్యాక్టరీలకు యుద్ధాలు కావాలి. వాటిని కొనసాగించేందుకు ఒబామా కాదు. బైడెన్ కాదు. మరింత కర్కశమైన ట్రంప్ లాంటి పెద్ద నియంత కావాలి. దేశంలోకి చట్టవిరుద్ధంగా జొరబడ్డారని సాధారణ ప్రజల కాళ్లు చేతులు బానిసలకు కట్టేసే విధంగా కట్టేసి విమానాల మీద అవతలి దేశాలకు జంతువులకు విసిరేసినట్టు విసిరేయగలిగే ఒక శక్తివంతమైన నియంత కావాలి. యుద్ధాలకు ఒక కథ కావాలి. స్క్రీన్ ప్లే కావాలి. దర్శకత్వం కావాలి. అంతే. ఆయుధాల ఫ్యాక్టరీలు మూడు పువ్వులు ఆరు కాయలుగా నడవాలీ అంటే, ఆయుధాల ఫ్యాక్టరీల కార్పొరేట్లు విపరీతమైన లాభాలతో సర్వసుఖాలు అనుభవించాలీ అంటే, ఆయుధాల ఫ్యాక్టరీల కార్పొరేట్ల దిగ్గజాలు ట్రంప్ లాంటి నియంతలైన అధ్యక్షులకు ఎన్నికల్లో విపరీతమైన డబ్బును క్యాంపైనింగ్ లో వెదజల్లాలి అంటే దేశ దేశాల మధ్య సంఘర్షణలు ఉండాలి. లేకపోయినా, ఈ మహానుభావులు కొత్త కథలు అల్లుతారు. కథల్లో మసాలాలు కలుపుతారు. అంతర్జాతీయ మీడియాలోకి విడిచి పెడతారు. అబద్ధాలు మాటి మాటికి వల్లిస్తారు. రాస్తారు. ఆ అబద్ధాలని నిజం చేస్తారు. దేశాల మీదకి ఆయుధాలను విసురుతారు.


మరి యుద్ధాలు జరిగితేనే కదా ఆయుధాల స్టాక్ ఖాళీ అవుతుంది. ఆయుధాలు చెల్లితేనే కదా మరలా ఆయా ఫ్యాక్టరీల్లో కొత్త అప్డేటెడ్ ఆయుధాలు తయారవుతాయి. ప్రతి దేశంలో సంఘర్షణ కోసం వీరికి ఒక కథ అవసరం. కథా రచయితలు వీరి CIA ఆస్థానంలో ఎల్లప్పుడూ ఉండనే ఉంటారు. క్షణాల్లో స్క్రిప్ట్ అందించేస్తారు. ఎవరిని విలన్ చేయాలో, ఎవరిని హీరో చేయాలో జీ హుజుర్ అని ఈ కథకులు సిద్ధంగా ఉంటారు. గాజాను నెలల తరబడి స్మశాన వాటికగా మార్చేస్తున్న ఇజ్రాయిల్ నేతన్యహుని ఈ కథకులు హీరోగా మార్చేస్తారు. తమ వ్యాపార అవసరాలకు భగ్నం కలిగిస్తూ వ్యాపారంలో దూసుకుపోతున్న ఇరాన్ లాంటి దేశాలను విలన్ చేసేస్తారు.

**కదలంతా వీరి చేతుల్లోనే ఉంటాయి.**

ఈరోజు శత్రువుగా ఉన్న ఇరాన్ ఒకరోజు అమెరికాతో ఆత్మబంధువుగానే ఉండేది. అమెరికాలో ఇస్లామిక్ విప్లవం తర్వాత అధికార పీఠాలు మారిపోయినప్పుడు, ఇరాన్ కు అమెరికాకు మధ్య మిత్ర సంబంధాలు తగ్గిపోయినప్పుడు దాంతో పాటు చైనా, రష్యా ఇరాన్ తో షేక్ హ్యాండ్ ఇవ్వడంతో ఈ ముగ్గురి త్రయం దౌత్య సంబంధాలను, చమురు సంబంధాలను పెంచుకున్నప్పుడు అమెరికా విలన్ కు కాస్త కష్టంగానే ఉంటుంది. తనకు ఎదురు తిరిగి ఎవరు నిలబడకూడదు కదా. ఇరాన్ మీద చిన్న దెబ్బ వేయక తప్పదు. అలా వేస్తేనే కదా అటు చైనాకు, రష్యాకు బుద్ధి చెప్పినట్టు ఉంటుంది. ఇటు ఇజ్రాయిల్ ను సమర్థించినట్టు ఉంటుంది. మరోవైపు తమ దేశంలో ఉన్న ప్రైవేటు ఆయుధాల కర్మాగారాలకు మంచి డిమాండ్ ను అందించినట్టు ఉంటుంది. మానవ సంహారం జరిగితేనే కదా, ఏ దేశంలో అయినా మనుషులు చచ్చిపోతూ ఉంటేనే కదా, మనుషుల మీదా హాస్పిటల్ ల మీదా ,ఆఫీసుల మీదా, పౌరుల ఇళ్ళ మీదా భయంకరమైన బాంబులు వేసి టెస్టింగ్ చేస్తుంటేనే కదా ఆ బాంబులు ఎలా పనిచేస్తున్నాయో తెలిసేది. అప్పుడే కదా అంతకంటే మరింత భయంకరంగా, మరింత విప్లవాత్మకంగా, మరింత కర్కశంగా నర సంహారం చేయగలిగే బాంబుల్ని విమానాల్ని తయారు చేయగలదు. ఒక్కోసారి ఒక్కో దేశం అమెరికా దర్శకత్వంలో పడిపోతుంది.

తన అడుగులకు మడుగులొత్తే వరకు ఏ దేశమైనా అది ఎంత వినాశకరమైన పద్ధతులను అవలంబించినా తన అనుకూల దేశమే అమెరికాకి. ఏమాత్రం వ్యతిరేకత చూపించినా లేదా తనకంటే అంతర్జాతీయ వ్యాపారంలో, చమురు వ్యాపారంలో ముందుకు వెళ్లిపోయినా సరే ఆ దేశం అమెరికాకు శత్రువే. అలా చూస్తే నెలల తరబడి వినాశనం చేస్తున్న ఇజ్రాయిల్ ఈరోజు అమెరికాకి ఆత్మబంధువు. కాబట్టి, పెట్టుబడిదారీ వ్యవస్థకి పెట్టుబడులే ముఖ్యం. అదనపు ఉత్పత్తి చెల్లగొట్టడమే ముఖ్యం. అది కన్స్యూమర్ గూడ్స్ అయినా ఆయుధాలైనా ఈ వ్యవస్థకి ఒక్కటే.

యుద్ధాలన్నీ కూడా సామ్రాజ్యవాదుల వికృత చేష్టలు. ఆర్థిక ప్రయోజనాల కోసం, పెట్టుబడుల కోసం, పెట్టుబడుల నుండి లాభాల కోసం, సామ్రాజ్యాల కోసం, కోలనీల కోసం ఎంతటికైనా తెగించే వ్యవస్థ గతంలో మొదటి ప్రపంచ యుద్ధంలో చూసాం. రెండో ప్రపంచ యుద్ధంలో చూశాం. ఎన్నెన్నో దేశాల మధ్య జరుగుతున్న ఇతర యుద్ధాల్లో చూశాం. రాజాలో చూసాం.నేడు ఇరాన్ లో కూడా చూడబోతున్నాం.రేపు మరో దేశంలో చూస్తాం. యుద్ధాల నుండి మనం నేర్చుకున్నంత వరకు ఈ పరిస్థితి ఇలానే ఉంటుంది. ఇది ఇరాన్ అమెరికా సమస్య కాదు. ఇది అంతర్జాతీయ పెట్టుబడుల సమస్య. అంతర్జాతీయ పెట్టుబడులకు వాటికి వాటి మధ్యనే సంఘర్షణ ఉంటుంది. ఆ సంఘర్షణల ఫలితంగానే యుద్ధాలు కూడా పుడతాయి. నలిగిపోయేది సాధారణ ప్రజలే.



**కేశవ్**
ఆర్థిక సామాజిక విశ్లేషకులు

## మనుషులు!

పక్షిజంతు సమూహాలకు
ఉన్నప్రేమమనిషికి లేదు!
వీడిని వాటితో పోల్చొద్దు
అవిబాధపడతాయి!

దున్నపోతా! కుక్కా!నక్కా
కోతీ!గాడిదా.. ఇవి అన్నీ
ప్రేమలోఅగ్రస్థానంతెల్సా!
వీడెందుకూ పనికి రాడు!

కుక్కపిల్ల'కుంట'లోపడితే
అదిచూసినకోతిపిల్లబాధ
జాతివివక్షకూడా లేదు!
కిచకిచమంటూ ఏడుపు!

పిల్లిపిల్లకుపాలిచ్చేకుక్క!
కాకి చనిపోతే చుట్టూ
కాకులుచేరి 'కాకిగోల'!
గోలకాదుహృదయవేదన
కాని మనుషులకేమైంది?

రోడ్డుపై ప్రమాదం జరిగితే
వీడు వీడియో తీస్తాడు!
చూసుకుంటూ పోతాడు!
వీధిలో సంగతి సరే!
ఇంట్లోనే దిక్కులేదు!
డబ్బుకోసం గడ్డితిని
లుప్తమైన ప్రేమలు!

భార్యాభర్తలుతల్లీపిల్లలు
అక్రమసంబంధాలు
హత్యలు ఉన్మాదం

ఎవరికి ఎవరో ఈ లోకం!
విలువల్లేవు!డబ్బుకోసం
ఎంత నీచానికైనా రెడీ!
కొట్టుకుచస్తున్నారు!
దున్నపోతు వెధవలు!

అయ్యో!దున్నపోతుతో
పోలిక కుదరదు!ఎలా
తిట్టాలోఅర్థం కావట్లేదు!
చావండి డబ్బుకోసం!


ప్రపంచమంతా ఇంతే!
మార్కెట్ల విస్తరణ
లాభాలు యుద్ధాలు!
ప్రేమలేమైపోయాయ్!

**-తమ్మినేని అక్కిరాజు**
హైదరాబాద్



# భారత రాజకీయ వ్యవస్థలో కులం

## ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం




ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేర్కొనబడే భారతదేశం, వరల్డ్‌మీటర్ యొక్క తాజా ఐక్యరాష్ట్రసమితి డేటా ప్రకారం, జూన్ 27, 2025 నాటికి 1,463,667,341 జనాభాతో ఉంది. 2025 సంవత్సరం మధ్యలో భారత జనాభా 1,463,865,525గా అంచనా వేయబడింది, ఇది ప్రపంచ జనాభాలో 17.78% సమానం. జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 492 మంది (1,275 మంది/చ.మై.), మొత్తం భూభాగం 2,973,190 చ.కి.మీ. జనాభాలో 37.08% మంది (542,742,539) పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు, సగటు వయస్సు 28.8 సంవత్సరాలు.

భారతదేశంలో కులం, పోర్చుగీస్ పదం 'కాస్టా' (లాటిన్ 'కాస్టస్' నుండి) ఆధారంగా, పుట్టుక ద్వారా నిర్ణయించబడే సామాజిక సమూహంగా ఉంది. కులాలను అగ్ర కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు (OBC), షెడ్యూల్డ్ కులాలు (SC), షెడ్యూల్డ్ తెగలు (ST)గా విభజించారు. భారతీయ క్రైస్తవులు, ముస్లింలలో కూడా కుల వ్యవస్థ పనిచేస్తుంది. కులం వ్యక్తులను విభిన్న సామాజిక సమూహాలుగా వేరు చేస్తూ, తరచు దిగువ కులాల వారిని అననుకూల స్థానాల్లో ఉంచుతుంది. ఈ అసమానతను సరిచేయడానికి రిజర్వేషన్ వ్యవస్థ ప్రవేశపెట్టబడినా, బహుజన్ సమాజ్ పార్టీ వంటి రాజకీయ పార్టీలు అగ్ర కుల ఆధిపత్యాన్ని సవాలు చేస్తున్నాయి.

**బ్రిటిష్ వలసవాదంలో కుల సంస్థాగతీకరణ**

బ్రిటిష్ వలసవాదులు భారత రాజకీయ వ్యవస్థలో కులాన్ని సంస్థాగతీకరించి, అగ్ర కుల ఆధిపత్యాన్ని బలోపేతం చేశారు. 1932 కమ్యూనల్ అవార్డు ద్వారా దళితులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, ఆంగ్లో-ఇండియన్లకు ప్రత్యేక నియోజకవర్గాలు కేటాయించారు. అయితే, 1990ల ఆర్థిక సరళీకరణ వరకు కుల-కేంద్రీకృత రాజకీయ పార్టీలు దిగువ కులాల సాధికారతపై దృష్టి సారించాయి. ఈ పార్టీలు అవినీతితో కూడినవిగా ఉన్నప్పటికీ, కులం రాజకీయ, భూమి, పోలీసు, న్యాయ సహాయం వంటి వనరుల పంపిణీని ప్రభావితం చేస్తుంది. దిగువ కుల మహిళలు, ముఖ్యంగా, తక్కువ విద్యా స్థాయిల కారణంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. గులాబీ గ్యాంగ్, ఐక్యరాష్ట్రసమితి వంటి సంస్థలు వారి సామాజిక చలనశీలతను మెరుగుపరచడానికి కృషి చేస్తున్నాయి.

**కుల రాజకీయాల మార్పు**

చారిత్రకంగా, కుల రాజకీయాలు మార్చడం కష్టంగా ఉంది, కానీ ఆర్థిక సరళీకరణ, విద్య వ్యాప్తితో కుల ప్రభావం కొంత తగ్గుముఖం పట్టింది. మండల్ కమిషన్ కోటాల వ్యవస్థ వివాదాస్పదమైనప్పటికీ, విద్యా విస్తరణ దిగువ కులాలకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని మెరుగుపరిచింది. సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ వంటి ప్రాంతీయ పార్టీలు దిగువ కుల సాధికారతకు దోహదపడ్డాయి, కానీ అట్టడుగు కులాలకు అభివృద్ధి లాభాలు పూర్తిగా అందలేదు.

**సంస్కృతీకరణ X జాతికెరణ**

ఉత్తర భారతదేశంలో 'సంస్కృతీకరణ' ద్వారా దిగువ కులాలు అగ్ర కుల ఆచారాలను అనుకరించి సామాజిక స్థితిని మెరుగుపరచుకుంటాయి, అయితే దక్షిణ, పశ్చిమ భారతదేశంలో 'జాతికెరణ' ద్వారా ప్రత్యేక గుర్తింపును స్థాపించే ప్రయత్నం జరుగుతుంది. ఈ రెండు ప్రక్రియలు కొన్నిసార్లు ఒకదానికొకటి కలిసి ఉంటాయి, కానీ అగ్ర కుల ఆధిపత్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఉంది.

**పోషక-క్లయింట్ సంబంధాలు మరియు ఓటుబ్యాంక్ రాజకీయాలు**

భారత రాజకీయాలు కుల ఆధారిత పోషక-క్లయింట్ సంబంధాలపై ఆధారపడతాయి. కాంగ్రెస్ పార్టీ బ్రాహ్మణ, రాజ్‌పుత్, కాయస్థ వంటి అగ్ర కులాలకు, జాట్‌లు వంటి వ్యవసాయ కులాలు పోటీ పార్టీలకు మద్దతు ఇస్తాయి. 'ఓటుబ్యాంక్' రాజకీయాలు, కుల ఆధారిత ఓటర్ల సమూహాలను ఆకర్షించడం ద్వారా, అనేక పార్టీలు అధికారాన్ని నిలబెట్టుకుంటాయి. అయితే, ఉన్నత కులాల వారికి రాజకీయ విశ్వాసాల ఆధారంగా ఓటు వేసే స్వేచ్ఛ ఎక్కువగా ఉంది.

1990ల నుండి కుల ప్రభావం తగ్గుముఖం పట్టినప్పటికీ, 2014 నుండి కుల ఆధారిత వ్యవస్థ రాజకీయాలతో పాటు విద్య, ఉపాధి, సామాజిక రంగాల్లో కొనసాగుతోంది. 'సమసమాజం' అనే ఆశయం దూరమై, కులం గురించిన చర్చలు గల్లీ నుండి ఢిల్లీ వరకు ఆధిపత్యం వహిస్తున్నాయి. ఉన్నత విద్యా సంస్థలలో కూడా కుల ఆధారిత పరిపాలన రూపుదిద్దుకుంటోంది. కుల ఆధారిత రాజకీయాలు సామాజిక అలజడులకు దారితీసే ప్రమాదం ఉంది.

కుల ఆధారిత రాజకీయ వ్యవస్థను పరిశీలించి, సమసమాజ స్థాపన కోసం చర్చలు జరపాలి. కులం లేని నీతివంతమైన పరిపాలనకు సమాజం ఆలోచన చేయాలి. రాజకీయ చలి కోసం కుల కుమ్ములాటలు పెంచడం కాకుండా, సామాజిక సమతుల్యతను సాధించే దిశగా అడుగులు వేయాలి. ఇప్పటికైనా ఈ అంశంపై సమగ్ర చర్చ జరిపి, సముచిత నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
కాకతీయ విశ్వవిద్యాలయం

# పుస్తకాలతోనే విజ్ఞానం...
# విజ్ఞానంతోనే వికాసం



మనిషి జీవితంలో విజ్ఞానం ఓ కీలక పాత్ర పోషిస్తుంది. విజ్ఞానం ఉన్నప్పుడే మనిషి చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవచ్చు, తన బుద్ధిని ఉపయోగించి నూతన ఆవిష్కరణలు చేయగలుగుతాడు. ఈ విజ్ఞానం వికాసానికి మూలం ఏమిటంటే పుస్తకాలు. పుస్తకాలు అంటే కేవలం కాగితాల సమాహారం మాత్రమే కాదు. అవి అనేక గొప్ప వారి అనుభవాలను, ఆలోచనలను, పరిశోధనలను నిక్షిప్తం చేసిన ఖజానాలు. అవి భవిష్యత్తు తరాలకి జ్ఞానదీపాలు. ఎంత మంది గొప్ప విజ్ఞానులు, శాస్త్రవేత్తలు, తత్త్వవేత్తలు తమ జీవితాన్ని విశ్లేషించి అందులోని మణిముత్యాల్లాంటి జ్ఞానాన్ని పుస్తకాలుగా మలచి మనకు అందించారు. ఒక చిన్న పిల్లవాడి నుంచి పెద్ద శాస్త్రవేత్త వరకు అందరూ పుస్తకాల ద్వారానే నేర్చుకుంటారు. పుస్తకాలు మనలో వివేకాన్ని పెంపొందిస్తాయి, సందేహాలను నివృత్తి చేస్తాయి, మన దృష్టిని విశ్వవ్యాప్తం చేస్తాయి. అవి మనలో ఆలోచనాశక్తిని పెంపొందించడమే కాక, మంచి మనుషులుగా మారడానికి దారి చూపిస్తాయి.

పుస్తకాలే ఎందుకు ప్రధానమయ్యాయంటే, అవి నిత్యం మన చేతిలో ఉండే గురువుల్లాంటివి. అవి మాట్లాడవు కానీ మనల్ని గొప్పగా మలుస్తాయి. చదవడమంటే కేవలం పదాల్ని అర్థం చేసుకోవడమే కాదు, దాని వెనుక ఉన్న తాత్పర్యాన్ని గ్రహించడమే విజ్ఞాన వికాసం.

ప్రపంచంలో ఎంత అభివృద్ధి సంభవించిందో, దానికి పుస్తకాలదే పునాది. విజ్ఞాన విప్లవాలు, శాస్త్రీయ ఆవిష్కరణలు, సామాజిక మార్పులు అన్నీ కూడా పుస్తకాల ద్వారా వ్యాపించాయి. అందుకే సర్వేపల్లి రాధాకృష్ణగారు కూడా చెప్పారు: "గ్రంథాలయాలు ప్రజల బుద్ధికి దేవాలయాలు."

పుస్తకాలు మన జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అవి మనకు జ్ఞానాన్ని అందించేవి, మన ఆలోచనలను పటిష్టం చేసే సాధనాలు. పుస్తకాలు చదవడం ద్వారా మనం ప్రపంచాన్ని తెలుసుకోగలుగుతాము. అందుకే "పుస్తకాలతోనే విజ్ఞానం ఒక వికాసం" అంటారు.

ఒక మంచి పుస్తకం మన జీవితాన్ని మారుస్తుంది. పుస్తకాల్లో మనుషుల అనుభవాలు, జ్ఞానం, భావాలు రాసి ఉంటాయి. వాటిని చదవడం ద్వారా మనకు ఎన్నో విషయాలు తెలిసివస్తాయి. పాఠశాలలు, కళాశాలలు, గ్రంథాలయాలు ఈ పుస్తకాల ద్వారానే విద్యను పంచుతాయి.

పుస్తకాలు మనలో ఆలోచన శక్తిని పెంచుతాయి. మంచి పుస్తకాలు చదివే అలవాటు ఉంటే మనం మంచి మనుషులుగా ఎదగవచ్చు. తేడా ఏమంటే, టీవీ, మొబైల్ ద్వారా వచ్చే సమాచారం తాత్కాలికం కాగా, పుస్తకాలు ఇచ్చే విజ్ఞానం శాశ్వతం. ఒకసారి చదివిన విషయాన్ని మన మెదడులో నిలుపుకోవచ్చు, అవసరమైనప్పుడు మళ్లీ తిరిగి చదవవచ్చు.

చదువు అనే ప్రక్రియ పుస్తకాల ద్వారానే జరుగుతుంది. శాస్త్రవేత్తలు, రచయిత లు, తత్త్వవేత్తలు రాసిన పుస్తకాలు మనకు ఎన్నో విషయాల్లో జ్ఞానం ఇస్తాయి. ఉదాహరణకు, డాక్టర్ అబ్దుల్ కలాం పుస్తకాల పట్ల ఎంతో ప్రేమ చూపేవారు. ఆయన వంటి గొప్ప వ్యక్తుల విజయం వెనుక చదవడ మనే గుణం ఉంది. మన దేశ అభివృద్ధి, మన వ్యక్తిగత అభివృద్ధి అన్నీ విజ్ఞానంపై ఆధారపడివుంటాయి. అందు వల్ల పుస్తకాలను మనం జీవితంలో భాగంగా చేసుకోవాలి. విజ్ఞానం అంటే మనకు తెలిసిన జ్ఞాన, అనుభవాల సమాహారం. వికాసం అంటే మన వ్యక్తిత్వం, సామర్థ్యం పెరుగుదల. ఈ రెండింటి మధ్య గల సంబంధాన్ని పరిశీలిస్తే, పుస్తకాలు ముఖ్యమైన సేతువు అని చెప్పాలి. పుస్తకాలు అనేవి విజ్ఞానాన్ని నిల్వ చేసే అద్భుత వాహనాలు. మన పూర్వీకులు సేకరించిన విజ్ఞానం, ఆలోచనలు, శాస్త్రీయ పరిశోధనలు, సాంస్కృతిక విలువలు అన్నీ పుస్తకాల రూపంలో మనకు అందుతాయి. ఈ పుస్తకాలు చదవడం ద్వారా మన విజ్ఞానం పెరుగుతుంది.

**విజ్ఞానం ఎలా వికాసానికి దారి చూపిస్తుంది?**

విజ్ఞానం అంటే కేవలం తెలిసిన విషయాల సేకరణ కాదు. అది మన ఆలోచనా శక్తిని, సమస్యలు పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచుతుంది. పుస్తకాలు చదవడం వల్ల మనలో క్రియాశీలత, సృజనాత్మకత తారాదిపోతుంది. మన బుద్ధి పటిష్టం అవుతుంది. ఇది వ్యక్తిగతంగా కూడా, సామాజికంగా కూడా మన వికాసానికి దారి చూపిస్తుంది.

**పుస్తకాలతో వికాసం అంటే ఏమిటి?**

వికాసం అనేది ఒక సమగ్ర ప్రక్రియ. శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక వైభవాలు అందుకెంతో పుస్తకాల ద్వారా మన మానసిక వికాసానికి దోహదపడుతుంది. మంచి పుస్తకాలు చదవడం వల్ల మనలో విలువల పట్ల అవగాహన పెరుగుతుంది. మంచి ఆలోచనలతో మనం సమాజానికి ఉపయోగపడే వ్యక్తులు అవుతాము.


**సమాజంలో పుస్తకాల పాత్ర:**

ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజలకు మంచి పుస్తకాలు, విద్యాసాధనాలు ఉండాలి. విజ్ఞానంతో కూడిన సమాజమే సుస్థిర అభివృద్ధిని సాధించగలదు. పుస్తకాల ద్వారా విద్యా ప్రసారం జరుగుతుంది, ఆ దారి మీద సమాజం అడుగులు వేస్తుంది. పుస్తకాలు చదివే అలవాటు మన విజ్ఞానాన్ని పెంచి, మన వికాసానికి బలమైన పునాది వేస్తాయి. ప్రతి వ్యక్తి, ప్రతి సమాజం అభివృద్ధికి పుస్తకాలు తప్పనిసరిగా అవసరం. అందుకే పుస్తకాల ప్రాధాన్యతను గుర్తించి, వాటిని మన జీవితంలో భాగం చేసుకోవాలి. పుస్తకాలు మనకు స్నేహితుల్లా ఉంటాయి. అవి మన జ్ఞానాన్ని వికసింపజేస్తాయి. ప్రతివారి జీవితంలో పుస్తకాల ప్రాముఖ్యతను తెలుసుకొని, చదవడాన్ని అలవాటు చేసుకోవాలి. ఎందుకంటే పుస్తకాలతోనే విజ్ఞానం, విజ్ఞానంతోనే వికాసం.



**డాక్టర్ కోమల్ల ఇంద్రసేనారెడ్డి**
**9849375829**

# ఆర్థిక సంస్కరణల ఆద్యుడు మన పీవీ!



దేశ ఆర్థికగతిని కొత్త పుంతలు తొక్కించి, గండం గట్టెక్కించిన కౌటిల్యుడు. పదిహేడు భాషల్లో వ్యవహారిక పరిజ్ఞానం ఉండటంతో పాటు మూడు భాషల్లో సాహిత్య సృజన చేసిన బహుభాషాకోవిదుడు. దేశంలో రాజకీయం గా సుస్థిర నాయకత్వం కరువైన పరిస్థితుల్లో దేశానికి ప్రధానిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వ ర్తించిన ధీశాలి పీవీ నరసింహారావు.పీవీ 1921 జూన్ 28న జన్మించారు. భీమదేవరపల్లి మండలం కట్కూరు గ్రామంలో ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా యావత్ భారత్ పర్వదినం జరుపుకుంటున్న వేళ.. ఆయన నిజాం వ్యతిరేక పోరాటంలో తలమునకలై ఉన్నారు.నిజాం సైన్యం ఆయనపై బుల్లెట్ల వర్షం కురిపించింది.ఆ దాడి నుంచి పీవీ బృందం తప్పించుకున్నది. అనంతరం క్రియాశీల రాజకీయాల్లో చురుకైన పాత్ర నిర్వహించారు పీవీ.రాజకీయాల్లో మూడు వేర్వేరు రాష్ట్రాల నుంచి చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించిన ఘనత పీవీది.రాష్ట్రంలో అనేక కీలక మంత్రిత్వశాఖల బాధ్యతలు నిర్వర్తించిన పీవీ 1971 సెప్టెంబరు 30న రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీబాధ్య తలు చేపట్టారు.1972లో భూసంస్కరణల చట్టం తెచ్చారు.భూస్వామ్య వర్గం కన్నెర్రచేసినా లెక్కచేయలేదు. భూగరిష్ట పరిమితి దాటిన వారు భూములు ప్రభుత్వానికి అప్పజెప్పాలనే విధానాన్ని రూపొందించారు. భూ సంస్కరణలను ఆచరణ రూపంలోకి తెచ్చిన ముఖ్యమంత్రిగా కీర్తి గడించారు. కేంద్రంలోనూ పీవీ అనేక కీలక పదవులను చేపట్టి, ఆయా పదవులకు వన్నె తెచ్చారు. ఇందిరా, రాజీవ్ గాంధీల మంత్రివర్గాల్లో పలు పదవులను నిర్వహించారు. అత్యంత కీలకమైనదిగా భావించే హెూంశాఖను రెండు పర్యాయాలు, విదేశీ వ్యవహారాల మంత్రిగా మూడు పర్యాయాలు, రక్షణశాఖ మంత్రిగా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వర్తించారు.

రాజీవ్ గాంధీ హత్యానంతరం దేశం అతలాకుతలమవుతున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు పీవీ. 1991 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్పార్టీ సారథిగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశం ఆయనకు దక్కింది. పార్లమెంట్లో సంఖ్యాబలం లేనప్పటికీ 1991 జూన్ 21 నుంచి 1996 మే 16వ తేదీ వరకు ఆయన ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించగలిగారు. రాజకీయాల్లో ఉన్నవారు సాధారణంగా తనవారికి, తనచుట్టూ ఉన్నవారికి, బంధు మిత్రులకు ముఖ్యమైన పదవులు పంచాలని భావిస్తారు. అందుకు భిన్నమైన మనస్తత్వం పీవీది. క్యాబినెట్ ర్యాంక్తో సమానమైన పదవిని ప్రతిపక్ష నాయకులకు ఇవ్వడం ఆయన ఆధ్వర్యంలోనే జరిగింది. విపక్షాలను గౌరవించిన ఘనత పీవీదే ఒక సందర్భంలో జెనీవాలో ఐరాస సమావేశాల్లో భారత ప్రతినిధిగా ప్రతిపక్ష నాయకుడు వాజపేయిని పంపించి తను ప్రత్యర్థుల మన్ననలు పొందారు.పీవీ పేరు చెబితే గుర్తొచ్చే విషయం ఆర్థిక సంస్కరణలు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టే సమయం లో ఆర్థికంగా భారతదేశం గడ్డు పరిస్థితు లను ఎదుర్కొంటున్నది. దీనికి ఆర్థిక సంస్కరణలు ఒక్కటే మార్గమని ఆయన నమ్మారు. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించిన మేధావి పివి. తెలంగాణలో 'ల్యాండ్ సీలింగ్' చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పేద ప్రజలకు లబ్ది చేకూర్చారు.పివి నరసింహారావు గారు సంస్కరణ లతో వృక్షాలునాటితే ఈనాడు మనం వాటి ఫలాలు అనుభవిస్తున్నాం.నేడు బీజేపీ డంబాచారం చేస్తున్న టెర్రరిస్టు వ్యతిరేక కార్యకలాపాలను మించి నాడు అయన పాలనలో జమ్ము కశ్మీర్లో టెర్రరిస్టు కార్యకలాపాల నిరోధానికి ఆయన తీసుకున్న చర్యలు కూడా పేర్కొనదగినవి. టెర్రరిస్టు కార్యకలాపాలను అడ్డుకునేందుకు టెర్రరిస్టు నిరోధక చట్టం (టాడా)ను రూపొందించి,అమలు చేశారు. తెలంగాణ రాష్ట్రం అవతరించిన అనంతరం పీవీ జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

పీవీ మేధోజీవి.రాజకీయాల్లో తన అనుభవాలను 'ది ఇన్సైడర్' పేరుతో స్వీయ జీవన చిత్రణగా వెలువరించారు.దేశాన్ని ఆర్థికంగా ముందంజలో నడిపించగలిగినప్పటికీ ప్రధానిగా బాధ్యతల నుంచి వైదొలిగాక నిరాడంబర జీవితాన్ని గడిపారు పీవీ.ఆర్థికంగా అనేక ఇబ్బందులను చవిచూశారు. ఒకానొక సమయంలో న్యాయవాదులకు కోర్టు ఫీజులు చెల్లించేందుకు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తన స్వగృహాన్ని అమ్మివేయమని మిత్రులను ఆయన కోరినట్టు చెబుతారు. ఒక ప్రధానిగా పనిచేసిన వ్యక్తి అంతటి ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొన్నారంటేనే అది ఆయన నిస్వార్థతకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.ప్రతిభావంతుడు, మైనార్టీలో ఉన్న ప్రభుత్వాన్ని గట్టెక్కించిన ధీశాలి అయిన పీవీ అనేక అవమానాలను చవి చూశారు. రాజకీయాలలో మునిగితేలుతూనే కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు రచించిన "వేయిపడగలు" అనే బృహన్నవలను హిందీ భాషలోకి "సహస్రఫణ్" పేరుతో అనుసృజించారు.

అందరూ వేయి పడగలు నవలకు పి.వి. గారు చేసింది అనువాదం అనుకుంటారు కానీ అది అనుసృజన అని, స్వయంగా విశ్వనాథ సత్య నారాయణ గారే పేర్కొన్నారు. "వేయి పడగలు" నవల అనేక పాత్రలు సన్నివేశాలతో ఒక ఇతిహాసం వలె ఉంటుందంటే అతిశయోక్తి కాదు, తెలంగాణ బిడ్డ, దక్షిణాది నుంచి తొలిసారి ప్రధాని పదవికి ఎన్నికైన రాజనీతిజ్ఞుడు, నూతన ఆర్థికసంస్కరణల సారథి, అరుదైన దౌత్యనీతికోవిదులు, బహుభాషావేత్త, దేశప్రగతికి ఉజ్వలమైన దారులు నిర్మించిన మహెూన్నత దార్శనికుడు, భారత రాజకీయాలలో మేరునగధీరుడు, అసాధారణ ప్రజ్ఞాశాలి శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు కీర్తి 'భారత రత్న' పురస్కారంతో నింగినంటింది.గొప్ప ఆర్థికవేత్తగా, రాజకీయ దురంధరుడిగా, తెలంగాణ ముద్దుబిడ్డగా పీవీ నరసింహారావు కీర్తి ఎప్పుడూ ఈ గడ్డలో చిరస్మరణీయం.

# యాదవులను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

- యాదవ ఆత్మగౌరవ ర్యాలీ



**మోమిన్‌పేట, జూన్ 28 (జనం సాక్షి) :** యాదవ కులస్తులైన ముకుట్‌మని యాదవ్, సంత్ సింగ్ యాదవ్ అనే ఇద్దరిని ఉత్తరప్రదేశ్ ఇటావా జిల్లాలోని దాదాపూర్ గ్రామ బ్రాహ్మణులు తీవ్రంగా హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, నేటివ్ ఇండియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం మోమినిపేట మండలంలోని యాదవులతో మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, మాజీ సర్పంచ్ మానేయ యాదవుల ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారుల చేత డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీతో పాత బస్టాండ్ వరకు యాదవులను అవమాన పరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీరయ్య యాదవ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో యాదవులు అధిక సంఖ్యలో ఉన్నా కూడా బ్రాహ్మణ వర్గాలు యాదవుల మీద దాడులకు పాల్పడడం ధర్మం మీద దాడి చేయడం అన్నారు. బ్రాహ్మణులారా యాదవులను జాగ్రత్తగా అర్థం చేసుకొని గమనించండి యాదవులు చరిత్రహీనులు కారు చరిత్ర సృష్టిస్తారు. సనాతన హిందూ ధర్మం భ్రష్టు పట్టేందుకు బ్రాహ్మణులే కారణ మన్నారు. యాదవులు, భాగవత పురాణం ఆలపిస్తూ ప్రజలకు వివరించడం నేరమా అని ఆయన బ్రాహ్మణ కులాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి హిందూపైన ఉందన్నారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని అగ్రవర్ణా బ్రాహ్మణుల దుర్మార్గపు పనిని సామాజిక వర్గంతో పాటు ,హిందూ సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు బ్రాహ్మణుల కంటే మొదటి పూజారు లు యాదవులే అన్నారు అనంతరం ఆయన యాదవుల చేత కానుంచి మేము మా కులదేవతలైన, మల్లన్న స్వామి, బీరప్ప స్వామి ఎల్లమ్మ తల్లి, మైసమ్మ తల్లి వంటి దేవతలను పూజిస్తూ, ఇకనుంచి మేము ఎలాంటి శుభకార్యాలైన తప్ప బ్రాహ్మణులను పిలవమని ప్రతిజ్ఞ చేయించారు. మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, మానయ్య యాదవులు మాట్లాడుతూ ఇప్పటికైనా యాదవులు చైతన్యవంతులై ఇలాంటి అనాగరిక చర్యలు ఎవరు చేసిన సహించే ప్రసక్తి లేదన్నారు. ఇలాంటి సంఘటనకు బాధ్యులైన వారిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్, బీసీ నాయకులు సాయిలు యాదవ్, మాజీ సర్పంచులు రాజశేఖర్ మాజీ ఎంపిటిసి చంద్రయ్య పెద్ద గొల్ల మల్లయ్య,అంజయ్య, ఆంజనేయులు, కంది శీను, మల్లయ్య ఎంకేపల్లి, రాజయ్య,మానయ్య సెంట్రింగ్, అంజయ్య, బిచ్చయ్య, శ్రీనివాస్, ప్రదీప్ యాదవ్ నాగన్న మల్లేష్ యాదవ్, అంజి, పాండు యాదవ్ పాపయ్య,ఆయా గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులు, యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పెద్దపీట

- కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్‌నగర్, జూన్ 28 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ లోని సెంట్రల్ బ్యాంక్ కాలనీ, సహారా రెండవ గేట్ రోడ్డు, జడ్జస్ కాలనీ ఫేస్-1 (మరాఠీ బస్తీ) ప్రాంతంలో 10.00 లక్షల రూపాయ వ్యయంతో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలన్నారు. స్థానికుల అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజల అవసరాలకే ప్రాధాన్యతనిస్తూ డివిజన్ అభివృద్ధికి రాజీ పడకుండా అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీశైలం యాదవ్, యాదయ్య, షణ్ముఖ చారి, భాస్కర్, బిక్షపతి, సుకుమార్, సాగర్, ఊర్మిళ, కృష్ణ, రమేష్, వాసు, బిజెపి నాయకులు దామోదర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సరైన మార్గాన్ని ఎంచుకోవాలి



**మల్దకల్, జూన్ 28 (జనంసాక్షి) :** విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు సరైన మార్గాన్ని ఎంచుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మల్దకల్ మండలం ఎల్కూరులోని జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ విద్యను అభ్యసించడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. 10 వ తరగతి తెలుగు,ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్, మోటివేషనల్ క్లాస్ లను నిర్వహించారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులు తీసుకుని నిర్ణయం వారి భవిష్యత్ ను ప్రభావితం చేస్తుందని తొందరపడకుండా ఆలోచించి సరైన మార్గం ఎంచుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ ఏ సబ్జెక్టును ఎంతసేపు చదవాలో ఒక పఠన ప్రణాళికరూపొందించుకోవాలని, ప్రతికూల ఆలోచనలకు తావు ఇవ్వకుండా నేను చేయలేను అనే భావనను దూరం చేయాలని చెప్పారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి లక్ష్యాన్ని సాధించేందుకు కెరీర్ గైడెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.

## రైతులు అధిక ఆదాయం ఉన్న పంటల సాగుపై దృష్టిపెట్టాలి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**చేవెళ్ల, జూన్ 28 (జనంసాక్షి) :** రైతులు అధిక ఆదాయం ఉన్న పంటల సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచించారు. చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లిలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు మరియు రైతు చింపుల సత్యనారాయణ రెడ్డి ఏర్పాటు చేసిన ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ తోటను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ ద్వారా నేడు రైతులకు అనేక రకాల లాభాలు చేకూరుతున్నాయని, రైతులు వైవిధ్యమైనటువంటి ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని కోరారు. రైతులు అధిక ఆదాయం ఉన్న పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. రంగారెడ్డి జిల్లాలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతులందరికీ రాయితీపై విందు సేద్యం పరికరాలు అందజేస్తామని వెల్లడించారు. అయిల్ ఫామ్ పంట వేయడం వల్ల నెలలో రెండు సార్లు అమ్ముకోవచ్చు అన్నారు. 9 రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా కింద అన్నదాతల ఖాతాల్లో జమ చేసిన ఘనత తమకే పార్టీకే దక్కుతుందని తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ రిఫైనరీ పరిశ్రమలు ఏర్పాటుపై దృష్టి సారించామన్నారు. రంగారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్ ప్లాంట్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఈ ఒకేరోజు 557 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ చెట్లు నాటుతున్నట్లు వెల్లడించారు. జంట నగరాల ప్రజల అవసరాలకు అవసరమైన కూరగాయలను రంగారెడ్డి జిల్లాలోని పండించాలని కోరారు. అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటి, రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, షాబాద్ దర్శన్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కాలే శ్రీకాంత్, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు రావులపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, మర్పల్లి కృష్ణా రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, నర్సింలు, రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు జనార్ధన్, గణపురం నరేందర్, మండల కార్యదర్శి ఎర్రగోపాల్ యాదవ్, మండల వ్యవసాయ అధికారులు, ఆర్టీసీ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



**కాప్రా, జూన్ 28 (జనంసాక్షి) :** చర్లపల్లి డివిజన్‌లో దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి శనివారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని కుషాయిగూడలో వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న అర ఎకరం స్థలంలో కళ్యాణ మండపం దేవాదాయ సంబందించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలి, ఆలయం పరిసరాల అభివృద్ధికి చేపట్టాలి. పెద్ద చర్లపల్లిలో రామాలయం కోసం షెడ్ నిర్మాణం, చిన్న చర్లపల్లి మహంకాళి అమ్మవారి ఆలయం పరిసరాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలని, కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే ఆలయాలకు అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి అత్యుత్తమంగా జరుగుతోందని, ప్రజల భక్తి, విశ్వాసానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## నాటి ఎమర్జెన్సీ..చీకటి రోజులు..




**కుత్బుల్లాపూర్, జూన్ 28 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని ఎస్‌విజి గ్రాండ్‌లో రాజ్యాంగాన్ని అవమానిస్తూ ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాల సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోషా మహల్ మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చీకటి రోజులు అలుముకున్నాయన్నారు. ముఖ్యంగా స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 50 సంవత్సరాల క్రితం విధించిన ఎమర్జెన్సీ దేశ చరిత్రలో దుర్దినంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి,బిజెపి నాయకులు రావుల శేషగిరి, శేఖర్ యాదవ్, మేడ్చల్ అర్బన్ జిల్లా కోఆర్డినేటర్ జి పద్మ ప్రసాద్ ,బాచుపల్లి బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు, నరేంద్ర చౌదరి, బిక్షపతి యాదవ్ కళ్యాణ్ చక్రవర్తి సీనియర్ బిజెపి నాయకులు, అభిమానులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం



**శామీర్‌పేట్, జూన్ 28 (జనంసాక్షి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు ప్రజల వద్దకే ప్రజా పాలనలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సహకారంతో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉద్దమరి గ్రామానికి చెందిన ముక్కెర్ల శేఖర్ యాదవ్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన యాభై అయిదు వేల రూపాయల చెక్కును అతని ఇంటి వద్దకే వెళ్లి అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్, పెద్దిరెడ్డి, వెంకట్ రెడ్డి, నోముల ప్రభాకర్ రెడ్డి పశుపతి శ్రవణ్ కుమార్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తునికి వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, సామల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- మంచాల మండలంలో రూ 1.71.50 కోట్లతో పలుఅభివృద్ధి పనులు ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, జూన్ 28 (జనం సాక్షి) :** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని వాటిని అభివృద్ధి పరచడమే ప్రభుత్వం ధ్యేయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలంలోని నోముల, మంచాల, ఎల్లమ్మతండా, సత్తితండా, ఆంబోత్ తండా, లోయపల్లి, గ్రామాల్లో పర్యటించిన ఆయన రూ. 1.71.50 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి అధిక నిధులు కేటాయిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తోందన్నారు. గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధిపథంలో నడుస్తాయన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గున మోని జయమ్మమల్లేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, వింజమూరి ప్రేమాకర్ రెడ్డి, ఎడమ నరేందర్ రెడ్డి, పల్లాటి జయానందం, మిద్దె శ్రీనివాస్ గౌడ్, మోతీరామ్ నాయక్, కావలి శ్రీనివాస్, పెర్క మూర్తి, , ధనంజయ్య, కారింగు జంగయ్య గౌడ్, ఎర్పుల రాజు, కావలి బుగ్గరాములు, మాదగోని జంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, హరిలాల్ నాయక్ , ఎంపీడీవో బాలశంకర్, తాసిల్దార్ ప్రసాద్ , ఎంపీ ఓ ఉమారాణి, పంచాయతీ రాజ్ ఏఈ అబ్బాస్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక ఎలక్షన్ నిర్వహించాలి



**జిల్లేడ్ చౌదరిగుడా, జూన్ 28 (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కలిపించిన తర్వాతే స్థానిక ఎలక్షన్ నిర్వించాలని బీసీసేన నాయకులు శపతం చేశారు. శనివారంరోజు జాతీయ బీసీసేన సంఘము అధ్యక్షుడు ఆర్, కృష్ణయ్య రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 90 బీసీ కుల సంఘాలు 30 బీసీ కొర్ కమిటీలు హాజరయ్యారు హైదరాబాద్ అశోక్ హెూటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడు 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రకటిచాలని తెలిపారు లేకుంటే ప్రభుత్వాన్ని పడకొడుతామని అన్నారు. రిజర్వేషన్ కలిపించకుండా స్థానిక ఎలక్షన్ జరుపుతే బైకట్ చేస్తామని అన్నారు. జాతీయ బీసీసేన అధ్యక్షుడు బార్క్ కృష్ణ ఆధ్వర్యంలో షాదనగర్ బీసీ సేన నాయకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా చౌదరిగుడా బీసీసేన అధ్యక్షురాలు మాట్లాడుతూ, బీసీసేన ను ప్రతి గ్రామానికి తీస్కెలము మహిళ కమిటీలు వేసి చాకలి ఐలమ్మల బీసీ మహిళలు తయారైనరని పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించకపోతే ప్రాణాలు సైతం తెగిస్తామని జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య.ముందే శపతం చేశారు. ఈకార్యక్రమంలో షాద్ నగర్ బీసీసేన అధ్యక్షులు కత్తిశేకరప్ప.మండల అధ్యక్షులు మహిళలు.పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

- పట్నం మహేందర్ రెడ్డి, మధు యాష్కీ గౌడ్



**హయత్‌నగర్, జూన్ 28 (జనం సాక్షి) :** హయత్‌నగర్‌లోని చెన్నాగొని స్వామి ఫంక్షన్ హాల్ లో రేవంతన్న భరోసా పథకంలో భాగంగా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ లు హాజరైనారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలాగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం సంక్షేమాన్ని ఆపటం లేదని, పేద మహిళలకు వ్యక్తిగతం గా ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఇలాంటి కుట్టు మిషన్ల పంపిణీ చేపడుతుందని వారు పేర్కొన్నారు. మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ మహిళలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఆర్థికంగా ఎదిగేందుకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుతో, పెట్రోల్ బంకులు, మహిళా క్యాంటీన్లు తదితర స్వయం ఉపాధి ఏర్పాటు చేయిస్తుందని వారు అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించి స్వయం ఉపాధి కల్పించడం, చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగం అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. వివిధ కంపెనీలకు సంబంధించి సిఎస్ఆర్ ఫండ్ ద్వారా ఉపాధి కల్పన కోసం స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను చేపడతామని వారు తెలియజేశారు. సన్నబియ్యం పంపిణీ, సీఎం రిలీఫ్ ఫండ్, విద్యార్థుల చదువు లకు ప్రభుత్వ గురుకులాలు తదితర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు వివరించారు. విదేశాలలో చదువుకునేందుకు ప్రభుత్వం ద్వారా ఓవర్సీస్ స్కాలర్షిప్ అందిస్తూ, ప్రభుత్వం పేద వర్గాల విద్యకు సహకరిస్తు, ప్రోత్సహిస్తుందని వారు పేర్కొన్నారు. పేద వర్గాల అభివృద్ధి, అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అన్ని వర్గాల సమైక్య జీవన విధానం హైదరాబాద్ కు సొంతమని వారు అన్నారు. 207 మంది లబ్ధిదారులకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు వజ్ర ప్రకాష్ గౌడ్, లక్ష్మీ ప్రసన్న, టిపిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, ధారాసింగ్, శ్రీ పాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్ , మకుటం సదాశివుడు, కుట్ల నరసింహ యాదవ్, మంజులా రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, శశిధర్ రెడ్డి, బండా సురేందర్ రెడ్డి, పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, కంచర్ల కవిత, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, షేక్ షాకీర్, రిజ్వాన్, సల్మాన్, మక్సూద్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 జూన్ 2025

# వరుణ దేవా... కరుణించవా..!

- ఊరిస్తూ... ఉసూరుమనిపిస్తూ...
- పలకరించని తొలకరి జల్లులు..
- నేలరాలని చినుకమ్మ..చిన్నబోయిన రైతన్న
- ఆకాశం వైపు రైతుల ఎదురుచూపు
- రుతుపవనాలు ముందే పలకరించినా కానరాని ఫలితం
- 20 రోజులు గడుస్తున్న జిల్లాలో చినుకు కరువు
- వాడిపోతున్న పత్తి మొక్కలు

**మబ్బులు కమ్ముకుంటున్నాయి. చిరుజల్లులు ఊరిస్తున్నాయి. హమ్మయ్యా.. వేసవి కాలం వెళ్లిపోతోంది అనుకున్నారు. కానీ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. చినుకు నేలకు జారడం లేదు. వాతావరణంలో వేడి తగ్గలేదు. ఏరువాక మొద లైనా వర్షాలు కురియకపోవడంతో అదును దాటు తుందనే ఆందోళనలో రైతులు ఉన్నారు. సాధారణంగా జూన్ మొదటివారంలో వర్షం కురియాలి. అక్కడక్కడ అడపాదడపా వర్షాలు కురుస్తున్న సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా తొలకరి జల్లులు పలకరించకపోవడంతో విత్తుకునేందుకు వీలుగా నేలకు పదును చేయడం లేదు. జూన్‌లో విత్తనాలు విత్తుకోవడం పూర్తయితే జూలైలో కురిసే వర్షాలతో మొలక బాగా వచ్చే వీలుంది.**

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 28 (జనంసాక్షి)**

వర్షాకాలం ప్రారంభమై 20 రోజులు గడిచినప్పటికీ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వర్షాల జాడ కనిపించడం లేదు దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆకాశం వైపు చూస్తున్నారు.

వరుణదేవుడి కరుణం కోసం..

వరుణదేవుడి కరుణం కోసం అన్నదాతలు ఆశగా ఎదురు




చూస్తున్నారు.. ముందస్తుగా కురిసిన తొలకరి జల్లులకు దుక్కులు దున్ని పత్తి, వరి నార్లు పోయడంతో పాటు పలు రకాల పంటలు వేశారు. ఈనెల మొదటి వారం నుంచే కొంతమంది రైతులు విత్తనాలు విత్తగా అప్పటి నుంచి వరుణుడి జాడే లేదు. మబ్బులు ముఖం చాటేశాయి. అన్నదాతలు ఆకాశం వైపు చూసే పరిస్థితి వచ్చింది. మరో వారం రోజుల వరకు చినుకు పడకపోతే ఇప్పటివరకు వేసిన విత్తనాలు మట్టిలో కలిసిపోతాయి. వేల రూపాయల పెట్టుబడి వృథా అవుతాయి. దీంతో రైతులు దిగాలు చెందుతూ దేవుడిపైనే భారం వేశారు. మృగశిర కార్తె చివరకు వచ్చినా రుతుపవనాలు మచ్చుకు కనిపించడంలేదు. వర్షాలు కురియడం ఆలస్యమైతే ఆ ప్రభావం ఖరీఫ్ దిగుబడుల పైనా, ఆపై రబీ సాగుపైనా తీవ్ర ప్రభావాన్ని చూపే పరిస్థితి ఉంటుంది.

**జిల్లాలో 8,04,512 లక్షల ఎకరాల్లో పంటలు..**

జిల్లాలో వానాకాలం పంటల సాగుకు సంబంధించిన ప్రణాళికలను వ్యవసా యశాఖ రూపొందించింది. గత సంవత్సర వర్షాకాలం తో పోలిస్తే ఈ వానాకాలం కాస్తా సాగు విస్తీర్ణం పెరిగింది. గడిచిన వానాకాలం సీజన్ లో 7.40 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఈ వానాకాలం సీజన్లో 8,04,512 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయని అంచనా వేశారు. దీంట్లో 3లక్షల 87,539 వేల ఎకరాల్లో పత్తిపంట సాగవుతుందని, 1,65,173 లక్షల ఎకరాల్లో వరిపంట, 4 వేల ఐదు వందల ఎకరాల్లో మొక్క జొన్న, 79,163 వేల ఎకరాల్లో సోయాబిన్, 84,821 వేల ఎకరాల్లో కంది, 7,987 వేల ఎకరాల్లో మినుములు, 14,826 వేల ఎకరాల్లో పెసర్లు, 20వేల ఐదు వందల ఎకరాల్లో చెరుకు, 18వేల ఐదు వందల ఎకరాల్లో కూరగాయల పంటల సాగ వుతాయని అంచనా వేశారు.

**ఎండిపోతున్న పత్తి మొలకలు**



పత్తి విత్తనాలు వేసి 20 రోజులు కావస్తున్న వర్షం కురవకపోవడంతో సాగుచేసిన పత్తిచేను ఎండి పోతుంది. ఏమిచేయాలో తెలియటం లేదు.. పంటను చూస్తే బాధేస్తోంది. కాలం ఇలాగే ఉంటే పంటలు వండే పరిస్థితులులేవు. అప్పులు ఎలా తీర్చాలోనని ఆందోళనగా ఉంది. రెండు ఎకరాల పొలంలో ఇప్పటి వరకు రూ. 30 వేలు పెట్టుబడి పెట్టాను. వానలు లేక పత్తి మొలకలు ఎండిపోతున్నాయి. దేవుడు కరుణిస్తే కొంతవరకైనా గండం నుంచి గట్టెక్కుతా. వర్షాలు కురిస్తే పంటలు చేతికి వచ్చి అప్పులుతీరే మార్గముంటుంది.

**మన్నే దర్శనం, రైతు తొగర్‌పల్లి**

**రూ. 1.20 వేల పెట్టుబడి**



నేను ఆరు ఎకరాల విస్తీ ర్ణంలో పత్తి పంటలను సాగుచేశాను.రూ. 1,20 వేలు పెట్టుబడి పెట్టాను. వర్షాలు కురవరపోవ డంతో మొదట నాటిన విత్తనాలు మొలకెత్తినప్పటికీ వర్షాలు పడకపోవడంతో మొక్కలు వాడిపోయాయి. మరో రెండు మూడు రోజులు వర్షాలు పడకపోతే పత్తి మొక్కలు పూర్తిగా వాడి పోయే అవకాశం ఉంది.ఇప్పటికే రూ.1.20 వేలు పెట్టుబడి పెట్ట పంట చేతికి వస్తుందనే నమ్మకంకల గడంలేదు. అప్పులు ఎలా తీర్చాలో అర్థమవడంలేదు. రాత్రి వేళల్లో నిద్రపట్టడం లేదు.

**రవి, రైతు , నారాయణఖేడ్**

## ప్రమాదకర విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు

- "జనంసాక్షి" కథనానికి స్పందన..!
- పక్షం రోజుల అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



**న్యాల్‌కల్, జూన్ 28 (జనం సాక్షి) :** పక్షం రోజుల క్రితం కురిసిన వర్షానికి అతి భారీ ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులు తోడవడంతో విద్యుత్ స్తంభం, విద్యుత్తు తీగలు ట్రాన్స్ ఫార్మర్ పై పడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విషయమై.."పొంచి ఉన్న ప్రమాదం".."ప్రమాదమని తెలిసిన పట్టించుకోరా"..? "విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతుల భయాందోళనలు".. జూన్ 27న, శనివారం ప్రచురించిన "జనం సాక్షి" కథనానికి మండల విద్యుత్ అధికారి అర్జున్ స్పందించారు. వెను వెంటనే శనివారం ఉదయం విద్యుత్ సిబ్బంది కార్తీక్, రాజు, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సిబ్బందితో కలిసి.. మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులో పెను ప్రమాదకరంగా మారిన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్తు స్తంభం, తీగలను పరిశీలించారు. మండల విద్యుత్ అధికారి పర్యవేక్షణలో.. సిబ్బంది, కార్మికులు ఓ జేసీబీ యంత్రంతో విరిగిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి మరో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సరిచేసి మరమ్మత్తులు చేశారు. పక్షం రోజులకు పైగా నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను తిరిగి పునరుద్ధరించారు. విద్యుత్ సరఫరా తిరిగి ప్రారంభం కావడంతో ట్రాన్స్ ఫార్మర్ పరిధిలోని రైతులకు ప్రయోజనం కలగడంతో పదుల సంఖ్యలో పత్తి, చెరకు పంటలకు బోరు బావులు, తుంపర, డ్రిప్పు ద్వారా పంటలకు నీరు అందించేందుకు సౌకర్యకరంగా మారడంతో సమీప రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజులకు పైగా వర్షాలు లేకపోవడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ట్రాన్స్ ఫార్మర్ పరిధిలోని రైతులు తీవ్ర ఆందోళనకు గురి అయ్యారు. ఎట్టకేలకు మరమ్మత్తులు చేపట్టి విద్యుత్తును పునరుద్ధరించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మద్యం దుకాణాలకు జరిమానా విధించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్
- మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వ ప్రతిష్ట చర్యలు
- నర్సాపూర్ మున్సిపల్ వార్డుల్లో పర్యటించిన కలెక్టర్



**నర్సాపూర్, జూన్ 28 (జనం సాక్షి) :** మద్యం దుకాణాల ముందు చెత్తను విచ్చలవిడిగా వేయడంతో ఆగ్రహించిన కలెక్టర్ మద్యం దుకాణదారులకు రూ.5000 చొప్పున జరిమానా విధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పారిశుధ్యం, ప్రజారోగ్యం, మున్సిపాలిటీ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు.

శనివారం ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ మున్సిపాలిటీలో వివిధ వార్డులలో సంబంధిత మున్సిపల్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. వార్డులలో సమస్యలు, ప్రజారోగ్య పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని వార్డుల్లో పర్యటిస్తూ శానిటేషన్ సిబ్బందికి, మున్సిపల్ అధికారులకు, పట్టణ ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతలో మున్సిపల్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటింటికి చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి అందించాలని, వివిధ షాపుల యజమానులు, మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న స్థలాల్లో చెత్త వేయరాదని తప్పనిసరిగా మున్సిపల్ సిబ్బందికే అందించాలన్నారు.

ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా నర్సాపూర్ మున్సిపాలిటీ తీర్చిదిద్దే విధంగా ప్రజలు, అధికారులు భాగస్వాములై ప్లాస్టిక్ నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ అనేది వైన్ షాపులు నుండే ప్రారంభం కావాలన్నారు వార్డులలో ఉన్న సమస్యలను చేపట్టవలసిన కార్యచరణ పై ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తద్వారా నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మహేష్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలి

- తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 28 (జనం సాక్షి) :** జిల్లాలో తాగునీటి సమస్యలు లేకుండా, అన్ని ఆవాస ప్రాంతాలకు తాగునీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో నీటిపారుదలశాఖ, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మంజీరా బ్యారేజీ, సింగూర్ ప్రాజెక్టు నుండి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కు సరఫరా అవుతున్న తాగునీటి వివరాలను, మంజీరా బ్యారేజ్ పరిస్థితి, నారింజ వాగు, సింగూర్ పరివాహక ప్రాంతం, వివరాలు, నూతనంగా చేపట్టిన చెరువుల కుంటల నిర్మాణం పనుల పురోగతి, తాగునీటి సరఫరాల పై నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్. అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బ్యారేజీల నీటిమట్టాలు ఎంత ఉన్నాయి, నీటి సరఫరా కొనసాగే పరిస్థితి, మిషన్ భగీరథ, నీరు సరఫరా అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ ,నీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని జరాసంఘం, న్యాల్కల్ మండలాలలో అసంపూర్తిగా ఉన్న మిషన్ భగీరథ పనులు వెంటనే పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని గురుకుల సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలు అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు సరఫరాయి మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని లీకేజీలకు అవసరమైన మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రజలకు అన్ని ఆవాస ప్రాంతాలకు మిషన్ భగీరథ కుళాయిల ద్వారా నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పట్టణాలలో, గ్రామాలలో వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా



అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టారు. మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధులు వల్ల కలిగే సమస్యలను ప్రజలకు వివరించి అవసరమైన జాగ్రత్త చర్యలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మిషన్ భగీరథ డిఈ రఘువీర్, ఏఏ పాషా, ఈఈ పబ్లిక్ హెల్త్ కృష్ణ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి

- దాతల సహాయంతో రాత పుస్తకాలు అందజేత
- మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్

**షాబాద్, జూన్ 28 (జనం సాక్షి) :** ప్రభుత్వ బడుల బలోపేతానికి ప్రతి ఒక్కరి కృషి అవసరం అని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మాచన్పల్లి ప్రాథమిక పాఠశాలలలో మొదటి తరగతిలో చేరిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అలాగే ఐతాబాద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతో కలిసి మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రుల పైన చదువు భారం పడకుండా ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫార్మ్, పాఠ్యపుస్తకాలు అందిస్తుందని అన్నారు. విద్యార్థుల ప్రోత్సాహం కోసం దాతలు పట్లోళ్ల రాంరెడ్డి రాత పుస్తకాలు, స్టేషనరీ, అలాగే ఆచిని మల్లేష్ దేశ నాయకుల చిత్రపటాలను, రాజేందర్ ఎలక్ట్రికల్ ఫ్యాన్ అందించడం జరిగింది అని తెలిపారు. విద్యార్థుల చదువుకు సహకరిస్తున్న దాతలను మండల విద్యాధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ఉపాధ్యాయులు రవి, రామి నాయుడు, మనీలా, పీసీసీ కార్యదర్శి రామ్ రెడ్డి, ఏ ఏ పీసీ చైర్మన్ సుమతమ్మ, గ్రామస్తులు చెన్నయ్య, రామస్వామి, పందు గౌడ్, నరసింహులు, శివ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలన అవినీతి ఆటవిక రాజ్యం

- తెలంగాణ సంపద ఎటు వెళ్ళింది
- పేదల బతుకులు ఏం మారాయి
- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**శివ్వంపేట, జూన్ 28 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ ఆగమైందని, అవినీతి, అరాచకం, ఆటవిక రాజ్యంగా పెట్రేగిపోయిందని, పేదల్లో ఎటువంటి మార్పు రాలేదని, బడుగుల బతుకులు అస్తవ్యస్తంగా మారాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నవాబుపేట తో పాటుగా మండల కేంద్రమైన శివ్వంపేట లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి భూమి పూజ చేస్తూ, ఇండ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి రాజిరెడ్డి శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడుతూ అస్తవ్యస్త టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఏ విధంగా ఆగమైందో ప్రస్తుతం కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది కల్వకుంట్ల కుటుంబమన్నారు. ఇంటికొక ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్‌రూమ్‌లు వచ్చాయా, దళితుడినే



ముఖ్యమంత్రి చేస్తామన్నారు పేదోడి ఇంటికి, ఏ విధంగా ఎన్ని నిధులు వచ్చాయి.

దోచుకుతిన్న సొమ్ముతో ఐదు సంవత్సరాల ఒకసారి మాత్రమే వచ్చే ఎన్నికల్లో ఓట్లను కొనుగోలు చేశారు, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు 6 వేల చొప్పున పంపిణీ చేశారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలన లో 8 లక్షల కోట్ల అప్పు చేశారు, ఈ అప్పులతో తెలంగాణ ఆగమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీలను తీసుకువచ్చామన్నారు. ఐదు లక్షల ఆరోగ్యశ్రీని 10 లక్షల పెంచామని రాజిరెడ్డి గుర్తు చేశారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం, 500 కే గ్యాస్ సిలిండర్, పేదలకు సన్న బియ్యం పంపిణీ, సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థుల కోసం డైట్ చార్జీలు పెంచి వారికి నాణ్యమైన పౌష్టికాహారం, డ్రెస్సులు, పుస్తకాలు అందజేస్తున్నాం, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తాం, భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి గ్రామాలలో రెవెన్యూ ఏర్పాటు చేసి, భూ సమస్యలన్నిటినీ పరిష్కరిస్తున్నామన్నారు. శివంపేటతో పాటు గిరిజన తండాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. అలాగే విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం టీచర్ల నిష్పత్తిని సరిగ్గా పాటిస్తూ, అన్ని పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సొసైటీ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల ముఖ్య నాయకులు పులి మామిడి నవీన్ గుప్తా, మాధవరెడ్డి, పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కమల పూల్ సింగ్, నాయకులు లక్ష్మీ కాంతారావు, సయ్యద్ దావూద్, మురళి మనోహర్ రెడ్డి, నరసింహారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వారాల గణేష్, కాముని శ్రీనివాస్, పుట్ట మహేందర్, సుధీర్ రెడ్డి, ప్రభులింగం లతోపాటు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 28 (జనం సాక్షి) :** క్రీడలతో సంపూ ర్ణ ఆరోగ్యం కలుగు తుందని నారాయణపేట ఆర్డీవో రాం చందర్ అన్నారు. హనుమకొండ లో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల కొరకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ట్రయా థ్లాన్ పోటీలు శనివారంస్థానిక మినీ స్టేడియంలో నిర్వహిం చారు. ఈ పోటీలను ఆర్డీవో రామచందర్ నాయక్ జెండా ఊపి పరుగును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ క్రీడలలో పాల్గొన డం వలన ఆరోగ్యంగా ఉంటా రని తెలిపారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఇందులో ఎంపి కైన క్రీడాకారులు వచ్చే నెల 6న హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రన్నింగ్ పోటీలలో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ నర్సింలు, ఖేలో ఇండి యా కోచ్ హారిక, పీడీలు బీరప్ప, గణేష్, అవంతి ,వెంకటే ష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలో
# సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక

- రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి పరిశీలించిన డాక్టర్ సంగీత సత్యనారాయణ



**నర్సంపేట, జూన్ 28 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించ నున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి, నర్సంపేట, జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శనివారం నర్సంపేట మెడికల్ కళాశాలలో వరంగల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పిన్సిపాల్, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్తో ఆస్పత్రి వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నర్సంపేట మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ డాక్టర్ మోహనదాస్‌ను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సంపేట లో ఉన్న ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లా కలెక్టర్, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ఇతర సేవల గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. కిషన్ , వైస్ పిన్సిపాల్ డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ శ్రీదేవి , పలు విభాగాల అదిపథులు, బోధన, బోధనేతర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

- జిల్లా యువజన క్రీడాధికారి హనుమంతరెడ్డి

**మంచిర్యాల ప్రతినిధి జూన్ 28 (జనంసాక్షి) :** ప్రభుత్వ క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కొరకు రాష్ట్రస్థాయి ఎంపికల నిమిత్తం ప్రభుత్వ క్రీడా పాఠశాల హకీంపేట వద్ద నిర్వహించే పోటీలకు జిల్లా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా యువజన క్రీడా అధికారి హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల జిల్లా నుండి ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలతో ఈ నెల 30వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల లోపు హకీంపేట క్రీడా పాఠశాలలో హాజరుకావాలని తెలిపారు. జిల్లాలోని జన్నారం మండలానికి చెందిన బోర్లకుంట విష్ణు తేజ, దవుల తన్విత్, వి. అభ్యాస్, జె. రిషి వర్ధన్, అట్టెం శాన్విత శ్రీ, బోర్లకుంట మహిత, బండారి శృతిక, మందమర్రి మండలానికి చెందిన మాయ శ్రీయాన్, మిట్టకొల హన్షిత్, చిత్తారి అక్షయ, వేమనపల్లి మండలానికి చెందిన జి. అంజన్న, జి. నిహారిక, కె. శ్రీజ, ఎం. వర్షిని, బెల్లంపల్లి మండలానికి చెందిన కొట్ల హర్షిత్ సాయి, అర్సం చిన్మయి చిత్రిక, మంచిర్యాల మండలానికి చెందిన షేక్ నయీమ్, దండే శ్రీయాన్సీ, కాసిపేట మండలానికి చెందిన మేడ సహర్షవర్ధన్, కన్నెపల్లి మండలానికి చెందిన జాడీ అక్షర లు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు సకాలంలో హాజరు కావాలని, వివరాలకు 9963539234 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

## దేవస్థానం భూములను కబ్జా చేస్తే విడిచి పెట్టబోం

- వరంగల్ దేవదాయ శాఖ ఎమ్మార్వో ఎం సునీత



**భీమదేవరపల్లి, జూన్ 28(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో శనివారం కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం పరిధిలోని భూములను దేవదాయ శాఖ ఎమ్మార్వో ఎం సునీత పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంకు సంబంధించిన భూములు కబ్జా అవుతున్నాయని సమాచారం మేరకు ఈ దేవస్థానానికి వచ్చామని అన్నారు. ఎనిమిది ఎకరాల భూముల పై ఇతరులు కబ్జాలో ఉన్నారని అమె అన్నారు. ఈ భూములను అక్రమంగా సాగు చేసుకుంటున్నారని విషయం తమ దృష్టికి వచ్చిందని, దీనితోపాటు దేవాలయ ప్రాంగణంలో ఒక ప్రైవేటు స్కూల్ యాజమాన్యం అక్రమంగా కబ్జా చేశారని కొంత భూమి ఇతరుల పేర్ల మీద ఉన్నవి కానీ భూమి మన ఆధీనంలో ఉన్నట్లు తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులో పేరు మార్పిడి కొరకు దరఖాస్తు ఇచ్చినట్లు దేవస్థానం కార్య నిర్వాహన అధికారి పి. కిషన్ రావు తెలిపారు. దేవస్థానం భూములను త్వరలో ఎంజాయ్ మెంట్ సర్వే గురించి కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు స్థానిక మండల తాహశీల్దార్‌తో దేవస్థానం భూముల గురించి సర్వే నిర్వహించాలని మాట్లాడినట్లు తెలిపారు. కొత్తకొండ దేవస్థానం భూములను ఎవరు కబ్జా చేసిన వారిని విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. తాహశీల్దార్ వెంట దేవస్థానం ఈవో పి. కిషన్ రావు, జూనియర్ అసిస్టెంట్ రవీందర్, అటెండర్లు రాజు, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మహేశ్వర్‌రెడ్డి భూమిపూజ



**నిర్మల్ బ్యూరో, జూన్ 28 (జనంసాక్షి) :** నిర్మల్ పట్టణంలోని జాతీయ రహదారి నుండి మున్నూరుకాపు మిత్ర మండలి వరకు రూ. 30 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. అనంతరం విశ్వకర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కందుల సాగుతో రైతుకు ఆర్థిక భరోసా

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**పాలకుర్తి, జూన్ 28 (జనంసాక్షి) :** చిరుధాన్యాల పంటల సాగును పెంచేందుకే ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు కందులను పంపిణీ చేస్తోందని, దీంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో జాతీయ ఆహార భద్రత మిషన్ కింద రైతు వేదికలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల రైతులకు సబ్సిడీపై కందుల విత్తనాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ముఖ్యంగా రైతు భరోసా, రైతు రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని రైతు అభివృద్ధి పథకాలు ఒక్క తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ మూడు మండలాల్లో 16 క్వింటాళ్ల కందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక్క పాలకుర్తి మండంలోనే 6 క్వింటాళ్ల కందులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. వరి పంటతో పాటు చిరుధాన్యాలను కూడా రైతులు సాగు చేస్తే సబ్సిడీపై ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ ఏడాది జిల్లాలో పప్పు దినుసుల సాగును పెంచేందుకు ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుం దని అన్నారు. ఏడాదికి రెండు కార్లు వరిపంట సాగు చేయడమే కాకుండా, రైతులు ప్రత్యామ్నా య పంటలు, కందులు, పెసర వంటి పంటలు కూడా సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల, భాస్కర్, ఏడీఏ పర్శరామ్, ఏవోలు శరత్చంద్ర, విజయ్ రెడ్డి, దివ్య, ఏఈవోలు రాధిక, వెంకటేశ్, మహేశ్, దీపక్, రైతులు ఉన్నారు.

# మత్తు పదార్థాల వినియోగం శిక్షార్హం

- మత్తు సరదాగా మొదలై వ్యసనంలా మారుతుంది
- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి



**మహబూబాబాద్ బ్యూరో, జూన్ 28(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లాకేంద్రంలోని వికాస్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి స్వాతీ మురారి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం అనర్థాలపై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని యువత మత్తు పదార్థాలకు అలవాటుపడితే అనేక సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు కుంగదీసే మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు కృషిచేయాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం సరదగా మొదలై వ్యసనంలా మారి చివరకు జీవితాన్ని సర్వనాశనం చేస్తాయని, మద్యం, డ్రగ్స్ మత్తులో తీవ్రమైన నేరాలకు పాల్పడుతారని, మత్తు పదార్థాలు సేవించడం హానికరమని, చట్టరీత్యా నేరమని, వాటిని సేవించినట్లు ఋజువైతే వారు శిక్షార్హులని అన్నారు. సాధారణంగా యుక్త వయసు పిల్లల్లో విపరీతమైన ఉత్సాహం ఉంటుంది. పలు రకాల సాహసాలు చేయాలని వారి మనసు ఆరాటపడుతుంటుంది. అది వారిని మత్తు పదార్థాల వైపు నడిపించే ప్రమాదం ఉంది. మాదక ద్రవ్యాల వల్ల శరీరం హుషారుగా ఉత్తేజంగా ఉన్నట్టు అనిపిస్తుంది. అది కొద్దిసేపే ఉంటుంది. మళ్లీ మళ్లీ మత్తు పదార్థాలు తీసుకోవాలని అనిపిస్తూ, ఇలా క్రమంగా ఒక వ్యక్తి వాటికి బానిస అయిపోతాడు.. దానివల్ల ఆనారోగ్య, ఆర్థిక సమస్యలు చుట్టుముడతాయి. కుటుంబాలు అల్లకల్లోలమవుతాయి. అందువల్ల తల్లిదండ్రులు, ఇంట్లో పెద్దలు పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలి మత్తు అనే మహా విపత్తును పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం సైతం పకడ్బందీగా చర్యలు చేపట్టాలి. నిత్యం పాఠశాల స్థాయి నుంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అలాగే ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వల్ల తలెత్తే నష్టాలపై సామాజిక, ప్రసార మాధ్య మాలు, పత్రికల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి. మత్తు పదార్థాలకు బానిసలైన వారిని మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లాలి.. సరైన చికిత్స అందిస్తే ఆ విపత్తు నుంచి బయటపడే అవకాశం ఉంది. ఇందుకు మత్తు నివారణా కేంద్రాలను ఉపయోగించుకోవాలని, మత్తును అరికట్టడానికి అన్ని రాష్ట్రాల ప్రభుత్వాధికారులు కంకణ బద్ధులు కావాలని, మత్తు పదార్థాలకు సంబంధించిన ఏదైనా సమాచారం లభించినట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని, అలాంటి వారి పేర్లను గోప్యంగా ఉంచడం ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ బిక్కి నాగేశ్వరరావు, న్యాయవాదులు మోహన్ మరియు సురేష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేరాల నియంత్రణకు సమర్ధవంతంగా పనిచేయాలి

- భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పోలీసు అధికారులు, సిబ్బంది నేరాల నియంత్రణకు సమర్ధవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లలో నేరాల నమోదు, పెండింగ్ కేసులు, ఎన్ బి డబ్ల్యు వారెంట్లు, ఎస్సీ, ఎస్టీ కేసులు, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు, పోక్సో కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షల అమలుపై ఎస్పీ చర్చించి, పోలీసు అధికారులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీసు విధులను విజిబుల్ పోలిసింగ్ తో పాటు ప్రభావవంతంగా నిర్వర్తించాలని అన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున పోలీసు అధికారులు, సిబ్బంది పకడ్బందీగా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల పనితీరును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫంక్షన్ వర్టికల్ లలో ఎవ్వరికి కేటాయించినా విధులను వారు అప్డేట్ చేస్తూ మెరుగుపరచుకోవాలని సూచించారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలనీ, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. పోలీసు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సత్వరంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. అలాగే అక్రమ రవాణా జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, నిత్యం వాహన తనిఖీలు చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. అలాగే జిల్లాలో రౌడి షిటర్స్ పై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, సూర్య నారాయణ, నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యావైద్యానికి అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

**టేకుమట్ల జూన్ 28 (జనంసాక్షి) :** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, ప్రతీ విద్యార్థి సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి ఏకైక లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని టేకుమట్ల మండలం అంకుషాపురం గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో రూ.2 30 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు, ప్రయోగశాల గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారంతో కలిసి పాల్గొని ప్రారంభించారు. ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కను నాటి నీరు పోశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జి సి డి ఓ శైలజ జిల్లా సోషల్ వెల్ఫేర్ ఈ ఈ నరేందర్ రెడి ఎంపీడీవో పనస అనిత తాసిల్దార్ విజయలక్ష్మి కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ నాగపురి స్వప్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్ తోట గట్టయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్ యువజన నాయకుడు బొల్లెపల్లి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

- భద్రకాళి బండ్‌పై స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పరిశీలన



**వరంగల్ ఎంజీఎం, జూన్ 28(జనంసాక్షి):** భద్రకాళి బండ్ పై పూర్తయిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం క్షేత్ర స్థాయి లో సందర్శించి పరిశీలించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు లో భాగంగా భద్రకాళి బండ్‌పై ఏ, బీ, సీ, డీ జోన్ల వారీగా ఇప్పటికే పూర్తి చేసిన పనులను వాటి అంచనా వ్యయాలతోపాటు సమగ్ర వివరాలను కమిషనర్ ఇంజనీరింగ్ స్మార్ట్ సిటీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొంది వాగు నుండి వచ్చేాల తో పాటు పోతన జంక్షన్ ప్రాంతం నుండి వచ్చే 12 మోరీల నాలలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయా జోన్ లలో మిగిలిపోయిన ఎలక్ట్రికల్ సివిల్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈలు శ్రీనివాస్, రవికుమార్, స్మార్ట్ సిటీ ప్రతినిధులు ఆనంద్ ఓలేటి శ్రీనివాసరాజు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాజర్ల రవి సంస్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యేలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ టేకుమట్ల:** గాజర్ల రవి సంస్మరణ సభలో శనివారం భూపాల పల్లి, పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డిలు పాల్గొని నివాళు లర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కింటుకూరు అడవీ ప్రాంతంలో ఈనెల 18వ తేదీ ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, 2004 శాంతి చర్చల ప్రతినిధి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, సంస్మరణ సభ శనివారం గాజర్ల స్వగ్రామం వెలిశాలలో జరుగింది. ఈ సంస్మరణ సభలో భూపాలపల్లి, పరకాల ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాష్ రెడ్డి లు పాల్గొన్నారు. గాజర్ల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యేలిద్దరూ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. సామాన్య కుటుంబంలో జన్మించిన గాజర్ల రవి యువకుడిగా ఉన్న రోజుల్లోనే బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి, అడవి బాట పట్టి సుమారు 33 ఏళ్ల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఎన్కౌంటర్లో మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేల వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి..

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాల పల్లి బ్యూరో, (జనంసాక్షి):** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చిన్న కాళేశ్వరం పనుల ప్రగతిపై ఇరిగేషన్ , ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికారులతో పాటు మెగా కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులలో వేగం పెంచాలని తెలిపారు. ఆధునీకరణలో ఉన్న చెరువుల, కాలువల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పంపు హౌస్ పనులను సైతం వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం చేయించాలని, భూసేకరణ పూర్తి అయిన గ్రామాలలో పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులలో పురోగతిని పరిశీలించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ సూర్య ప్రకాష్, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాటారం బ్యాంకులో రద్దీ

- రైతు భరోసా డబ్బులివ్వకుండా కసురుకుంటున్న బ్యాంక్ అధికారి?




**కాటారం, జూన్ 28 (జనం సాక్షి):** కాటారం మండల కేంద్రంలో రద్దీ కొనసాగుతూ ఉంది. బ్యాంకుల్లో రైతుభరోసా పడింది. జూన్ మొదటి వారంలో ప్రజల అవసరాలకు రైతులు వ్యవసాయానికి పెట్టు బడి డబ్బులు అవసరం ఉంటుంది. వారి పిల్లలను కూడా స్కూలుకు కాలేజీలకు ఉన్నత చదువుల కొరకు పంపించేందుకు ఫీజు కట్టేందుకు డబ్బులు అవసరం ఉంటుంది. ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో పత్తి వరి పండిస్తుంటారు. ఈ కాలంలో వచ్చిన డబ్బులను బ్యాంకుల్లో జమ చేస్తా ఉంటారు. పత్తి పైసలు వరి డబ్బులు ఏకంగా బ్యాంకులో పడుతుంటాయి. కచ్చితంగా జూన్ మాసంలో బ్యాంకు లావాదేవీలు జరుపుకోవాల్సిన అవసరం ఉంటుంది. వ్యవసాయానికి కావలసిన పురుగు మందులు విత్తనాల కూడా తప్పకుండా డబ్బులు అవసరం ఉంటుంది. కానీ బ్యాంకులో అధిక రద్దీ కారణంగా ప్రజలు బ్యాంకులో డబ్బులు లేక విసుగు చెందుతున్నారు. బ్యాంకులో డబ్బులు ప్రజల అవసరాలకు సరిపోయేంత ఉండక ఇబ్బంది పడుతున్నారు. ఏకంగా ఒక బ్యాంకు అధికారి నిలబెడుతూ కోపగిస్తూ బ్యాంకు ఈ ప్రాంతంలో పుట్టిన నుంచి అకౌంట్ ఉన్న వ్యక్తులను కూడా కసురుకుంటూ నానా మాటలతో మంచి సమయాన్ని వృధా చేస్తున్నారు. పాపం రైతులు బ్యాంకుకు వెళ్లక తప్పదు రైతుబంధు డబ్బులను తీసుకోకుండా బ్యాంకు లాక్ వేస్తూ అప్పు కట్టే వరకు ఇబ్బందుల గురి చేస్తూ వారం పాటు తిప్పుకుంటున్నారు. ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకులు వ్యవసాయ రుణం కింద రైతుబంధు డబ్బులు ఆపుకోవద్దని చెప్తున్నాయి. కానీ బ్యాంక్ అధికారులు గ్రామీణ బ్యాంకులు లాక్ చేసి రైతులను అవమానపరుస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 జూన్ 2025

# అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ బ్యూరో, జూన్ 28 (జనం సాక్షి) :** జిల్లాలో రైతులను, అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధిక వడ్డీ ఆశకు పోతే అసలుకే ఎసరు వస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీ ఇస్తామని మభ్యపెట్టి ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కొంత మంది ప్రజలు ఇండ్ల భూములు, వ్యవసాయ భూములు, మరియు బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చి మరీ అధిక వడ్డీ ఆశకు డబ్బులు ఇస్తున్నారని.. సదరు మోసగాళ్ళు మొదటగా కొంత మొత్తంలో ఇస్తూ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వగానే మోసాలకు గురి చేస్తారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సొంత చుట్టాలు, చుట్టూ పక్కల వాళ్ళను ఎంచుకొని మన మధ్యలోనే ఉంటూ, మనవాడిలా నమ్మిస్తూ ఈ రకమైన మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటి వారి స్తోమతను గమనించి పెట్టుబడి పెట్టాలని సూచించారు. ఎవరైనా ఫైనాన్స్ వ్యాపారాలు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అని, వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లను చేసుకోవడం చట్టరీత్యా నేరం అని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసినా, అధిక వడ్డీలు ఇస్తామని మభ్యపెట్టి డబ్బులు వసూలు చేసినా అలాంటి వారి గురించి సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ ఆ ప్రకటనలో కోరారు.

# బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను అధిగమించాలి

- ఇల్లందు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు



**టేకులపల్లి, జూన్ 28 (జనంసాక్షి) :** బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధిగమించాలని, వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు అధికారులు, కార్మికులు సమిష్టి కృషితో కృషి చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ గౌతమ్ పోట్రూ సూచించారు. శనివారం ఇల్లందు ఏరియా లోని కోయగూడెం, జె. కే.5ఓ. సి, సి హెచ్ ని ఆయన సందర్శించారు. కోయగూడెం ఓసిని సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఇల్లందు ఏరియా జి.యం వి.కృష్ణయ్యని అడిగి తెలుసుకున్నారు. ఓ. సిలో పనిచేయున్న సర్ఫేస్ మైనర్ భారీ యంత్రం ద్వారా ఉత్పత్తి ప్రక్రియను, బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని, అదేవిధంగా ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. అనంతరం జెకె 5ఓ సీ ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను ఓ. సి. కాలపరిమితి గురించి జి.యం. ని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి సి. హెచ్. పి. లోని లోడింగ్ పాయింట్ దగ్గరకు వచ్చి బొగ్గు రవాణా, బొగ్గు యొక్క గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరాచేయాలనీ అన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ కార్యాలయాని సందర్శించారు. ఈ సందర్భంగా జియం వి. కృష్ణయ్య ఘనంగా స్వాగతం పలుకుతూ పూల మొక్కను అందజేస్తూ శాలువాతో ఘనంగా స్వాగతించారు. నూతన ప్రాజెక్టు జె. కే ఓ. సి ( పూసపల్లి )మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వై. సి ఓ ఏ క్లబ్ లో ఇల్లందు ఏరియా ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం జాకీర్ హుస్సన్, కోయగూడెం పి.ఓ గోవింద రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం, ఇల్లందు ఏరియా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌కు మరొక రెండు కోర్టుల మంజూరు

**హుజూర్‌నగర్, జూన్ 28 (జనంసాక్షి) :** హుజూర్‌నగర్‌కు మరొక రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 43 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, అధికార ప్రతినిది కాల్వ శ్రీనివాసరావు లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం హుజూర్ నగర్ లో రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మొత్తం 04 న్యాయస్థానాలు కొనసాగుతూ ఉండగా తాజాగా మంజూరైన 02 న్యాయస్థానాల తో కలుపుకొని హుజూర్ నగర్ లో న్యాయస్థానాల సంఖ్య 06 కు చేరినట్లు వారు తెలిపారు. నూతనంగా మంజూరైన న్యాయస్థానాలకు త్వరలోనే సిబ్బందిని కేటాయిస్తామని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. కాగా ఆ జీవో ద్వారా హనుమకొండ కు అదనపు జిల్లా న్యాయస్థానం, సుల్తానాబాద్, సంగారెడ్డి, దేవరకద్ర, భీమనగల్ లకు ఒక్కొక్కటి చొప్పున జయశంకర్ భూపాలపల్లి కి 02 జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మొత్తం కలిపి 9 న్యాయస్థానాలను తెలంగాణ ప్రభుత్వం మంజూరి చేసినట్లు వారు తెలిపారు.

# విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మంథని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీ



**మంథని, జూన్ 28 (జనంసాక్షి) :** విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం రామయ్యపల్లి గ్రామంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెంటరీ రూమ్, కిచెన్, జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించారు. రెసిడెన్షియల్ పాఠశాలలోని రైస్ స్టాక్, కూరగాయలను తనిఖీ చేసిన కలెక్టర్ నీట్ గా మేయింటేన్ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంటారాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా, పారిశుధ్యం ఎలా ఉంటుంది, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలనువినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాలని, ప్రతిరోజు కొంత వ్యాయామం చేయాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత


- జల్సాలకు అలవాటు పడి దొంగలుగా మారి...
- నలుగురిపై కేసు నమోదు పరారీలో మరొకరు
- వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి



**కోదాడ, జూన్ 28 (జనంసాక్షి) :** ఐదుగురు స్నేహితులు జల్సాలకు అలవాటు పడి గంజాయికి బానిసై డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ సీఐ కార్యాలయంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి శనివారం వివరాలు వెల్లడించారు. చింతలపాలెం మండలానికి చెందిన మూడవత్ అశోక్, కొత్తపల్లి నాగరాజు, నంబూరి రత్నాకర్ రెడ్డి, వేముల నాగరాజు, కేతవరపు సాయి, ఐదుగురు వ్యక్తులు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు గ్రామానికి వెళ్లి అక్కడి గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఐదు కేజీల గంజాయిని తీసుకొచ్చారని, ఆ గంజాయి దొండపాడు గ్రామంలోని బొడ్డు బసవయ్య కాలనీలో ఉన్న మధిర లక్ష్మీరెడ్డి నివాసంలో దాచి పెట్టారని తెలిపారు. కేతవరపు సాయి తన దగ్గర ఉన్న రెండు కేజీల గంజాయితో తన బైక్ పై పారిపోయాడని, మిగిలిన నలుగురిని పట్టుకున్నామని తెలిపారు. వారి వద్ద నుండి ఒక స్కూటీ నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నేరస్తులను కోర్టులో హాజరు పరచడం జరిగిందనీ అన్నారు. కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ భాస్కర్, అమృతయ్య, కవి రాజు, శ్రీకాంత్ లను డిఎస్పీ అభినందించారు.

# ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన మహనీయుడు పీవీ నర్సింహ్మారావు

- బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి



**మొయినాబాద్, జూన్ 28 (జనం సాక్షి) :** ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశ అభివృద్ధికి కొత్త దిశ చూపిన మహనీయుడు స్వర్గీయ పీవీ నర్సింహ్మారావు అని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ. నర్సింహ్మారావు జయంతి సందర్భంగా నగరంలో నిర్వహించిన భారత ప్రధాని వి.వి.నర్సింహ్మ జయంతి కార్యక్రమంలో మండల నాయకులు ప్రత్యేకంగా పాల్గొని ఆయనకు మన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముద్దుబిడ్డ, బహు భాషా కోవిదుడు వి.వి. నర్సింహ్మారావు అన్నారు. తెలుగు జాతి కీర్తి, ప్రతిష్టలను పెంచిన ఏకైక తెలుగు ప్రధాన మంత్రి, భారతరత్న అని ఆయన సూచించారు. కుశల రాజకీయ నాయకుడు, దేశం యొక్క అభివృద్దే ధ్యేయంగా పని చేసిన మహనీయుడని అన్నారు. తొలి తెలుగు ప్రధాని గొప్ప ఆర్థిక సంస్కరణ వేత్త ఆయనే తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు కుమ్మరి రాము, అంజనేయులుగౌడ్, హరిశంకర్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ ఇంద్రధనస్సుపై ఆరా తీసిన రాష్ట్ర అధికారి



**మల్దకల్, జూన్ 28 (జనంసాక్షి) :** మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారిణి డాక్టర్ స్వరూపరాణి, రాష్ట్ర అధికారి డాక్టర్ అజహర్ శనివారం మండల కేంద్రాన్ని సందర్శించారు. మిషన్ ఇంద్రధనస్సుకార్యక్రమము వివరాలు తెలుసుకున్నారు.మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధికారి డాక్టర్ ఆజహార్ సర్వే లెన్స్ మెడికల్ ఆఫీసర్ మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ఏరియాలను సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ దగ్గర,పాత బస్టాండ్ ప్రాంతాలను సందర్శించి 0-5 సంవత్సరాల పిల్లలకు టీకాలు సరైన సమయంలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.అందుకు ఆయన హైరిస్క్ ప్రాంతాలలో ప్రతి ఒక్క పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని అవగాహన కల్పించారు.ఈయన వెంటగద్వాల జిల్లా డివిఎల్ఎం నరేంద్రబాబు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే ప్రభుత్వ బడుల అభ్యున్నతి



**న్యాల్‌కల్, జూన్ 28, (జనం సాక్షి) :** ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ప్రభుత్వ విద్యా సంస్థకు మరింతగా బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టిందని, ప్రతి ఒక్కరి సమిష్టి కృషితోనే ప్రభుత్వ బడుల అభ్యున్నతి సాధ్యమని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ అన్నారు. శనివారం మండలంలోని న్యామతాబాద్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న ఎండిఎం, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాల అమలుపై పరిశీలించారు. పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థునులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు యుద్ధ విద్యలు నేర్పించాలి

- సినిమా హీరో సుమన్



**శ్రీరంగాపూర్, జూన్ 28 (జనం సాక్షి) :** విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి యుద్ధ విద్య ఎంతగానో తోడ్పడుతుందని సినిమా హీరో, స్టంట్, ఫైట్ మాస్టర్ సుమన్ ఆకాంక్షించారు. శనివారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో షూటింగ్ కోసం వచ్చిన సుమాన్ని కుంగ్ - ఫూ కరాటే మాస్టర్ నలవాల విజయ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రామన్ గౌడ్ లు కలిశారు. ఈ సందర్భంగా గతంలో ఉన్న పరిచయంతో హీరో సుమన్ కరాటే క్లాసులు ఎలా నడుస్తున్నాయని, విద్యార్థిని విద్యార్థులు మార్షల్ ఆర్ట్‌ను ఏ విధంగా ప్రాక్టీస్ చేస్తున్నారని, క్రమశిక్షణతో, శరీర దారుణ్యంతో, ఆత్మస్థైర్యం పెంపొందించేలా విద్యార్థినీ, విద్యార్థులకు యుద్ధ విద్యను నేర్పించాలని సూచించారు. విద్యార్థుల్లో ఆందోళన మానసిక ఒత్తిడి అనారోగ్యాలను దరిచేరకుండా యుద్ధ విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి విద్యార్థిని విద్యార్థి యుద్ధ విద్యను కరాటేను నేర్చుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లో బాలికలకు యుద్ధ విద్యను నేర్పించడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుంపు కరాటే మాస్టర్ నలవాల విజయ్ శాలువాతో హీరో సుమన్‌ని ఘనంగా సన్మానించారు.

# ఐరిస్ ఫ్లోరేట్స్ వరల్డ్ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, జూన్ 28 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూరు సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో నిర్మితమైన ఐరిస్ ఫ్లోరేట్స్ వరల్డ్ స్కూల్ శనివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరైన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి స్కూల్ ప్రారంభోత్సవాన్ని శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%'% "నేటి ఆధునిక యుగంలో కేవలం ర్యాంకులకే పరిమితం కాకుండా విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధిపరచుకోవడం అవసరం. మంచి వ్యక్తిత్వం, క్రమశిక్షణ, సమాజంపై బలమైన అవగాహన విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుంది. ఈ తరహా విశిష్ట విద్యాసంస్థలు మన ప్రాంతానికే కాదు, సమాజానికే మేలు కలిగించే విధంగా ఉండాలి" అని అన్నారు. టీపీసీసీ కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ మాట్లాడుతూ... "పిల్లల ఎదుగుదల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో బోధన అందించాలన్న సంకల్పంతో ఈ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడి విద్యార్థులు భవిష్యత్‌లో ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ప్రతిష్టాత్మక సర్వీసుల్లో ప్రవేశించి తమ ప్రతిభను చాటాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ మాట్లాడుతూ... "ఈ స్కూల్ విద్యా రంగంలో ఓ మోడల్‌గా నిలవాలి. బలమైన పాఠ్య ప్రణాళిక, ఉత్తమ ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులు దేశ సర్వీసుల్లోకి చేరే విధంగా తీర్చిదిద్దాలి" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి, ముత్యాల రాజశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల చైర్మన్ శిరీష్ తుర్లపాటి, కోఫౌండర్ రాధిక తుర్లపాటి ,డైరెక్టర్ ఆపరేషన్ రాహుల్ పాని, బొంగులూరు బ్రాంచ్ ఇంచార్జ్ శ్రీనివాస పోలా ,నవ్య పోలా హనిస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై సమీక్షా సమావేశం



**చౌటుప్పల్, జూన్ 28 (జనం సాక్షి) :** చౌటుప్పల్ పట్టణం శరవేగంగా విస్తరిస్తోందని, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాల కల్పనకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం,సీనియర్ మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సుభానితో చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితిగతులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం చౌటుప్పల్ పట్టణ జనాభా 31,263గా ఉన్నప్పటికీ, ప్రస్తుతం అది లక్ష దాటినట్లు తెలిపారు. కానీ ఇప్పటికీ 2011 లెక్కల ప్రకారమే తాగునీటి కేటాయింపులు ఉండటంతో తాగునీరు తక్కువగా ఉందని, భవిష్యత్తులో శివన్నగూడెం రిజర్వాయర్ నుండి తాగునీరు తీసుకొచ్చేలా డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.రాబోయే 30 సంవత్సరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం శాశ్వత పరిష్కార ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. చెరువుల్లో వర్షపు నీరు నిలిచేలా మురుగు నీటిని బైపాస్, చెరువుల సుందరీకరణ ద్వారా పర్యావరణాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాన నీటి కాలువలు, మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు, పార్కుల అభివృద్ధి, ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్ వెజ్ మార్కెట్, నూతన మున్సిపల్ పరిపాలన భవనం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం వంటి అంశాలపై సమగ్ర అభివృద్ధి దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో లక్కారం చెరువు నుండి వచ్చే వరద నీటిని ఎటువైపు మళ్లించాలనే అంశంపై స్థానిక నాయకులతో చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్.ఇ. వెంకటేశ్వరరావు, డి.ఇ. మనోరమ, మున్సిపాలిటీకి చెందిన అన్ని వార్డుల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## 'స్కార్పియో'లో సేఫ్టీ ఫీచర్లు



మహీంద్రా అండ్ మహీంద్రా తన పాపులర్ స్కార్పియో-ఎన్ ఎస్‌యూవీకి లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్)ను ప్రవేశపెట్టినట్లు తెలిపింది. దాంతోపాటు రూ.20.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ధర కలిగిన కొత్త జెడ్ 8 టీ వేరియంట్‌ను కూడా విడుదల చేసింది. స్కార్పియో-ఎన్‌ను ప్రవేశపెట్టి మూడేళ్ల అయినట్లు కంపెనీ తెలిపింది. ఇప్పటి వరకు 2.5 లక్షల మంది ఈ సిరీస్ కస్టమర్లను సంపాదించుకున్నట్లు పేర్కొంది.కొత్తగా తీసుకొచ్చిన లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్)ను జెడ్ 8 ఎల్ వేరియంట్‌లో ప్రవేశపెడుతున్నట్లు ఎం అండ్ ఎం చెప్పింది. ఫార్వర్డ్ కొలిషన్ వార్నింగ్, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ విత్ స్టాప్ అండ్ గో, స్మార్ట్ పైలట్ అసిస్ట్, లేన్ డిపార్చర్ వార్నింగ్, లేన్ కీప్ అసిస్ట్, ట్రాఫిక్ సైన్ రికగ్నిషన్, హై బీమ్ అసిస్ట్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లను ఇది కలిగి ఉన్నట్లు పేర్కొంది. ఈ ఫీచర్లు డ్రైవర్ అవగాహనను పెంచేందుకు, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గించడం లక్ష్యంగా ఏర్పాటు చేసినట్లు కంపెనీ తెలిపింది.అదనంగా మహీంద్రా తన ఐసీఈ ఎస్‌యూవీ ఇంజిన్‌లో స్పీడ్ లిమిట్ అసిస్ట్, ఫ్రంట్ వెహికల్ స్టార్ట్ అలర్ట్ అనే రెండు కొత్త ప్రత్యేక ఫీచర్లను ప్రవేశపెట్టింది. వెహికిల్ నిర్దిష్టమైన వేగాన్ని దాటినప్పుడు స్పీడ్ లిమిట్ అసిస్ట్ యాక్టివ్ అయి డ్రైవర్‌కు సమాచారం తెలియజేస్తుంది. సింగిల్ బటన్ ప్రెస్ చేయడం ద్వారా క్రూయిజ్ కంట్రోల్ సెట్టింగ్‌ను వాడుకోవచ్చు. ఫ్రంట్ వెహికల్ స్టార్ట్ అలర్ట్ ద్వారా ముందున్న వాహనం కదలడం ప్రారంభిస్తే వీడియో, ఆడియో ఫీడ్ బ్యాక్‌ను అందిస్తుంది. ఇది ట్రాఫిక్‌లో చాలా ఉపయోగపడుతుందని కంపెనీ చెప్పింది.

## ఫిజిక్స్‌వాలా డిజిటల్ యూనివర్సిటీ





గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని వారికి కూడా నాణ్యమైన ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చే ఉద్దేశం తో సీఎస్‌సీ అకాడమీతో (సీఎస్‌సీఏ)తో ఎడ్యుకేషన్ కంపెనీ ఫిజిక్స్‌వాలా చేతులు కలిపింది.ఈ ఒప్పందం కింద డిజిటల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇది అక్రెడిటెడ్ ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రాంలు, సర్టిఫికేషన్లు అందిస్తుంది.బోధన కోసం కేంద్ర ఐటీ శాఖలో భాగమైన కామన్ సర్వీసెస్ సెంటర్లు (సీఎస్‌సీ) డిజిటల్ లెర్నింగ్ సెంటర్లుగా పని చేస్తాయి. అలాగే, ఫిజిక్స్‌వాలా సంస్థ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానాల్లో కూడా అందిస్తుంది. సైబర్‌సెక్యూరిటీ, కృత్రిమ మేథ వంటి అంశాల్లో నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణనివ్వడం, సమిష్టిగా కోర్సులు .. సర్టిఫికెట్ ప్రోగ్రాంలను రూపొందించడం మొదలైనవి ఈ భాగస్వామ్య లక్ష్యంగా ఉంటాయి.

# హైదరాబాద్‌లో భూముల ధరలు ఆకాశంలో..

హైదరాబాద్ నగరంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇటీవల ప్రభుత్వం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ(కేపీహెచ్‌బీ)లో నిర్వహించిన బహిరంగ వేలంలో రికార్డు స్థాయి ధర పలికింది.దేశంలో అత్యంత డిమాండ్ ఉన్న నగరాలలో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది. కేపీహెచ్‌బీలో చదరపు గజం ధర రూ.2.98 లక్షలకు అమ్ముడుపోయింది.ఐటీ హబ్‌కు చేరువలో ఉండటం వల్లే ఈ భూములకు అత్యధిక డిమాండ్ ఉందని పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. నగరంలో ఐటీ నిపుణులు, సంస్థలను ఆకర్షిస్తూనే ఉంది. గృహాలు, ఆఫీసు స్థలాలకు డిమాండ్ పెరుగుతూనే ఉంది.

**జనంసాక్షి:**అయితే ఇన్వెంటరీ, అందుబాటుకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండటంతో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. హైటెక్ సిటీ నుంచి 40 నిమిషాల ప్రయాణ వ్యవధిలో ఉన్న ప్రాంతాలలో బ్రాండెడ్ డెవలపర్లు కానీ ప్రాజెక్టులలో కూడా అపార్ట్‌మెంట్ల ధరలు రూ.1.2 కోట్ల నుంచి రూ.1.5 కోట్ల మధ్య ఉన్నాయంటే డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. మౌలిక సదుపాయాల విస్తరణ, కనెక్టివిటీ, కొత్త మెట్రో లైన్లు, ఎక్స్‌ప్రెస్ వేస్, ఐటీ పార్క్‌లతో నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి శరవేగంగా సాగుతోంది. దీంతో నగరంలో స్థిరాస్తి పెట్టుబడి అవకాశాలు బాగా పెరిగాయి. ప్రధాన వాణిజ్య కేంద్రాలకు చేరువలో ఉన్న ప్రాంతాలలో, మెరుగైన కనెక్టివిటీ ఉన్న ప్రాంతాలలో భూముల ధరల పెరుగుదలకు ప్రధాన కారణం. అలాగే ప్రణాళికాబద్ధమైన కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. నగరం శివారు ప్రాంతాల వైపు విస్తరిస్తుండటంతో కాలనీ, గేటెడ్ కమ్యూనిటీలు పెట్టుబడులను ఆకర్షించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి.

**ఆఫీస్ మార్కెట్‌లోనూ జోరు**



హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో బలమైన పనితీరు చూపించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చి చూసినప్పుడు ఆఫీస్ స్పేస్ లీజింగ్ 23 శాతం అధికంగా 32 లక్షల చదరపు అడుగులుగా (ఎస్ఎఫ్‌టీ) నమోదైంది.క్రితం ఏడాది ఇదే క్వార్టర్‌లో లీజింగ్ పరిమాణం 26 లక్షల ఎస్ఎఫ్‌టీగా ఉంది. దేశవ్యాప్తంగా ఏడు నగరాల్లోనూ స్థూల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 11 శాతం పెరిగి 178 లక్షల ఎస్ఎఫ్‌టీగా ఉన్నట్టు కొలియర్స్ ఇండియా ఒక నివేదిక రూపంలో వెల్లడించింది.అంతర్జాతీయ అనిశ్చితుల్లోనూ కార్పొరేట్ల నుంచి లీజింగ్‌కు మంచి డిమాండ్ కనిపించినట్టు తెలిపింది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఏడు నగరాల్లో స్థూల ఆఫీసు లీజింగ్ 161 లక్షల ఎస్ఎఫ్‌టీగా ఉంది. హైదరాబాద్ సహా బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా, పుణెలో ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ పెరగ్గా.. ఒక్క ముంబైలో మా త్రం తగ్గింది. ఈ గణాంకాల్లో లీజు పునరుద్ధరణ లు, ముందస్తు హామీలు, ఆసక్తి వ్యక్తీకరణలకు సంబంధించి డేటా లేదని కొలియర్స్ స్పష్టం చేసింది.

నగరాల వారీ లీజింగ్..
బెంగళూరులో 48 లక్షల ఎస్ఎఫ్‌టీ ఆఫీస్ స్పేస్ లీజింగ్ లావాదేవీలు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలోనూ ఆఫీస్ స్పేస్ లీజింగ్ 48 లక్షల ఎస్ఎఫ్‌టీగానే ఉండడం గమనించొచ్చు.చెన్నైలో క్రితం ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చి చూస్తే 30 శాతం అధికంగా 26 లక్షల ఎస్ఎఫ్‌టీ ఆఫీస్ స్పేస్ లీజింగ్ నమోదైంది.ఢిల్లీ ఎన్‌సీఆర్ మార్కెట్లో ఆఫీస్ వసతుల లీజింగ్ 16 శాతం వృద్ధితో 22 లక్షల ఎస్ఎఫ్‌టీగా ఉంది.కోల్‌కతాలో లీజింగ్ 3 లక్షల నుంచి 6 లక్షల చదరపు అడుగులకు దూసుకెళ్లింది.పుణె నగరంలో ఆఫీస్ స్పేస్ లీజింగ్ 60 శాతం పెరిగి రూ.16 లక్షల చదరపు అడుగులకు చేరింది.
ముంబైలో మాత్రం ఆఫీస్ స్పేస్ లీజింగ్ 28 లక్షల ఎస్ఎఫ్‌టీకి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే కాలంలో లీజింగ్ 35 లక్షల చదరపు అడుగులతో పోల్చి చూసినప్పుడు 20 శాతం తగ్గింది. ఈ ఏడు పట్టణాల్లో కలిపి 175 లక్షల ఎస్ఎఫ్‌టీ ఆఫీస్ స్పేస్ లీజింగ్‌కు గాను 135 లక్షల ఎస్ఎఫ్‌టీని కార్పొరేట్లు తీసుకున్నారు. 43 లక్షల ఎస్ఎఫ్‌టీని కోవర్కింగ్ ఆపరేటర్లు తీసుకోవడం గమనార్హం.

**ఈ ఏడాది ప్రోత్సాహకరమే**

"భారత ఆఫీస్ మార్కెట్ 2025లోనూ వృద్ధి దశలో ఉంది. గత రెండు సంవత్సరాలుగా నమోదవుతున్న సానుకూల ధోరణికి అనుగుణంగానే ఉంది. స్థిరమైన సరఫరా, లీజుదారుల పరంగా వైవిధ్యం మద్దతుతో 2025 సంవత్సరం వాణిజ్య రియల్ ఎసేటట్ మార్కెట్‌కు ప్రోత్సాహకరంగా ఉండనుంది. మొత్తంమీద ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఈ ఏడాది చివరికి 65-70 మిలియన్ ఎస్ఎఫ్‌టీకి చేరుకోవచ్చు"అని కొలియర్స్ ఇండియా ఆఫీస్ సర్వీసెస్ ఎండీ అర్పిత్ మల్హోత్రా తెలిపారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.55 | ₹ 5.57 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| ₹ 89,300 (22 క్యారెట్లు) | ₹ 97,420 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,17,800

## జులైలో 'సిల్వర్ బాంబ్'..

### వెండిపై 'రిచ్‌డాడ్ పూర్‌డాడ్' రచయిత

అత్యధికంగా అమ్ముడైన పర్సనల్ ఫైనాన్స్ పుస్తకం 'రిచ్ డాడ్ పూర్ డాడ్' రచయిత రాబర్ట్ కియోసాకి మరోసారి అద్భుతమైన జోస్యం చెప్పారు. ఇది వెండిపై పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించవచ్చు.జూలైలో వెండి ధరలు భగ్గుమంటాయని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో కియోసాకి తన అధికారిక హ్యాండిల్‌లో పేర్కొన్నారు.కియోసాకి వెండిని ఈ రోజు ఉత్తమ 'అసమాన కొనుగోలు'గా అభివర్ణించారు. దాని అధిక రివార్డ్-టు-రిస్క్ సామర్థ్యాన్ని ఉదహరించారు."వెండి ఈ రోజు ఉత్తమ 'అసమాన కొనుగోలు'. అంటే తక్కువ ప్రతికూల రిస్క్‌తో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు. జూలైలో వెండి ధరలు భగ్గుమంటాయి' అని రాబర్ట్ కియోసాకి తన ట్వీట్లో పేర్కొన్నారు.వైట్ మెటల్ తక్కువ ప్రతికూల రిస్క్ తో ఎక్కువ లాభాలను కలిగి ఉందని ఆయన వివరించారు. "ఈ రోజు ప్రతి ఒక్కరూ వెండిని కొనగలరు... కానీ రేపు కాదు" అన్నారు. తన సందేశాన్ని "గొప్ప పాఠం"గా అభివర్ణిస్తూ, తనను అనుసరించేవారికి గుర్తు చేశారు. "మీరు కొనుగోలు చేసినప్పుడు లాభాలు వస్తాయి... అమ్మినప్పుడు కాదు" అని సూచించారు. వెండి ధరలు పెరుగుతున్న తరుణంలో కియోసాకి ప్రకటన వెండి సమీప కదలికపై దృష్టిని మరింత పెంచింది. చాలా మంది ఇప్పుడు జూలైని నిశితంగా గమనిస్తున్నారు. విలువైన లోహాల మార్కెట్ ను గమనిస్తున్న విశ్లేషకులు కూడా వెండి జోరు కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు.

## నెల రోజుల్లో 43 లక్షల కొత్త కనెక్షన్లు

### జియో, ఎయిర్‌టెల్ జోరు

దేశీయంగా మే నెలలో టెలికం యూజర్ల సంఖ్య స్వల్పంగా 43,58,231 మేర పెరిగి 120.7 కోట్లకు చేరింది. కొత్త యూజర్లలో సింహభాగం 99.84 శాతం వాటాను (43,51,294 కనెక్షన్లు) రిలయన్స్ జియో, భారతి ఎయిర్‌టెల్ దక్కించుకున్నాయి.టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 5జీ ఫిక్సిడ్ వైర్‌లెస్ యాక్సెస్ విభాగంలో రిలయన్స్ జియో యూజర్ల సంఖ్య నికరంగా 27 లక్షల కొత్త కస్టమర్లతో 47.24 కోట్లకు చేరింది. 40.92 శాతం మార్కెట్ వాటా ఉంది.భారతీ ఎయిర్‌టెల్ సబ్‌స్క్రయిబర్స్ సంఖ్య నికరంగా 2.75 లక్షలు పెరిగి 39 కోట్లకు చేరగా, 33.61 శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది. అయితే సంక్షోభంలో ఉన్న వొడాఫోన్ ఐడియా 2.74 లక్షల మంది, ప్రభుత్వ రంగ బీఎస్ఎన్ఎల్ 1.35 లక్షలు, ఎంటీఎన్ఎల్ 4.7 లక్షల మంది కస్టమర్లను కోల్పోయాయి. వైర్‌లైన్ సెగ్మెంట్‌లో జియో కొత్త యూజర్ల సంఖ్య 12.76 లక్షలు, ఎయిర్‌టెల్ యూజర్లు 99,000, టాటా టెలీసర్వీసెస్ సబ్‌స్క్రైబర్స్ 4,890, వొడాఫోన్ ఐడియా యూజర్ల సంఖ్య 1,795 పెరిగింది. ప్రభుత్వ రంగ ఎంటీఎన్ఎల్ అత్యధికంగా 66,834 మంది, బీఎస్ఎన్ఎల్ 46,000 మంది కస్టమర్లను కోల్పోయాయి. దేశీయంగా మొత్తం ల్యాండ్‌లైన్ కనెక్షన్లు 3.34 శాతం పెరిగి 3.86 కోట్లకు, మొబైల్ కనెక్షన్లు 116.84 కోట్లకు చేరాయి. ఏప్రిల్‌లో మొత్తం యూజర్ల సంఖ్య 120.3 కోట్లు.

# అట్టహాసంగా కుబేరుడి పెళ్లి..



**ఆరేళ్ల తర్వాత వివాహ బంధంలోకి జెఫ్ బెజోస్, లారెన్ సాంచెజ్ .. తొలి ఫొటో షేర్ చేసిన లారెన్**

**జనంసాక్షి:**ఆరేళ్ల డేటింగ్ తర్వాత ఆ జంట వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. అమెజాన్ వ్యవస్థాపకుడు.. అపర కుబేరుడు జెఫ్ బెజోస్, ప్రముఖ జర్నలిస్ట్ లారెన్ సాంచెజ్ వివాహం ఇటలీ చారిత్రక నగరం వెనిస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ పెళ్లివేడుకకు హాలీవుడ్ నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి ప్రముఖ తారాగణమంతా హాజరైంది. పెళ్లి తాలుకా ఫస్ట్ ఫొటోను లారెన్ స్వయంగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ వ్యవస్థాపకుడిగా, ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా జెఫ్ బెజోస్(61) కొనసాగుతున్నారు. 2019 నుంచి జర్నలిస్ట్ అయిన లారెన్(55)తో ఆయన డేటింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో 2023లో వీళ్ల ఎంగేజ్‌మెంట్ జరగ్గా.. శుక్రవారం(జూన్ 27న) వీళ్ల వివాహం జరిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా, ఆమె భర్త జారెడ్ కుష్నెర్, ప్రముఖ జర్నలిస్ట్ ఓప్రా విన్‌ఫ్రే, కిమ్ కర్దాషియన్, కోలే కర్దాషియన్, జోర్డాన్ రాణి రనియా తదితరులు ఈ వేడుకకు హాజరయ్యారు.వివాహం తర్వాత ఈ ఇన్‌స్టా పేజీకి తన పేరును లారెన్ శాంచెజ్ బెజోస్‌గా మార్చుకున్న ఆమె.. గతంలో తాను చేసిన పోస్టులన్నింటినీ డిలీట్ చేశారు. కేవలం పెళ్లి వేడుకకు సంబంధించిన రెండు పోస్టులను షేర్ చేశారు. జెఫ్ బెజోస్ లారెన్‌లు 2018 నుంచే డేటింగ్‌లో ఉన్నారు. 2019 వరకు ఆ విషయం బయటకు రాలేదు. అదే ఏడాది బెజోస్ తన భార్య మెకంజీ స్కాట్‌తో ఉన్న 25 ఏళ్ల బంధానికి స్వస్తి పలుకుతూ విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. లారెన్‌తో ఎంగేజ్‌మెంట్ టైంలో 2.5 మిలియన్ డాలర్ల విలువైన వజ్రాల ఉంగరాన్ని అమెజాన్ అధిపతి ఆమెకు ఇచ్చినట్లు కథనాలు వెలువడ్డాయి.కాగా జెఫ్ బెజోస్ జనవరి 12, 1964న అల్బుకర్కీ, న్యూ మెక్సికో(అమెరికా) జన్మించారు. 1994లో బెజోస్ సెకండ్‌హ్యాండ్ పుస్తకాలు అమ్మే ఆన్‌లైన్ స్టోర్‌గా అమెజాన్‌ను ప్రారంభించారు. అదే ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఈ-కామర్స్ సంస్థగా మారింది. ఆపై 2000లో బ్లూ ఆరిజిన్ అనే అంతరిక్ష సంస్థను స్థాపించారు. 2013లో వాషింగ్టన్ పోస్ట్ అనే ప్రముఖ వార్తాపత్రికను కొనుగోలు చేశారు. 2017 నుంచి 2021 వరకు ప్రపంచంలో అత్యంత ధనవంతుడిగా ఫోర్బ్స్ జాబితాలో మొదటి స్థానంలో నిలిచారు. మెకెంజీ స్కాట్‌ను బెజోస్ 1993లో వివాహం చేసుకున్నారు, 2019లో ఈ జంట విడాకులు తీసుకుంది. మెకెంజీ స్కాట్ ఒక ప్రముఖ అమెరికన్ రచయిత్రి, దాతృత్వవేత్త. అమెజాన్ స్థాపన ప్రారంభ దశలో ఈమె కీలక పాత్ర పోషించారు.

## చర్చలు కావాలంటే మర్యాదగా ప్రవర్తించాలి

సంబోధించాలని సూచించారు. లక్షలమంది ఖమేనీ మద్దతుదారుల మనోభావాలను దెబ్బతీయోద్దంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇరాన్ ప్రజలు తమ ధైర్యాన్ని ప్రపంచానికి చూపారన్నారు. ఇజ్రాయెల్‌కు మరో దారి లేక ట్రంప్ వద్దకు పరుగెత్తుకెళ్లిందన్నారు. ఇదిలాఉండగా.. ఖమేనీని హత్య చేస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్‌లు బహిరంగంగా బెదిరింపులకు పాల్పడటంపై ఇరాన్ తీవ్రంగా మండిపడింది. ఇది ఉగ్రవాదానికి స్పష్టమైన ఉదాహరణ అని ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ శాశ్వత ప్రతినిధి ఆరోపించారు. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఐరాసలో కోరారు.

### పాక్‌లో ఆత్మాహుతి దాడి..

పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం ఉగ్రవాది పేలుడు పదార్థాలు ఉన్న వాహనంతో సైనిక కాన్వాయ్‌పైకి దూసుకెళ్లాడని అన్నారు. వాహనంలో భారీ పేలుడు సంభవించడంతో 13మంది పాక్ సైనికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ..మరో ముగ్గురు మృతిచెందారు. పేలుడులో రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోవడంతో వాటిలో ఉన్న ఆరుగురు పిల్లలు గాయపడినట్లు అధికారులు పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చెందిన తాలిబన్ హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూప్ ఈ పేలుడు ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రకటన చేసింది.

# ముంచెత్తిన వరద..



- అధికారుల నిర్లక్ష్యం
- సాయం కోసం 2 గంటలకు పైగా ఎదురు చూపులు
- చివరికు ఒకే కుటుంబంలోని 18 మంది గల్లంతు

**జనంసాక్షి:**సరదాగా నది ఒడ్డుకు పిక్నిక్ వెళ్లడం ఆ కుటుంబం పాలిట శాపమైంది. ఆకస్మిక వరదల్లో చిక్కుకుని రెండు గంటలపాటు ప్రాణాలను రక్షించుకునేందుకు పోరాడింది ఆ కుటుంబం.అయితే సకాలంలో సాయం అందక.. అధికార యంత్రాంగ వైఫల్యంతో చివరకు నదిలో కొట్టుకుపోయి విగతజీవులుగా తేలార్కు.క్రికెట్ గ్రౌండ్లను ఆరబెట్టడానికి హెలికాప్టర్లను ఉపయోగించే పాకిస్తాన్‌లో ఘోరం జరిగింది. స్వాత్ నదీ ఆకస్మిక వరదల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది కొట్టుకుపోగా, అందులో 10 మంది మరణించారు. నలుగురు ప్రాణాలతో బయటపడగా.. వరదలో గల్లంతైన మరో నలుగురి జాడ తెలియాల్సి ఉంది. జూన్ 27వ తేదీన జరిగిన ఈ ఘటన తాలుకా వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.పంజాబ్ సియాల్‌కోట్‌కు చెందిన ఓ కుటుంబం మరికొందరు దగ్గరి బంధువులతో కలిసి ఖైబర్ ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఫిజాఘట్ వద్ద స్వాత్ లోయకు పిక్నిక్‌కు వచ్చింది. ఉదయం 8గం.ప్రాంతంలో అల్పాహారం చేస్తుండగా.. పిల్లలు, మహిళలు కొందరు నదీ సమీపంలోకి వెళ్లి సెల్ఫీలు దిగుతున్నారు. ఆ సమయంలో స్వాత్ నదికి ఒక్కసారిగా వరద పోటెత్తింది. దీంతో వాళ్లను బయటకు తీసుకురావాలనే ప్రయత్నంలో.. అంతా వరదలో చిక్కుకున్నారు. ఈలోపు అక్కడికి చేరుకున్న స్థానికులు వారిని రక్షించే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు సహాయం కోసం అధికారులకు సమాచారం అందించారు.అయితే రెండు గంటలు గడిచినా.. సహాయక బృందాలు అక్కడికి రాలేదు. ఈలోపు వరద అంతకంతకు పెరగడం.. వాళ్లు సాయం కోసం ఆర్తనాదాలు చేశారు. ఓ పెద్ద రాయి మీద నిలబడి సాయం కోసం ఆశగా ఎదురు చూశారు. నీళ్లలో జారిపోతున్న తమ వాళ్లను రక్షించుకునేందుకు చివరిదాకా ప్రయత్నించారు. అయినా లాభం లేకపోయింది.మొత్తం 18 మంది అంతా చూస్తుండగానే వరదలో కొట్టుకుపోగా.. నలుగురిని స్థానికులు అతికష్టం మీద రక్షించగలిగారు. ఇప్పటిదాకా 10 మృతదేహాలను అధికారులు వెలికి తీశారు. మృతుల్లో ఆరుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. మరో నలుగురి ఆచూకీ తెలియాల్సి ఉంది.సకాలంలో అధికారులు స్పందించి ఉంటే ప్రాణాలు దక్కేవని స్థానికులు విమర్శిస్తుండగా.. ప్రతికూల వాతావరణంతోనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్ట లేకపోయామని అధికారులు వివరణలు ఇస్తున్నారు. అయితే ఎగువన వర్షాలతో స్వాత్ నదికి వరద క్రమక్రమంగానే పెరిగిందని.. అధికారులు అప్రమత్తం చేసి ఉంటే ప్రాణాలు దక్కి ఉండేవని అక్కడి మీడియా కథనాలను బట్టి తెలుస్తోంది. క్రికెట్ గ్రౌండ్లను ఆరబెట్టేందుకు సైనిక హెలికాప్టర్లను ఉపయోగించిన పాక్ ప్రభుత్వం.. సకాలంలో స్పందించి ఉంటే వాళ్లందరి ప్రాణాలు దక్కి ఉండేవన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# జామాకూ ఔషధమే..

### బరువు తగ్గాలంటే మంచి రెమెడీ..



**జనంసాక్షి:**జామ పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి ఇది అందరికీ తెలిసిన విషయమే. పోషకాలు మెండుగా ఉండే జామ పండుతో ప్రయోజనాలు పొందవచ్చు. కానీ జామ ఆకులు కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.మరి ఇవాల్టి టిప్ ఆఫ్ ది డేలో భాగంగా జామ ఆకులు ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం.జామ ఆకుల్లో అధిక మొత్తంలో ట్యానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. అందువల్ల నోటిపూత, నోటిలో పుండ్లు, చిగుళ్ల వాపు, గొంతు నొప్పి వంటి నోటి సమస్యలతో బాధపడేవారు లేత జామ ఆకుల్ని నమిలినా లేదా లేత ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటితో పుక్కిట పట్టినా మంచి ఫలితాలను పొందవచ్చు.జామ ఆకులు జుట్టుకి దివ్యౌషధంలా పని చేస్తాయి.జుట్టు రాలడాన్ని నివారించడంతో పాటు జుట్టు పెరగడానికి దోహదపడతాయి. సరిపడా జామ ఆకుల్ని శుభ్రం చేసుకుని తగినన్ని నీరు పోసి 15 నిముషాలసేపు మరిగించాలి. చల్లారాక ఆ నీటిని తలపై నెమ్మదిగా అప్లై చేస్తూ బాగా మర్దనా చేయాలి. గంట తరువాత తలస్నానం చేయాలి. తరచుగా ఇలా చేయడం వల్ల వెంట్రుకల కుదుళ్లు గట్టిపడి జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.జామ ఆకులు ఆరోగ్యానికి ముఖ్యంగా, ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, బరువు తగ్గడానికి సహాయపడతాయి జామ ఆకు టీ తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. తద్వారా అధిక బరువునుంచి బయటపడవచ్చు. వీటిల్లోని అధిక యాంటీఆక్సిడెంట్లు ,యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి.జామ ఆకులలోని యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. యాంటీ బాక్టీరియల్ లక్షణాలు హానికరమైన సూక్ష్మజీవులతో పోరాడతాయి మరియు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి, మలబద్ధకం, విరేచనాలు వంటి సమస్యలను తగ్గిస్తాయి, జామ ఆకు టీ తాగడం వల్ల టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయని కొన్ని అధ్యయనాల ద్వారా తెలుస్తోంది.జామ ఆకులలోని యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మొటిమలు, మచ్చలు వంటి సమస్యలను తగ్గిస్తాయి.

## 'బ్యాంకులు అప్పులు ఇవ్వడంపై దృష్టి పెట్టాలి'



కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ అర శాతం తగ్గించడాన్ని అవకాశంగా అందిపుచ్చుకుని, ఉత్పాదక రంగాలకు మరిన్ని రుణాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వ రంగ బ్యాంకులకు (పీఎస్‌బీ) నిర్మలా సీతారామన్ సూచించారు.పీఎస్‌బీల రుణ వృద్ధి మెరుగుపడుతుందని ఆశిస్తున్నట్లు, గత ఆర్థిక సంవత్సరం స్థాయిలో లేదా అంతకు మించిన స్థాయిలో రుణ వృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టుకోవాలని మంత్రి సూచించినట్లు వారు వివరిం చారు. పీఎస్‌బీల ఆర్థిక పనితీరును సమీక్షించేందుకు ఆయా బ్యాంకుల చీఫ్‌లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆమె ఈ మేరకు సూచనలు చేశారు. ఆర్థిక సమ్మిళితత్వం సాధించేందుకు ప్రభుత్వ పథకాల్లో మరింత మంది కస్టమర్లను చేర్చేందుకు కృషి చేయాలని మంత్రి చెప్పారు. తక్కువ వ్యయాలతో కూడుకున్న డిపాజిట్లను సమీకరించే మార్గాలు అన్వేషిం చాలని మంత్రి సూచించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్, పీఎం ముద్రా, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన తదితర పథకాల పురోగతిని ఈ సమావేశంలో సమీక్షించారు. 2025 ఆర్థిక సంవత్స రంలో 12 పీఎస్‌బీల మొత్తం లాభం 26 శాతం వృద్ధి చెంది రూ. 1.78 లక్షల కోట్లకు చేరింది.

## ఫీజు అడగని వైద్యుడు గురించి తెలుసా?

### - మహనీయులు చెలికాని రామారావు



తెలుగునేలపై జన్మించి స్వాతంత్ర్య సంగ్రామంలో పాలుపంచుకున్నవారు ఎందరో ఉన్నారు. వారిలో ఒకరు చెలికాని వెంకట రామారావు మానవత, నిజాయతీ, వినమ్రత, నిబద్ధత వంటి విశిష్ట లక్షణాలతో ఆయన అన్ని తరాలకూ స్ఫూర్తిగా నిలిచారు.రామారావు జులై 15, 1901లో తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం సమీపంలోని కొందెవరంలో జన్మించారు. తూర్పుగోదావరి జిల్లా మొదటి నుంచీ సంఘసంస్కరణోద్యమాలు, విప్లవోద్యమాలకు నెలవు. దీంతో చిన్ననాటి నుంచే ఆ వాతావరణంలో పెరిగారు రామారావు పాఠశాల జీవితంలోనే స్వదేశీ ఉద్యమం వైపు మొగ్గు చూపారు. దేశం పరాయిపాలనలో మగ్గిపోతుంటే తాను చదువుకోవడం ద్రోహమని భావించి చదువుకు స్వస్తి పలికారు. జాతీయ ఉద్యమంలో చేరి 1922లో మొదటిసారి జైలు శిక్ష అనుభవించారు. ఉప్పు సత్యాగ్రహంలోపాల్గొన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు ఆయనను ఎంతగానో ప్రభావితం చేశారు. కందుకూరి దగ్గర పెరిగిన డాక్టర్ కమలమ్మను 1934లో కులాంతర వివాహం చేసుకున్నారు. అనంతరం వైద్యుడిగా ప్రాక్టీసలు ప్రారంభించి పేదలకు సేవలందించారు. వారి నుంచి డబ్బులు తీసుకోకుండా, ఖర్చుల కోసం వారికే కొంత డబ్బు ఇచ్చి పంపేవారు. 1952లో కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా కాకినాడ పార్లమెంటు సభ్యునిగా పోటీ చేశారు. అనారోగ్యం కారణంగా ప్రచారంలో పాల్గొనకపోయినా జనం ఆయన్నే గెలిపించి తొలి లోక్‌సభకు పంపించారు. 84 సంవత్సరాలు జీవించిన రామారావు సెప్టెంబరు 25, 1985న మరణించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 జూన్ 2025
తెలంగాణ



# ఏమైంది.. అమ్మాయిలకు

## వరుస హత్యలపై ప్రజల్లో పెరుగుతున్న ప్రశ్నార్థకం

**ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న సంఘటనలు పెళ్లి అనే వ్యవస్థ పట్ల యువకుల్లో భయం కలిగిస్తున్నాయి. కాబోయే భర్తను, కట్టుకున్న వాడిని, లేదా కుటుంబ సభ్యులను హత్య చేసేందుకు తలచిన భార్యల వార్తలు నిత్యం మీడియాలో వినిపిస్తున్నాయి. ప్రేమ లేకపోయినా, పెద్దల ఒత్తిడి, లేదా కుటుంబ పరువు పేరుతో పెళ్లి చేసుకుని, నెల తిరగకముందే ప్రాణాలు తీస్తున్న దారుణ సంఘటనలు ఒక్కటొక్కటిగా బయటపడుతున్నాయి. "ఇష్టం లేకపోతే ముందుగానే చెప్పొచ్చుకదా? హత్య చేసే స్థాయికి ఎందుకెళ్తున్నారు ?" అంటూ ప్రజల్లో ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి.**

### మనసులో ఏముందో నిర్భయంగా చెప్పండి

అమ్మాయిలు ధైర్యంగా ఉండాలి. తమకు ఎదురయ్యే సమస్యల ను ఎదుర్కొనేందుకు, తమ అభిప్రాయాలను చెప్పడానికి వెనుకాడకూడదు. ముఖ్యంగా, సమస్య ఏదైనా ఉంటే తల్లి దండ్రులకు చెప్పాలి. సమస్యలు వంటి చిన్న, పెద్ద సమస్య అయినా, వాటిని దాచిపెట్టకుండా, ధైర్యంగా ఎదుర్కొనేందుకు ప్రయత్నించాలి. ఎవరికీ భయపడకుండా, మీ మనసులో ఏముందో నిర్భయంగా చెప్పండి. మీలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. మీకు ఏవైనా సమస్యలు, ఇబ్బందులు ఎదురైతే, వాటిని ఎదుర్కొనేందుకు మహిళల కోసం పని చేసే సహాయక బృందాలు ఎన్నో ఉన్నాయి. సమస్య ఏదైనా ఉంటే, వారి సహాయం కోరడానికి వెనుకాడకండి. సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండండి. వ్యక్తిగత సమాచారాన్ని పంచుకు నేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. గుర్తుతెలియని వ్యక్తులతో మాట్లాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. అమ్మాయిలు ధైర్యంగా ఉండటం అనేది వారి వ్యక్తిగత ఎదుగుదలకు, సమాజంలో గౌరవంగా బ్రతకడానికి చాలా అవసరం.



**లక్ష్మిదేవి**
**– జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రతినిధి**



**రాజోలి, జూన్ 28 (జనంసాక్షి) :**
పెళ్లి అనేది రెండు హృదయాల మధ్య ఏర్పడే బంధం..అది నాటకం కాదు, ఒత్తిడికి లోనవ్వాల్సిన వ్యవస్థ అయితేనేం ? ఇష్టం లేకపోయినా, నాటకంగా మాయ చేసిన తర్వాత హత్యలు చేయడం నేరమే కాదు, మానవత్వానికీ తూటాలే. ఒకరిని ప్రేమించకపోతే నో చెప్పడం సహజం. కానీ, "పెళ్లొద్దని చెప్పండి.. ప్రాణాలు ఎందుకు తీస్తున్నారు?" అనే ప్రశ్న నేటి సమాజంలో ఎంతగా మార్పు అవసరమో చూపిస్తోంది. సంస్కారం పేరుతో తగిన అవగాహన లేకుండా చేసేవి ఒత్తిళ్లే కాని కుటుంబాలుగా మారలేవు.

**ఇటీవల భర్తలను చంపిన భార్యలే ఇందుకు కారణం**

తెలుగు రెండు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన హనీమూన్ హత్య, గద్వాల్లో ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ హత్య, హైదరాబాద్లో యువకుడిని ప్రేమించిన బాలిక తల్లిని చంపిన హత్యలు చర్చనీయాంశంగా మారాయి. పెళ్లొద్దని చెబితే పోలా..విడిపోతే సరిపోలా..చంపడం, చంపించ డం ఎందుకు ? ఇవన్నీ వరుసగా జరిగిన ఘటనలు..వీటిని చూస్తుంటే సమాజంలో నేర ప్రవృత్తి ఎంతగా పెరుగుతోందో చాటుతోంది.. అందులోనూ మహిళల పాత్ర ఉండడమే ఆందోళన కలిగిస్తోంది.

సమాజంలో జరుగుతున్న కొన్ని ఘటనలు చూస్తుంటే ఒళ్లు గగుర్పొడుస్తోంది. యువకుడిని ప్రేమించిన బాలిక తల్లిని చంపించింది. బ్యాంకు ఉద్యోగితో అక్రమ సంబంధం ఉన్న యువతి..దానిని దాచి అమాయక వ్యక్తిని పెళ్లాడి..ఆ తర్వాత అతడిని హతమార్చేందుకు పథకం వేసింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను చంపించింది భార్య. ఇవన్నీ వరుసగా జరిగిన ఘటనలు.. వీటిని చూస్తుంటే సమాజంలో నేర ప్రవృత్తి ఎంతగా పెరుగుతోందో చాటుతోంది..అందులోనూ మహిళల పాత్ర ఉండడమే ఆందోళన కలిగిస్తోంది. గతంలోనూ ఇలాంటివి కొన్ని ఘటనలు జరిగాయి. తాజాగా హైదరాబాద్, గద్వాల వరుసగా చోటుచేసుకున్నవి కావడంతో చర్చనీయాంశంగా మారాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్ హత్య ఉదంతం పెద్ద కలకలమే రేపింది. ఒకసారి ఆగిపోయిన వివాహాన్ని అతడు తిరిగి చేసుకోవడం ఏమిటో...? ఐదుసార్లు హత్యాయత్నాలు తప్పి ఆరోసారి దొరికిపోవడం ఏమిటో? వైవాహిక జీవితం బాగుంటుందని భావిస్తున్న తరుణంలో అతడు ప్రాణాలు కోల్పోవడం ఏమిటో..? అని అందరినీ కలచివేసింది.

**వివాహేతర సంబంధాలు మత్తులాంటివి**

ఇటీవల వెలుగులోకి వస్తున్నా కొన్ని ఘటనలే..! ఇలాంటివి ఇంకా ఎన్నో..? వీటి నేపథ్యంలోనే పెళ్లివద్దని చెబితే పోలా..లేదా భర్తతో విడిపోతే పోలా..? కట్టుకున్నవారిని చంపించడం, చంపడం ఎందుకు? అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మరోవైపు వివాహేతర సంబంధా లు అనేవి మత్తులాంటివి. అందులో మునిగినవారు జరగబోయే అనర్థాలను తెలుసుకోలేరు. ఆ మత్తే నేరాలకు దారితీస్తుంది. ఇక అక్రమ సంబంధాల మత్తులో ఉన్నవారు తమ కుటుంబం పరిస్థితి ఏమిటో ఆలోచించడం లేదు. కట్టుకున్నవారినే కాదు కన్నవాళ్లను కూడా చంపేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఇలా తాము నేరాల్లో చిక్కుకుంటే కుటుంబం పరువు ఏమవుతుంది? అనేది ఊహించడం లేదు. హత్యలు చేసే, చేయించే ధైర్యం ఉన్నప్పుడు.. ఇష్టం లేదని విడిపోయే సాహసం చేయలేరా? అనే ప్రశ్నలు వస్తున్నాయి.

## సారూ.. మా కుల బహిష్కరణకు రెండున్నరేండ్లు

### నిజామాబాద్ జిల్లాలో కుల బహిష్కరణ

- ఫిర్యాదు చేసిన కదలని అధికారులు
- ఆదేశాలతో సరి... చర్యలు శూన్యం
- రెండున్నరెండ్లుగా మనోవేదన భరిస్తున్న భాదిత కుటుంబం
- అవమానంతో ఇంటి పెద్ద, మాజీ సర్పంచ్ మృతి
- ఇంకా దొరకని న్యాయం... రక్షించండంటూ వేడుకోలు
- సుద్దులం గ్రామంలో బాధిత కుటుంబాల ఆవేదన



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 28 (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లా, డిచ్పల్లి మండలం, సుద్దులం గ్రామంలో దుంపల శంకర్, దుంపల గంగాధర్ కుటుంబాలు గత రెండున్నర సంవత్సరాలుగా బెస్త సంఘం చేత కుల బహిష్కరణకు గురవుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తమ గోడు వెల్లడిస్తూ, తమ తండ్రి శివయ్య, దుంపల నారాయణల భూమి వివాదం పంచాయతీ సంఘానికి చేరడంతో, సంఘం వారు పీజు తీసుకొని, లక్ష రూపాయల అడ్వాన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారని తెలిపారు. డబ్బులు లేవని చెప్పినప్పటికీ, సంఘం వారు వినకుండా కుల బహిష్కరణ చేశారని ఆరోపించారు. భూమి విషయంలో సర్వే ద్వారా పరిష్కరించుకుంటామని చెప్పినా, సంఘం వారు దానిని పట్టించుకోకుండా ఈ రెండు కుటుంబాలను బహిష్కరించారని వాపోయారు.

కుల పెద్దలైన కస్ప శ్రీనివాస్, దుంపల శ్రీనివాస్, దుంపల గణేష్, ముత్యం రాజేందర్, ముత్యం శేషాద్రి, ముత్యం దుర్గ దాస్, ముత్యం గణేష్, సుంచు శంకర్, ముత్యం బాబు తదితరులు 50 వేల రూపాయల డిపాజిట్ చెల్లిస్తేనే సమస్యను చర్చిస్తామని, లేకుంటే సంఘం నుండి బహిష్కరిస్తామని బెదిరించారని బాధితులు తెలిపారు. న్యాయం కోసం ఎవరికైనా చెప్పితే డిపాజిట్ మొత్తం పెరుగు తుందని బెదిరించినట్లు ఆరోపించారు. బాధితుల తండ్రి శివయ్య, గతంలో ఏడు సంవత్సరాలు గ్రామ సర్పంచ్గా సేవలందించినప్పటికీ, కుల పెద్దలు ఆయనను కూడా బహిష్కరించారని, దీంతో ఆయన మనోవేదనతో మూడు నెలల తర్వాత మరణించారని తెలిపారు. శివయ్య మరణానంతరం అంత్యక్రియ లు చేయాలని కోరినప్పుడు, కుల పెద్దలు అందుకు నిరాకరించి, కాళ్లు పట్టుకుంటేనే దహన సంస్కారాలు చేస్తామని బెదిరించారని ఆరోపించారు. దీంతో, ఇతర సంఘాల గ్రామస్తులు సహకరించి అంత్యక్రియలు నిర్వహించారని, అయితే సంఘం సభ్యులు ఎవరూ హాజరు కాలేదని, హాజరైతే 10 వేల రూపాయల జరిమానా విధిస్తామని బెదిరించారని బాధితులు తెలిపారు.

అప్పటి నుండి, ఈ కుటుంబాలను చెరువులో చేపలు పట్టకుండా, గంగమ్మ పండుగలో బోనాలు ఎత్తడానికి అనుమతించకుండా, సంఘం భవనంలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాక, గ్రామంలోని షాపులు, కిరాణా దుకాణాల్లో సామాన్లు ఇవ్వకుండా ఆంక్షలు విధించారని, హోటళ్లలో లేదా షాపుల్లో ఈ కుటుంబ సభ్యులు కనిపిస్తే వారిని వెళ్లిపోవమని బెదిరిస్తున్నారని, ఎవరైనా మాట్లాడితే లక్ష రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారని తెలిపారు.

ఈ విషయంపై 09.01.2023న జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. ఆర్డీఓ, డిచ్పల్లి తాసిల్దార్, ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు వచ్చినప్పటికీ, కుల పెద్దలు ఎటువంటి పరిష్కారం చేయకుండా, దరఖాస్తు ఇచ్చారని మరింత కట్టుబాట్లు విధించారని ఆరోపించారు. బాధితులు జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్లను కుల పెద్దలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. లేకుంటే, తమ చావులకు అనుమతి ఇవ్వాలని ఆవేదనతో కోరుతున్నారు.

## పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**పరకాల, జూన్ 25 (జనం సాక్షి):** పరకాల పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం రోజున స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వర్షాకాల సీజన్లో పట్టణంలో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్ మిషన్లు, స్ప్రేలను కొనుగోలు చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో సిసి రోడ్డు నిర్మించాలని, చెత్త సేకరణకు వినియోగించే వాహనాల మెయింటినెన్స్ కు వార్షిక పద్దునుంచి నిధులను వాడుకోవాలని తెలిపారు. పారిశుధ్య సిబ్బంది యొక్క ఫోన్ నెంబర్లు అన్ని వార్డులలో డిస్ప్లే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే సుష్మ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీల పోస్టర్ను ఆవిష్కరించిన కలెక్టర్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :**
కరీంనగర్ వేదికగా జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జూలై 12, 13 తేదీల్లో జరుగనున్న 3వ ఆల్ ఇండియా జూనియర్ చెస్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ను శనివారం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంపు కార్యాల యంలో ఆవిష్కరించి మాట్లాడారు. చిన్నారుల మేదస్సు కు పదను పెట్టే క్రీడ చదరంగం అని అన్నారు. చెస్ క్రీడల్లో రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. కరీంనగర్ లో జరగనున్న ఆల్ ఇండియా పోటీలను అట్టహాసంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. మూడవ సారి ఆల్ ఇండియా చెస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్కు జీనియస్ చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ వివరించారు. పోటీలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పోటీలను స్విస్ లీగ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, జిల్లా క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి కాళీ చరణ్, భరద్వాజ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.







## అక్రమంగా మోరం తవ్వకాలు

**రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 28 (జనంసాక్షి) :**
వేములవాడ అర్బన్ మండలం పాత కోదుముంజ రామప్ప ఆలయ సమీపంలో అర్ధరాత్రి మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి.రాత్రిపూట యధేచ్ఛగా సాగుతున్న అక్రమ మట్టి రవాణాపై టాస్క్ఫోర్స్ అధికారులు పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు.రామప్ప వద్ద మట్టి తవ్వకాలు గుట్టురట్టు కావడంతో, జిల్లా ఎస్పీ ఆదేశాలతో టాస్క్ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ దాడిలో మొత్తం పది టిప్పర్లతో పాటు రెండు హిటాచి జెసిబీలు,ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వుతూ తరలిస్తున్న అక్రమదారుల తంతును పోలీసులు పట్టు పడడంతో, మట్టి మాఫియాలో ఆందోళన మొదలైంది.


అక్రమంగా మట్టిని తరలిస్తూ పర్యావరణానికి ముంపు కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించా రు. జిల్లాలో మట్టి రవాణా పేరుతో ప్రభుత్వ సంపదను దోచుకుంటున్న వారి మీద దర్యాప్తు కొనసాగుతోంది. ఇలాంటి చర్యలతో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందన్న ఆశ ప్రజల్లో వ్యక్తమవుతోంది.

## టీజీసీహెచ్ఈ, టి-సాట్ ఆధ్వర్యంలో స్పెషల్ లైవ్

**టి-సాట్, జూన్ 28 (జనంసాక్షి) :**



తెలంగాణ ఉన్నత విద్యామండలి (టి.జి.సి.హెచ్.ఇ), టి-సాట్ (తెలంగాణ స్కిల్స్ అకడమిక్స్ అండ్ ట్రైనింగ్) ఆధ్వర్యంలో ఇంటర్ పూర్తిచేసుకుని ఉన్నత విద్య కోసం అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ) లో వివిధ కోర్సులోకి వెళ్లేవిద్యార్థుల కోసం ఈ నెల 30వ తేదీ సోమవారం రోజున ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్య పూర్తి చేసుకుని 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉన్నత చదువుల కోసం ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ తదితర కోర్సుల ఎంపికలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు స్పెషల్ లైవ్ ప్రొగ్రామ్ నిర్వహిస్తున్నామని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. టీజీసీహెచ్ఈ, టి-సాట్ సంయుక్తంగా నిర్వహించే ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం సోమవారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు టి- సాట్ నిపుణ ఛానల్లో రెండు గంటల పాటు కొనసాగుతుందన్నారు. ఈ ప్రత్యక్ష ప్రసారానికి ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి.బాలకృష్ణారెడ్డి సలహాలు-సూచనలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు నేరుగా సంభాషించ వచ్చని తెలిపారు. ప్రత్యేక ప్రసార కార్యక్రమంలో వైస్-ఛైర్మన్లు ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం. ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ తమ తమ సబ్జెక్టులపై విద్యార్థులకు అవగా హన కల్పిస్తారని సీఈవో వివరించారు. ఉన్నత చదువుల కోసం వెళ్లే విద్యార్థులు లైవ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సలహాలు-సూచనల కోసం 040-23540326/726 టోల్ ఫ్రీ నెం.1800 425 4039 నెంబర్లకు ఫోన్ చేయాలని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి సూచించారు.



## సింగరేణి కార్మికుడికి ప్రమాద బీమా అందజేత

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- కుటుంబానికి కోటి 20 లక్షలు రూపాయల చెక్కు అందజేత
- పాల్గొన్న సీఎం డి బలరాం నాయక్

**భూపాలపల్లి, జూన్ 28 (జనం సాక్షి):** సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం. సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కును అందజేసిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, మహాత్మా జ్యోతిరావ్ ఫూలే ప్రజా భవన్ లో శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలవుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన గని కార్మికుని కుటుంబానికి రూ.1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో చెక్కును మృతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెండ్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెండ్రి రంజిత్ కుమార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జీతం ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామినీగా ఉన్న భార్య లతకు రూ.1.2 కోట్ల ప్రమాద బీమా కింద చెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. సింగరేణి సంస్థలో అమలు జరుపుతున్న రూ.1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయ మైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ వినీలా, ఎస్బీఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డిఎం సుభాని పాల్గొన్నారు.

## మంథని సమగ్రాభివృద్ధికి అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

- రైతులు ఎరువులు, విత్తనాల సరఫరా గురించి ఆందోళన చెందవద్దు
- విద్యుత్ శాఖలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ఏర్పాటు
- పైలట్ ప్రాజెక్టుగా ఒక రేషన్ షాపు వద్ద సూపర్ మార్కెట్ ఏర్పాటు
- ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు చేపట్టాలి
- నాలుగు మండలాల అభివృద్ధి పనులపై మంత్రి డి. శ్రీధర్ బాబు సమీక్ష





**మంథని, జూన్ 28, 2025 (జనంసాక్షి):** మంథని నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం అధికారులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్బాబు ఆదేశించారు. శనివారం మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి నాలుగు మండలాల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. విద్యుత్, పౌరసరఫరాలు, సింగరేణి, జాతీయ రహదారుల భూ సేకరణ, వైద్యం, మిషన్ భగీరథ, గ్రామీణ అభివృద్ధి, విద్య, నీట పారుదల శాఖల పనితీరును సంబంధిత అధికారులు వివరించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాల స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉందని, దుష్ప్రచారంపై ఆందోళన చ్చెవద్దని స సూచించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సబ్స్టేషన్లు, అదనపు విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గంగదేవిపల్లిలో సబ్స్టేషన్ నిర్మాణానికి వారంలో శంకుస్థాపన, మచ్చుపేటలో 132 కేవీ సబ్స్టేషన్ ఏర్పాటు చేయాల ని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులను వెంటనే సరిచేయాలని, రాబోయే మూడు నెలలు విద్యుత్ సరఫరా కీలకమని అధికారులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సన్న బియ్యం సరఫరాపై ప్రజల స్పందన తెలుసుకోవాలని, 1,417 నూతన రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని, ధాన్యం కొనుగోలులో కోతలకు ఆస్కారం లేకుండా చూడాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా రేషన్ షాపు వద్ద సూపర్ మార్కెట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ను ఆదేశించారు.

మంథని ఆసుపత్రిలో రోగులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయడం నిలిపివేసి, వచ్చే రోగులను తప్పనిసరిగా చికిత్స చేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు, ఆసుపత్రి పనితీరు మెరుగుదలపై వచ్చే నెలలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. మంథని పట్టణంలో త్రాగునీటి సరఫరా స్థిరీకరణకు మిషన్ భగీరథ తో పాటు పాత వ్యవస్థ పునరుద్ధరణకు ప్రతిపాదనలు వారంలో సమర్పించాలని సూచించారు. ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు ను యుద్ధప్రాతిపదికన నెలలోపు పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకం కింద కాల్వల డీసిల్టింగ్ రెగ్యులర్గా చేపట్టాలని ఆదేశించా రు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల డీపీఆర్లను వేగవంతం చేయాలని, అటవీ అనుమతులు, డీపీఆర్ రూపకల్పన సమాంతరం గా జరగాలని సూచించారు. పోడు భూముల పట్టాదారులను ఇబ్బ ంది పెట్టవద్దని, అటవీ నరికివేత జరగకుండా జాగ్రత్త వహించాలని, గ్రామీణ బస్సు రూట్లను కనీసం 10 రోజులు నడపాలని, మంథని డిపో బస్టాండ్ ఆధునీకరణకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష: సుందిళ్ళ గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూముల పరిహారం కోసం ఎంజాయ్ మెంట్ సర్వే పూర్తి చేసి, గ్రామసభలో 52 మంది రైతులకు వారంలో పరిహారం అందజేస్తామని, జాతీయ రహదారి భూ సేకరణలో 80% అవార్డు పాస్ చేసినట్లు తెలిపారు. రామగిరి, ముత్తారం, మంథని మండలాల్లో రూ.4 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సురేష్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అప్పుడు సూర్య.. ఇప్పుడు మంధాన

ఇంగ్లండ్ పర్యటనలో భారత క్రికెటర్లు సరికొత్త రికార్డులతో సందడి చేస్తున్నారు. తొలి టెస్ట్‌లో రిషభ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలతో రెండో వికెట్‌కీపర్‌గా చరిత్ర సృష్టించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలి మ్యాచ్‌లోనే శతకంతో తన బ్యాటింగ్ శక్తిని చాటాడు. ఇప్పుడు మహిళా క్రికెటర్ స్మృతి మంధాన టీ20లో మెరుపు సెంచరీతో చెలరేగింది. నాటింగ్‌హమ్‌లోని ట్రెంట్‌బ్రిడ్జ్‌లో జరిగిన తొలి టీ20లో ఇంగ్లండ్ బౌలర్లను ఆమె బౌండరీలతో ముంచెత్తింది. కేవలం 51 బంతుల్లో మూడంకెల స్కోర్ చేసి, పలు రికార్డులను నమోదు చేసింది.
అదే మైదానంలో మూడేళ్ల క్రితం సూర్యకుమార్ యాదవ్ 55 బంతుల్లో 117 పరుగులతో టీ20 శతకం సాధించి, ఇంగ్లండ్ బౌలింగ్‌పై విరుచుకుపడ్డాడు. అతడి తరహాలోనే మంధాన 62 బంతుల్లో 112 పరుగులతో టీమిండియా భారీ స్కోర్‌కు దోహదపడింది. ట్రెంట్‌బ్రిడ్జ్‌లో టీ20 ఫార్మాట్‌లో శతకం సాధించిన భారత క్రికెటర్లుగా సూర్యకుమార్ యాదవ్, స్మృతి మంధాన చరిత్రలో నిలిచారు. ఐదు టీ20ల సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో భారత మహిళల జట్టు భారీ స్కోర్ నమోదు చేసింది. ట్రెంట్‌బ్రిడ్జ్‌లో కెప్టెన్ స్మృతి మంధాన (112) అద్భుత శతకంతో రాణించగా, హర్లీన్ డియోల్ (43) కూడా విజృంభించింది. ఈ ఇద్దరి ఆకర్షణీయ బ్యాటింగ్‌తో భారత జట్టు 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసి, టీ20లో టీమిండియా రెండో అత్యధిక స్కోర్ నమోదు చేసింది. ఈ భారీ లక్ష్యంతో ప్రత్యర్థి ఇంగ్లండ్‌పై ఒత్తిడి పెంచింది.



# మంధాన, చరణి విజృంభణ

**తొలి టీ20లో భారత మహిళల జట్టు ఘన విజయం!**

- సూర్య తర్వాత మంధాన మెరుపులు
- ట్రెంట్‌బ్రిడ్జ్‌లో భారత క్రికెటర్ల రికార్డుల వర్షం

**నాటింగ్హామ్:** ఐదు టీ20ల సిరీస్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు దూకుడైన ప్రదర్శనతో శుభారంభం చేసింది. నాటింగ్‌హమ్‌లోని ట్రెంట్‌బ్రిడ్జ్‌లో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించి, భారత్ జయభేరి మోగించింది. కెప్టెన్ స్మృతి మంధాన (112) అద్భుత శతకంతో టీమిండియా భారీ స్కోర్ సాధించగా, బౌలింగ్‌లో స్పిన్నర్ శ్రీ చరణి (4-12) విజృంభించి ఇంగ్లండ్‌ను 113 పరుగులకే కట్టడి చేసింది. ఫలితంగా, 97 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్ నాట్ సీవర్ బ్రంట్ అర్ధ శతకంతో పోరాడినప్పటికీ, ఆమె ఔటైన తర్వాత ఆతిథ్య జట్టు త్వరగా కుప్పకూలింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది
అయిదు టీ20ల సిరీస్లో భాగంగా ఇంగ్లాండ్ మహిళల జట్టు, భారత్ మధ్య తొలి మ్యాచ్ టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా భారీ స్కోరు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. కెప్టెన్, ఓపెనర్ స్మృతి మంధాన (112* 62 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లు) శతకంతో విరుచుకు పడింది. హర్లీన్ డియోల్ (43* 23 బంతుల్లో 7 ఫోర్లు), షెఫాలీ వర్మ (20), రిచా ఘోష్ (12) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో లారెన్ బెల్ 3, ఆర్లోట్, ఎకిల్స్టోన్ చెరో వికెట్ పడగొట్టారు.
మంధాన షెఫాలీ తొలి వికెట్కు 77 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆరంభం నుంచి నిలకడగా బౌండరీలు బాదిన స్మృతి.. ఎకిల్స్టోన్ వేసిన ఏడో ఓవర్లో రెండు సిక్సు బాదింది. ఈ క్రమంలోనే 27 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకుంది. ఆర్లోట్ బౌలింగ్లో షెఫాలీ వెనుదిరిగింది. తర్వాత వచ్చిన హర్లీన్ దూకుడుగా ఆడింది. లిన్సే స్మిత్ వేసిన పదో ఓవర్ లో మూడు బౌండరీలు రాబట్టింది. జోరు కొనసాగించిన మంధాన.. లారెన్ బెల్ వేసిన 16 ఓవర్ లో వరుసగా రెండు ఫోర్లు కొట్టి టీ20 తొలి శతకం (51 బంతుల్లో) అందుకుంది. అదే ఓవర్ లో చివరి బంతికి హర్లీన్ ఔటైంది. దీంతో 94 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. చివరి నాలుగు ఓవర్లలో భారత్ 39 పరుగులు చేసి మూడు వికెట్లు కోల్పోయింది. మంధాన చివరి ఓవర్లో ఔటైంది.
ఈసీబీ సెలెక్ట్ ఎలెవన్ జరిగిన టీ20 వార్మప్ మ్యాచ్లో రెగ్యులర్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తలకు గాయమైంది. ముందు జాగ్రత్త చర్యగా ఇంగ్లాండ్ తొలి టీ20కి హర్మన్ ప్రీత్కు విశ్రాంతి ఇచ్చారు. మంధాన సారథ్య బాధ్యతలు చూస్తోంది.

- రెండో ప్లేస్ దక్కించుకున్న ఇంగ్లాండ్
- ఐదో స్థానంలో కొనసాగుతోన్న టీమ్ఇండియా
- వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకులు విడుదల
- చరిత్ర సృష్టించిన ట్రావిస్ హెడ్

# అగ్రస్థానంలో ఆస్ట్రేలియా



ఈ మ్యాచ్‌లో ఆసీస్ 159 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. టెస్ట్ క్రికెట్‌కు ఆదరణ పెంచాలనే ఉద్దేశంతో ఐసీసీ 2019లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించింది. ట్రావిస్ హెడ్ 50 మ్యాచ్‌లు ఆడి 3,233 పరుగులు చేశాడు.

2027 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ పాయింట్ల టేబుల్ వచ్చేసింది. కొత్త సైకిల్‌కు సంబంధించిన పాయింట్స్ టేబుల్‌ను ఐసీసీ శనివారం విడుదల చేసింది. ఇందులో ఆస్ట్రేలియా 100 పాయింట్ పర్సెంటేజీతో అగ్రస్థానంలో ఉండగా, అంతే పర్సెంటేజీతో ఇంగ్లాండ్ రెండో ప్లేస్ దక్కించుకుంది. శ్రీలంక, బంగ్లాదేశ్ ఆ తర్వాత వరుస స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న టీమ్ఇండియా ఇటీవల తొలి టెస్టులో ఓడింది. దీంతో ఒక మ్యాచ్ ఆడిన భారత్ ఇంకా పాయింట్ల ఖాతా తెరవలేదు. సున్నా పాయింట్ పర్సెంటేజీతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటికే ఓ మ్యాచ్ ఆడినందున టీమ్ఇండి యా ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఇక 2025-27 డబ్ల్యూటీసీ సైకిల్ ఇటీవల ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో పోటీ పడుతోంది. మరోవైపు ఆస్ట్రేలియా- వెస్టిండీస్, శ్రీలంక-బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌ల్లో వేర్వేరుగా తలపడుతు న్నాయి. ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఆసీస్, ఇంగ్లాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్ పాయింట్ల ఖాతా తెరిచాయి. ఆస్ట్రేలియా ప్రస్తుతం వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ ఆడుతోంది. తొలి టెస్టులో 159 పరుగుల తేడాతో ఆసీస్ నెగ్గింది. ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్‌లో 10 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న తొలి ఆటగాడిగా నిలిచాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 50 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. ఇప్పటి వరకు 10 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్స్ అందుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో ట్రావిస్ హెడ్(59, 61) హాఫ్ సెంచరీలతో రాణించి ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో నిలిచాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్న జాబితాలో ట్రావిస్ హెడ్(10) తర్వాత బెన్ స్టోక్స్(5), జోరూట్(5), హ్యారీ బ్రూక్(4) ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. అనంతరం వెస్టిండీస్ 190 పరుగులు చేసింది. 10 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో 310 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(61), బ్యూ వెబ్‌స్టర్(63), అలెక్స్ క్యారీ(65) హాఫ్ సెంచరీలతో రాణించారు.
షమర్ జోసెఫ్(5/87) ఐదు వికెట్లు పడగొట్టాడు. ఆసీస్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 141 పరుగులకే ఆలౌటైంది. షమార్ జోసెఫ్(44) టాప్ స్కోరర్‌గా నిలవగా.. జస్టిన్ గ్రీవ్స్(38), జాన్ క్యాంప్‌బెల్(23), కీసే కార్టీ(20) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్ చేశారు. అయితే ఈ మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ తీసుకున్న నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. రెండు ఇన్నింగ్స్‌ల్లో హాఫ్ సెంచరీలు నమోదు చేసిన ట్రావిస్ హెడ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్.. జూలై 3 నుంచి ప్రారంభం కానుంది.

# అరంగేట్రంలోనే మెరుపు శతకం

## లుహాన్ డ్రె ప్రిటోరియస్ చరిత్ర సృష్టి



అంతర్జాతీయ క్రికెట్‌లో మరో నక్షత్రం ఉదయించాడు. దక్షిణాఫ్రికా యువ క్రికెటర్ లుహాన్ డ్రె ప్రిటోరియస్ (19 ఏళ్లు) తన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే మెరుపు సెంచరీతో చరిత్రలో నిలిచాడు. శనివారం జింబాబ్వేతో బులావాయోలోని క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన తొలి టెస్టులో అరంగేట్రం చేసిన ప్రిటోరియస్, విధ్వంసక బ్యాటింగ్‌తో 61 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు.
జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఈ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటర్, 25 పరుగులకే 3 వికెట్లు పడిన ఒత్తిడి పరిస్థితిలో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగో బంతికే సిక్సర్‌తో దూకుడు ప్రదర్శించిన అతడు, 54 బంతుల్లో అర్ధ శతకం, 112 బంతుల్లో రెండు సిక్సర్లు, ఏడు ఫోర్లతో సెంచరీ సాధించాడు. దక్షిణాఫ్రికా తరపున అరంగేట్రంలో వేగవంతమైన శతకం బాదిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఈ ఘనతతో గ్రేమ్ పొలాక్ రికార్డును అధిగమించిన ప్రిటోరియస్, చిన్న వయసులో శతకం సాధించిన దక్షిణాఫ్రికా క్రికెటర్‌గా గుర్తింపు పొందాడు. అరంగేట్రంలో శతకం బాదిన ఏడో సఫారీ క్రికెటర్‌గా చరిత్ర పుస్తకాల్లో చోటు దక్కించుకున్నాడు. గతంలో విల్లగోబై, కొట్జీ, రుడాల్ఫ్, బారీ రిచర్డ్స్, జాక్వెస్ రుడాల్ఫ్‌లు ఈ ఘనత సాధించగా, ప్రిటోరియస్ వేగవంతమైన సెంచరీతో స్టియాన్ వాన్ జైల్ (2014, 129 బంతులు) మరియు అల్విరో పీటర్సన్ (2010, 160 బంతులు) రికార్డులను అధిగమించాడు. అండర్-19 క్రికెట్‌లో తన బ్యాటింగ్‌తో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించిన ప్రిటోరియస్, జింబాబ్వే పర్యటనకు ఎంపికై తొలి టెస్టులోనే తన సత్తా చాటాడు.

## తొలి టెస్ట్‌లో వెస్టిండీస్ పై ఆస్ట్రేలియా విజయం

**159 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ**

వెస్టిండీస్ పర్యటనను ఆస్ట్రేలియా విజయంతో ప్రారంభించింది. బ్రిడ్జ్‌టౌన్ వేదికగా శుక్రవారం ముగిసిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 159 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన 301 పరుగుల లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 141 పరుగులకే ఆలౌటైంది. షమార్ జోసెఫ్ టాప్ స్కోరర్‌గా నిలవగా.. జస్టిన్ గ్రీవ్స్ (38), జాన్ క్యాంప్‌బెల్(23), కీసే కార్టీ(20) మాత్రమే డబుల్ డిజిట్ స్కోర్ చేశారు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్(5/43) ఐదు వికెట్లతో విండీస్ పతనాన్ని శాసించాడు. నాథన్ లయన్ రెండు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్ చెరో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. అనంతరం వెస్టిండీస్ 190 పరుగులు చేసింది. 10 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో 310 పరుగులు చేసింది. ట్రావిస్ హెడ్(61), బ్యూ వెబ్‌స్టర్(63), అలెక్స్ క్యారీ(65) హాఫ్ సెంచరీలతో రాణించారు. షమర్ జోసెఫ్(5/87) ఐదు వికెట్లు పడగొట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ తీసుకున్న నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి.





# రోడ్డుపై ఇల్లు నిర్మాణానికి అనుమతి ఇచ్చిన అధికారులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28 (జనంసాక్షి) :**
కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 19 వార్డు శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం పక్కన గల 30 పీట్ల రోడ్డులో మల్యాల శ్రీకాంత్ అనే వ్యక్తి 30 పిట్ల రోడ్డుపైన ఇల్లు నిర్మిస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 30 ఫీట్ల రోడ్లలో అటు ఇటు సైడు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నా మని,30 పిట్ల నడిరోడ్డు పైన ఇల్లు నిర్మించడం ఏంటి అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దీనిపైన పట్టణ టిపిఓను అడుగుతే అతనికి ప్లాట్ సంబంధించిన డాక్యుమెంట్స్ ఉన్నాయని అందుకే ఇల్లు నిర్మించుకో వడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని అంటున్నాడని, తెలిపారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్‌కు తెలియచేయడం జరిగిందని, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అయినా కూడా మల్యాల శ్రీకాంత్ ఇల్లు నిర్మించడం ఆపడం లేదని, 30 పిట్ల రోడ్లలో ఇల్లు నిర్మించుకుంటే కాలానివాసులు ఎక్కడినుండి నడవాలని, శ్రీ కాలభైరవ స్వామి వారి దేవాలయానికి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా చెప్పాలంటే పైన విద్యుత్ తీగలు ఉన్నాయి, అలా ఉంటే అనుమతి కూడా ఇవ్వద్దు కానీ, కరెంటు మీటర్ కు అనుమతి ఇచ్చారని, అందుకే అతను నడిరోడు పైన బోరు వేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇక్కడికి వచ్చి ఇల్లు నిర్మిస్తున్న విధానాన్ని చూసి వెంటనే నిర్మిస్తున్నటువంటి ఇల్లును నిలిపివేయాలని కోరారు. ముఖ్యంగా చెప్పాలంటే ఈ ఇంటి నిర్మాణాన్ని ఇందిరమ్మ పథకంలో అధికారులు ఓకే చేశారని, ఇందిరమ్మ పథకం కిందనే ఇల్లును నిర్మిస్తున్నారని కాలానివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు స్పందించి, నడిరోడ్డు పైన ఇంటిని నిర్మిస్తున్న ఇల్లును నిలిపివేయాలని కోరారు.

# గంజాయి ముఠా పట్టివేత

- చింతలపాలెం మండలం దొండపాడులో నలుగురు అరెస్ట్
- 2.7 కేజీలు గంజాయి స్వాధీనం



**చింతలపాలెం (జనంసాక్షి) :**
గంజాయికి బానిసైన ఐదుగురు యువకులు చివరికి ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారంలోకి అడుగుపెట్టిన ఈ ముఠా చిత్తుగా పట్టుబడింది.
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు, గాంధీనగర్ తండా గ్రామాలకు చెందిన ముడవత్ అశోక్,కొత్తపల్లి నాగార్జున, నంబూరి రత్నాకర్ రెడ్డి,వేముల నాగరాజు, కేతవరపు సాయి అనే ఐదుగురు స్నేహితులు మూడు సంవత్సరాలుగా గంజాయికి అలవాటు పడి సేవిస్తూ,ఇప్పుడు వ్యాపారంగా మారుద్దామన్న ఉద్దేశంతో పెద్ద ప్లాన్ వేసారు. ఇందులో భాగంగా బైక్ మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు వెళ్లి గుర్తుతెలియని వ్యక్తులచే ఐదు కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. అనంతరం దొండపాడు గ్రామంలోని ఖాళీ స్థలంలో దాన్ని దాచి పెట్టారు. ఆ గంజాయిని పంచుకునే క్రమంలో పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితుడు కేతవరపు సాయి తన బైక్‌పై రెండు కేజీల గంజాయితో పరారయ్యాడు.
ముడవత్ అశోక్ వద్ద 1.240 కేజీలు గంజాయి, ఒక సెల్ ఫోన్ కొత్తపల్లి నాగార్జున వద్ద 530 గ్రాములు గంజాయి, ఒక సెల్ ఫోన్, స్కూటీ. నంబూరి రత్నాకర్ రెడ్డి వద్ద 500 గ్రాములు గంజాయి,ఒక సెల్ ఫోన్, వేముల నాగరాజు వద్ద 514 గ్రాములు గంజాయి,ఒక సెల్ ఫోన్, మొత్తంగా 2.784 కేజీల గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను స్పెషల్ టాస్క్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి పర్యవేక్షణలో సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి మరియు సిబ్బంది విజయవంతంగా నిర్వహించినందుకు డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అభినందించారు. పరారీలో ఉన్న కేతవరపు సాయిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు.

## ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి భూభారతి కంప్యూటర్ ఆపరేటర్

**రూ. 12 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ విజేతరెడ్డి**



**హుజూర్ నగర్, జూన్ 28 (జనంసాక్షి):**
మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన రైతు తోట రాంబాబు తనకున్న 10 ఎకరాల పొలంలో తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరు మీద మ్యుటేషన్ చేయించి ప్రొసీడింగ్ పత్రాలను అందించే విషయంలో రైతు వద్ద నుండి 20వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా రైతు అంత ఇవ్వలేనని తెలపడంతో ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున 12 ఎకరాలకు 12 వేల రూపాయలకు ఒప్పించుకొన్నట్లు తెలిపారు. సంబంధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు తహసిల్దార్ కార్యాలయంలో విజేతరెడ్డికి, రైతు డబ్బులు అందిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న విజేత రెడ్డికి రసాయన పరీక్ష నిర్వహించిన నల్లగొండ రేంజ్ ఏసీబీ అధికారులకు లంచం తీసుకున్నట్టుగా రసాయన పరీక్షలు రుజువు కావడంతో నిందితుడు విజేతారెడ్డిని హైదరాబాద్ నాంపల్లి లోని ఏసీబీ కోర్టు ముందు హాజరు పరిచేందుకు అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఇంకా ఈ కేసుకు సంబంధించి ఎవరైనా అధికారుల పాత్ర ఉందా అనేది విచారణలో తేలుతుందని అనంతరం వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్య ప్రజల నుండి ఏ అధికారి అయిన లంచం ఆశించినట్లయితే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేసి వివరాలు తెలిపినట్లైతే వెంటనే అవినీతి అధికారులను పట్టుకొని వారికి తగిన శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సోదాల్లో నల్లగొండ ఏసీబీ రేంజ్ అధికారులు జగదీష్ చందర్, ఇద్దరు సిబ్బందితో ఈ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణ, అక్రమ రిజిస్ట్రేషన్లపై కఠిన చర్యలు

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



కరీంనగర్ జిల్లా బ్యూరో, జూన్ 28 (జనంసాక్షి) :
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం నెలవారీ నేర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, అక్రమ రిజిస్ట్రేషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత చట్టాల ప్రకారం నిందితులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. చిట్‌ఫండ్ మోసాలపై ప్రత్యేక దృష్టి సారించి, బాధితులకు న్యాయం చేయడానికి కృషి చేయాలని సూచించారు. పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శించి, సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని, డివిజన్‌ల వారీగా ఏసీపీలు నెలవారీ నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కోవడానికి బారికేడ్‌లు, లాఠీలు, హెల్మెట్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ, రికార్డుల నిర్వహణ పరిశుభ్రంగా, సక్రమంగా ఉండాలని, కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను సమీక్షించి, వాటిని త్వరగా పూర్తి చేయాలని, స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డులో నమోదు చేసి, వదిలివేయబడిన వాహనాలను వేలం వేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.
రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, వారి సమాచారాన్ని నెలవారీగా నమోదు చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలన కోసం పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని, రోడ్డు ప్రమాదాలు తరచూ జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్‌గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డివిజన్‌లను సెక్టార్లుగా, సెక్టార్లను సబ్-సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జ్‌గా నియమించాలని, దీని ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకొని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), వి. మాధవి (హుజురాబాద్), యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), వేణుగోపాల్ (సీటీసీ), ఇతర ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుటిల రాజకీయాలకు తెరలేపిన బిజెపి

- మతం బూచి చూపి లబ్ధి పొందాలని బిజెపి కుట్ర పన్నుతోంది
- మొన్నటి వరకు బండి సంజయ్ ఒక్కరూపాయి తేలేదన్న నోరే ... ఇప్పుడు అభివృద్ధి ప్రదాత అంటోంది.
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి




**కరీంనగర్ జిల్లా బ్యూరో, జూన్ 28 (జనంసాక్షి) :**
మతం పేరుతో కులం పేరుతో లబ్ధి పొందాలని కుటిల రాజకీయాలు చేయడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని నిన్నటి వరకు కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ ఒక్క రూపాయి తేలేదన్న వ్యక్తి నేడు బండి సంజయ్ అభివృద్ధి ప్రదాత అని మాట్లాడడం చూస్తే ఊసరవెల్లులు సుగ్గుపడుతున్నాయని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వార్డుల పునర్విభజన ప్రక్రియలో ఎక్కడా కూడా కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకోలేదని పచ్చ కామెర్ల వ్యాధి ఉన్నోళ్లకు లోకమంతా పచ్చగ కనిపించినట్టు గతంలో వారి హాయంలో జరిగినట్టే ఇప్పుడు జరిగినట్టు భ్రమ పడుతున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు. అధికారులు అందరి వినతులను పరిగణనలోకి తీసుకుని ప్రక్రియ పారదర్శకంగా చేసింద్రు అని నరేందర్ రెడ్డి అన్నారు. అనవసర ఆరోపణలు చేసి లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఊసరవెల్లుల మాటలు ప్రజలు నమ్ముతారనుకుంటే అది పొరపాటని ఎన్నికలొస్తున్నాయంటే చాలు బిజెపి కుటిల రాజకీయాలకు తెర లేపుతుందని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్, జిడి రమేష్, దన్నా సింగ్, దండి రవీందర్, ఆస్థాపురం రమేష్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, బషీర్, భారీ, సాయిరాం, రాజ్ కుమార్, షబాన, అంజయ్య తదితరులుపాల్గొన్నారు.

## పోలీసుల దిగ్బంధంలో ఇందూర్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :**
భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ సాయిచైతన్య వెల్లడించారు. కేంద్ర బలగాల సమన్వయంతో ఆక్టోపస్, గ్రేహౌండ్స్, స్నైపర్ టీంలతో భారీ బందోబస్తు ఏర్పాటు పటిష్టమైన నిఘావ్యవస్థ, బైనాక్యులర్లతో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 1300 మందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రాన్ని పూర్తిగా పోలీసు శాఖ స్వాధీనంలోకి తీసుకుందని సీపీ వివరించారు. స్పెషల్ పార్టీ టీంలు, బీడీ టీంలు, డాగ్ స్క్వాడ్స్ లతో బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాలను జల్లెడ పట్టామని సీపీ పేర్కొన్నారు. వారం రోజులుగా నగరంలో అన్ని హెూటళ్లు, రెస్టారెంట్లను తనిఖీ లు చేశామని పేర్కొన్నారు. నగరంలో అమిత్ పర్యటించే ప్రాతంలోని అన్ని చోట్లా ఇళ్లను సైతం పరిశీలించామని వివరించారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ.. 10 కి.మీ వరకు పూర్తిగా పోలీసులు నిఘా ఉంటుందని సీపీ స్పష్టం చేశారు. అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలు ఎవరూ కూడా కొత్తవారిని తమ ఇళ్లలోకి ఆహ్వానించవద్దని సూచించారు. అనుమానిత వ్యక్తులు కనబడితే వెంటనే 100కు లేదా, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అమిత్ పర్యటన నేపథ్యంలో ఆదిలాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్, మెదక్, సిద్దిపేట్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచి పోలీస్ సిబ్బందితో పాటు బెటాలియన్ సిబ్బంది బందోబస్తులో పాల్గొంటున్నారని వివరించారు. ఈ పర్యటన సందర్భంగా అడుగడుగునా ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని సీపీ వివరించా రు. డ్రోన్ కెమెరాలు, బైనాక్యులర్లతో నిఘా విభాగం పటిష్టంగా ఉందని స్పష్టం చేశారు. నగర ప్రజలు పోలీసు సిబ్బందితో సహకరించాలని సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
29 జూన్ 2025

# మీడియాపై దాడి అమానుషం

## దాడులను ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు

**బాధ్యులందరిపై కఠిన చర్యలు**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మీడియాపై జరిగిన దాడిని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మీడియాపై మూకుమ్మడి దాడి చేయడం అత్యంత దురదృష్టకర ఘటనగా ఉప ముఖ్యమంత్రి అభివర్ణించారు. మీడియా హౌసెస్ చెప్పే విషయాలు, జరిగే చర్చలు ప్రజాస్వామ్య యుతంగా జరగాలని ప్రభుత్వం భావిస్తోంది. మీడియాలో జరిగే చర్చలు, చెప్పే విషయాలు అలా లేవని, కేవలము కుట్ర పూరితంగానే జరుగుతున్నాయని ఎవరైనా భావిస్తే చట్ట ప్రకారం నిరసన చెప్పాలి. ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా నిరసన చెప్పవచ్చని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నిరసన చెప్పడంతో పాటు ప్రభుత్వంలోని వ్యవస్థల దగ్గరికి వెళ్లి రాతపూర్వకంగా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. మాకు అన్యాయం జరుగుతోంది. మాకు న్యాయం చేయండి అని చట్టప్రకారంగా ముందుకు వెళ్లి స్వేచ్ఛ రాష్ట్రంలో అందరికీ ఉందన్నారు. ఇలాంటి ఫిర్యాదులపై ప్రభుత్వం పరిశీలన చేసేది న్యాయం చేసేటువంటి వ్యవస్థలు ఈరోజు రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టంగా ఉన్నాయని చెప్పారు. ఎంతో శాంతియుతంగా, అభివృద్ధికి ఆలవాలంగా ముందుకు సాగుతున్న హైదరాబాద్ మహానగరం తెలంగాణ రాష్ట్రంపై ఇలాంటి దాడులు జరగడం గర్హనీయం అని ఉపముఖ్యమంత్రి అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ రాష్ట్ర, హైదరాబాద్ నగర అభివృద్ధికి ఆటంకం కలిగేలా చేసే ఇలాంటి దుశ్చర్యలను, వ్యవస్థీకృత దాడులను రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పరిస్థితిలో ఉపేక్షించదని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మీడియా ముఖంగా స్పష్టం చేశారు. అంతేకాక దాడులు చేసిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన చెప్పారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రజల ధనమాన ప్రాణాలను కాపాడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆయన తేల్చి చెప్పారు. మహా న్యూస్ మీడియా హౌస్ పై జరిగిన దాడిని ప్రత్యక్షంగా పరిశీలించాను.. ఘటనకు సంబంధించిన వివరాలని కూలంకషంగా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఘటన సంబంధించిన ఆధారాలు కూడా ఎక్కడికక్కడే పడి ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను పోలీసులు సేకరిస్తున్నారు. బాధ్యులందరిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ

## జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

**నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు**





**హైదరాబాద్, జూన్ 28 (జనంసాక్షి) :** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా బ్యారేజీకి ముప్పులేదు

**మంజీరా డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు ఆధునీకీకరణ కోసం రూ. 600 కోట్లు**

**రూ. 3.52 కోట్లతో తక్షణ మరమ్మతులు**

**బ్యారేజీని సందర్శించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ మహానగరానికి తాగునీరు అందించే మంజీరా బ్యారేజీకి ఎలాంటి ముప్పులేదని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన జలమండలి ఉన్నతాధికారులతో కలిసి శనివారం మంజీరా బ్యారేజ్, బారాజ్ గేట్లు, బారాజ్ పిల్లర్లు, పంప్‌హౌజ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరానికి మంచినీరు అందించడానికి నిర్మించిన మంజీరా బ్యారేజ్‌కు ఎలాంటి ప్రమాదం లేదని, వివిధ మాధ్యమాల్లో బారాజ్ పిల్లర్లకు పగుళ్లు వచ్చాయన్న వార్తలు అవాస్తవమని చెప్పారు. అలాగే బ్యారేజ్‌కి సంబంధించిన గేట్లు, రోప్‌ల పనితీరు కూడా సంతృప్తిగానే ఉన్నట్లు చెప్పారు. అయితే బారాజ్ దిగువన ఆఫ్రాన్ కొంతమేరకు దెబ్బతిన్నదని వెంటనే మరమ్మత్తులకోసం ఏజెన్సీతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే రెండవగేటు లీకేజీను అరికట్టడానికి మరమ్మత్తు పనులను చేపట్టాలని స్వప్న ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ సంస్థకు సూచించారు. బ్యారేజీపై గేట్లు, రోలర్, ప్యానల్ బోర్డ్స్, ఎలక్ట్రో మెకానికల్ తదితర భాగాలను పరిశీలించిన ఎండీ ఎప్పటికప్పుడు గ్రీజు, కలరింగ్, లైటింగ్ తదితర ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. స్పిల్‌వే ఇరుప్రక్కల్లో ఫెన్సింగ్ ఏర్పాటుచేసి మానవ సంచారం నిరోధించాలని తెలిపారు. అలాగే ఆనకట్టపై మొలిచిన చెట్లు, కంపచెట్ల తొలగింపు వారంలోపల పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

# బహుముఖ్ బనారస్ ఓ మంచి పుస్తకం

## ఆవిష్కరించి అభినందించిన వెంకయ్యనాయుడు




**హైదరాబాద్, జూన్28 (జనంసాక్షి) :** పోలీసు అధికారిగా ఉండి మంచి పుస్తకం రాయడం గొప్ప విషయం అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కిల్లాడ సత్యనారాయణ రచించిన పుస్తకం 'బహుముఖ బనారస్'ను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయోధ్య ఆలయ జ్ఞాపికను సత్యనారాయణ ఆయనకు అందించారు. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ..ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని అన్నారు. మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది అని చెప్పారు. యువతలో మార్పు రావాలని, సామాజిక, సాంస్కృతిక పునర్ వైభవం సాధించాలని సూచించారు. హిందూ అనేది జీవన విధానం అని సంపద, జనాభా, విజ్ఞానం ఉన్న దేశం మనది అని పేర్కొన్నారు. ఇలాంటి పుస్తకాలు వికసిత భారత్ కు తోడ్పడతాయని ఆశిస్తున్నానని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని నాయుడు అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన 'బహుముఖ బనారస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని చెప్పారు. కాశీ గురించి చెప్పకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమని తెలిపారు. పోలీసు అధికారిగా ఉండి కూడా ఇంత మంచి పుస్తకం రాయడం గొప్ప విషయమని కొనియాడారు. 'మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది. అందుకే దేశంలో నదులన్నీ స్త్రీల పేర్లే. ఈ నేల గొప్పదనం తెలిపే విధంగా నూతన విద్యావిధానం ఉండాలి. ఒక్కో నగరానికి ఒక్కో చరిత్ర ఉంది. అవన్నీ పుస్తకాలుగా రావాల్సిన ఆవశ్యకత ఉంది' అని వెంకయ్యనాయుడు అన్నారు.

# పూరి రథయాత్రలో తొక్కిసలాట

**వందలాది మందికి తీవ్ర గాయాలు**

**వివిధ ఆస్పత్రుల్లో వారికి చికిత్స**



**భువనేశ్వర్, జూన్28 (జనంసాక్షి) :** ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. క్షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్ల చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# జన్మతా పౌరసత్వం ఇక అందని ద్రాక్ష

## సుప్రీం తీర్పుతో...నెగ్గనున్న ట్రంప్ పంతం



**వాషింగ్టన్, జూన్28 (జనంసాక్షి) :** జన్మతః అమెరికా పౌరసత్వ హక్కు వివాదంలో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పంతం నెగ్గనుంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడికి ఉండే అధికారాలను దేశ సుప్రీంకోర్టు సమర్థించింది. ఈ విషయంలో ట్రంప్ అధికారాల నిలిపివేతకు దిగువ న్యాయస్థానాల జడ్జిల తీర్పును సు ప్రీంకోర్టు పరిమితం చేసింది. అమెరికాలో జన్మించే నవజాత శిశువులకు స్వతహాసిద్ధంగా తక్షణం అమెరికా పౌరసత్వం కల్పించే విధానం ఇప్పటివరకూ అమలులో ఉంది. అయితే ఇది కుదరదని ట్రంప్ తమ రెండోసారి అధికార ఆరంభంలోనే ఆంక్షలకుదిగారు. దీనిపై మూడు రాష్ట్రాలు కోర్టుకువెళ్లాయి. అక్కడ ట్రంప్ అధికారాలకు బ్రేక్ పడింది. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు 6:3 తీర్పుతో దిగువ కోర్టుల ఆంక్షలను పరిమితం చేసింది. అధికారిక నిర్ణయాల అమలు విషయాల పరిశీలన తరువాత ఈ జడ్జిల తీర్పును పరిమితం చేశారు ఇంజెక్షన్‌లను నిలిపివేయాలనే ట్రంప్ అధికార యంత్రాంగ అభ్యర్థనను ఆమోదించింది. ఈ పరిణామంతో ఇకపై ఆయా రాష్ట్రాలలో కూడా జన్మతః పౌరసత్వ హక్కు సంపూర్తి అమలు సాధ్యం కాదు. పలు ఇతర అంశాల పరిధిలోనే నవజాత శిశువులకు సిటిజన్‌షిప్ బై బర్త్ స్థాయి కల్పిస్తారు.

# పీవీ మన తెలంగాణ ఠీవి

**ఘనంగా నివాళి అర్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**హైదరాబాద్, జూన్28 (జనంసాక్షి) :** పీవీ మన తెలంగాణ ఠీవి.. భారతదేశ ఆణిముత్యం..' అని బీఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్‌రావు అభివర్ణించారు. పీవీ స్ఫూర్తితో ప్రజా సంక్షేమ పాలన కొనసాగించడమే వారికి మనం అర్పించే నివాళి అని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన దేశాభ్యున్నతికి చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ బిడ్డగా, పాలనాదక్షుడిగా, భారత ప్రధానిగా.. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టి, జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి పీవీ అని ప్రశంసించారు. బహు భాషా కోవిదుడుగా, సాహితీవేత్తగా, రాజకీయ దురంధరుడుగా, దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన తీరు అజరామరమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొద్దికాలమే పనిచేసినా ఆయన తెచ్చిన పాలనా సంస్కరణలు ఆదర్శమని కొనియాడారు. వారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకొని 'పీవీని తెలంగాణ ఠీవిగా' ప్రపంచానికి చాటిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందని తెలిపారు. పీవీ శతజయంత్యుత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కా కుండా, భవిష్యత్తు తరాలు ఆయన కృషిని గుర్తుంచుకొని స్ఫూర్తి పొందేవిధంగా నెక్లెస్ రోడ్డుకు పీవీ మార్గ్‌గా నామకరణం చేశామని గుర్తుచేశారు. పీవీ 16 అడుగుల కాంస్య విగ్రహాన్ని నెలకొల్పామని, పీవీ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఆయన వారసత్వం కొనసాగింపుగా కూతురు సురభి వాణీదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని గుర్తుచేశారు. పీవీకి భారతరత్న పురస్కారం ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని తెలిపారు. పీవీ కృషికి గుర్తింపుగా వంగర, లక్నెపల్లిని పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడంతోపాటు వరంగల్, కరీంనగర్, వంగర, ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో పీవీ కాంస్య విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. పీవీ గొప్పదనాన్ని స్మరించుకోవడం అంటే తెలంగాణ బిడ్డలు తమ గొప్పదనాన్ని గుర్తుచేసుకోవడమేనని కేసీఆర్ పేర్కొన్నారు.

# గిగ్ వర్కర్ల కోసం బోర్డు

**ఉత్తమ పాలసీ ద్వారా వారికి రక్షణ**

**కార్మికశాఖ మంత్రి వివేక్ వెల్లడి**



**హైదరాబాద్, జూన్28 (జనంసాక్షి) :** రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు ఉత్తమ పాలసీని తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. తెలంగాణ గిగ్ వర్కర్ పాలసీ దేశానికే రోల్ మోడల్ అయ్యేలా చూస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే గిగ్ వర్కర్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోందని ఆయన అన్నారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఓ చట్టాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు. త్వరలో తెలంగాణలో కూడా అదే చేయబోతున్నాయని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. శుక్రవా రం గి గ్ వర్కర్ల సమస్యలపై సంబంధిత అధికారులతో సచివాలయంలో మంత్రి వివేక్ సమీక్ష స మావేశం నిర్వహించారు. గిగ్ వర్కర్ల సమస్యలు, వారి నుంచి వచ్చిన సూచనల గురించి అధికారులతో మంత్రి చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గిగ్ కార్మికులు చాలా స మస్యలు ఎదుర్కొంటున్నారని వాళ్లకు హక్కులు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు రిజిస్ట్రేషన్ సిస్టమ్‌ను తీసుకొస్తామని ఆయన చెప్పారు. యాజమాన్యాలు, గిగ్ వర్కర్ల నుంచి 66 సూచనలు, సలహాలు వచ్చాయని వాటిపై చర్చించి ఎలాంటి సాయం చేయాలన్న దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి వివేక్ పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ భారత్ సమ్మిట్‌లో మాట్లాడారని అలాగే గిగ్ వర్కర్లకు న్యాయం చేయాలని సూచించారని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్ల సమస్యలపై కేబినెట్‌లో చర్చిస్తామని ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే గిగ్ వర్కర్లతో మాట్లాడారని మంత్రి వివేక్ గుర్తు చేశారు. గిగ్ వర్కర్ల పాలసీపై కేబినెట్‌లో చర్చించి అసెంబ్లీలో చట్టం తీసుకొస్తామని ఆయన తెలిపారు. గిగ్ వర్కర్లకు కనీస వేతనం వచ్చేలా కృషి చేస్తామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారని, కొత్త యాక్ట్ వాళ్లకు ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త యాక్ట్‌లో భాగంగా 2 శాతం సెస్ వినియోగదారులు లేదా కంపెనీ యాజమాన్యం భరించాలన్న ప్రతిపాదనను బిల్లులో పొందుపరుస్తామని మంత్రి వివేక్ పేర్కొన్నారు.

# కోల్‌కతా ఘటనలో సెక్యూరిటీ గార్డ్ అరెస్ట్

**ఇప్పటికే ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు**



**కోల్‌కతా, జూన్28 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న దక్షిణ కోల్‌కతా లా కాలేజీ సామూహిక అత్యాచార ఘటనలో పోలీసులు తాజాగా సెక్యూరిటీ గార్డును అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ముగ్గురని అరెస్ట్ చేశారు. అంతకుమునుపు, ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు వర్గాల కథనం ప్రకారం, విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన సమయంలో సెక్యూరిటీ గార్డు ఆ పరిసరాల్లోనే ఉన్నాడు. నిందితుడి సూచనల మేరకు అతడు గార్డు రూమ్‌లో బాధితురాలిని ఒంటరిగా వదిలి వెళ్లిపోయాడు. సహాయం కోసం ఆమె పలుమార్లు వేడుకున్నా అతడు జోక్యం చేసుకోలేదు. ఈ ఘటన గురించి కాలేజీ అధికారులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయడం సెక్యూరిటీ గార్డు బాధ్యత. కానీ అతడు ఇవేవీ చేయలేదని పోలీసులు చెబుతున్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన విషయం సెక్యూరిటీ గార్డును ప్రశ్నించినప్పుడు స్పష్టమైందని అన్నారు. ఈ నేపథ్యంలో అతడిని అరెస్టు చేసినట్టు తెలుస్తోంది. జూన్ 25న సెక్యూరిటీ గార్డు గదిలో నిందితురాలిపై కొన్ని గంటల పాటు లైంగిక దాడి జరిగింది. కాలేజీకి చెందిన తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషత్ విభాగం మాజీ ప్రెసిడెంట్ మోనోజిత్ మిశ్రా ఈ దారుణానికి పాల్పడగా మిగతా ఇద్దరు అతడికి సహకరించారు. శుక్రవారం ఈ ఘటన వెలుగులోకి రావడంతో కలకలం రేగింది. కాలేజీ మెయిన్ గేట్‌ను లాక్ చేశాక, సెక్యూరిటీ గార్డును గది బయట కూర్చోబెట్టి తనపై దారుణానికి ఒడిగట్టారని బాధితురాలు పేర్కొన్నారు. సెక్యూరిటీ గార్డు అక్కడే ఉన్నా సాయం చేయలేదని తెలిపారు. ప్రధాన నిందితుడైన మోనోజిత్ మిశ్రాను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. సహ నిందితులు జైబ్ అహ్మద్ (19), ప్రమిత్ ముఖర్జీని పోలీసులు గురువారం అరెస్టు చేశారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై దుమారం

**తనపై పలుమార్లు అత్యాచారం చేశాడని ఓ మహిళ ఫిర్యాదు**



**కోల్‌కతా, జూన్28 (జనంసాక్షి) :** పద్మ శ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. కార్తీక్ మహారాజ్ గా ప్రసిద్ధి చెందిన స్వామి ప్రదీప్తానంద తనపై పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించింది. తనకు పాఠశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 2013 నుంచి పలుమార్లు తనపై కార్తీక్ మహారాజ్ అత్యాచారం చేశాడని వెల్లడించింది. ఈ ఏడాది కేంద్రం బహూకరించిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలలో మహారాజ్ ఒకరు. ఆయనపై ఇలాంటి ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. పశ్చిమబెంగాల్ లోని ముర్షిదాబాద్ జిల్లాలోని భారత్ సేవాశ్రమ్ సంఘ బెల్డంగా యూనిట్ బాధ్యతలను కార్తీక్ మహారాజ్ నిర్వర్తిస్తున్నారు. ఆయనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆశ్రమంలోని పాఠశాలల్లో ఒకటైన చాణక్ ఆదివాసీ అబాసిక్ బాలికా విద్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని మహారాజ్ హామీ ఇచ్చారని, 2013 జనవరిలో తనకు పాఠశాల హాస్టల్‌లో వసతి కూడా కల్పించారని పేర్కొంది. త్వరలోనే ఉద్యోగం కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చి తనపై లైంగిక దాడులకు పాల్పడ్డారని ఆరోపించింది. ప్రతిరోజు తనను ఆశ్రమం ఆవరణలో ఉన్న బిల్డింగ్ ఐదో అంతస్థులోకి తీసుకెళ్లి అత్యాచారం చేసేవాడని ఫిర్యాదులో పేర్కొంది. లైంగిక దాడి కారణంగా 2013లోనే తాను గర్భవతి నయ్యానని, పాఠశాల సిబ్బందితో కలిసి కార్తీక్ మహారాజ్ తనను ఓ నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్లి బలవంతంగా గర్భస్రావం చేయించాడని బాధితురాలు తెలిపింది. ఆ తర్వాత తనను ఉద్యోగంలోకి తీసుకోకుండా బయటకు పంపేశారని తెలిపింది. ఆ తర్వాత ఆశ్రమం నుంచి ఇద్దరు వ్యక్తులు వచ్చి తనను ఓ వాహనంలో ఎక్కించుకుని బెదిరించారని, మళ్లీ కార్తీక్ మహారాజ్‌తో మాట్లాడే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారని బాధితురాలు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసింది. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. కాగా, బాధితురాలు చేసిన ఆరోపణలను కార్తీక్ మహారాజ్ ఖండించారు. ఇది తన పేరును, కీర్తిని కించపరచడానికి జరిగిన కుట్ర అని, కాలం అన్నింటికీ సమాధానం చెబుతుందని అన్నారు. తమ ఆశ్రమంలో ఎంతో మంది మహిళలు ఉన్నారని, వారందరినీ తాము తల్లులుగానే భావించి గౌరవిస్తామని పేర్కొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370